ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం  fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

11-3-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 40 పేజీలు: 10+4 వెల: 6.50

వచ్చే యేడాది చివరికి సముద్రయాన్: కేంద్రమంత్రి 5లో

ఇసుక కుంభకోణంలో లాలూ సన్నిహితుడి అరెస్టు

# 14 లేదా 15న ఎన్నికల షెడ్యూలు!

## ఇసి కాశ్మీర్ పర్యటన పూర్తికాగానే ప్రకటించే అవకాశం

**న్యూఢిల్లీ, మార్చి 10:** లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ ఈనెల 14,15 తేదీల్లో రావచ్చున్న అంచనాలుపెరిగిపోయాయి. ప్రస్తుతం సిఇసి బృందం కేంద్రపాలితప్రాంతంగా ఉన్న జమ్ముకాశ్మీర్‌లో పర్యటిస్తోంది. ఈనెల 11నుంచి మూడు రోజులు పర్యటిస్తున్న తర్వాత అక్కడ ఎన్నికలకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయా తదితర అంశాలను ఎన్నికలసంఘం పరిశీలిస్తుంది. ఈపరిశీలన పూర్తి అయిన వెంటనే 14, లేదా 15న సార్వత్రిక ఎన్నికల షెడ్యూలును విడుదలచేస్తుందని తెలుస్తోంది. సుప్రీం ఆదేశాలతో జమ్ముకాశ్మీర్‌లో ఈ ఏడాది సెప్టెంబరులోగా ఎన్నికలు నిర్వహించాలంటూ 370వ అధికరణం రద్దు సమర్థన సందర్భంగా ఆదేశించింది. అక్కడ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పరిస్థితులు అనువుగా ఉన్నాయా లోక్‌సభ ఎన్నికలతోపాటే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సాధ్యమవుతుందా అన్న అంశాలను పరిశీలించాలని ఇసి ప్యానెల్‌ను కేంద్రం కోరింది. ఈమేరకు జమ్ముకాశ్మీర్ వెళ్లే ఇసి పరిశీలన పూర్తయిన వెంటనే ఎన్నికల తేదీలను ప్రకటిస్తుందని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. మరోపక్క సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు రద్దుచేసిన ఎన్నికల బాండ్లకు సంబంధించిన సమాచారాన్ని భరతీయ స్టేట్‌బ్యాంకు అందించేంతవరకూ ఎన్నికలషెడ్యూలు విడుదల చేయవద్దంటూ 79 మంది మాజీ ప్రభుత్వ అధికారులు ఎన్నికల సంఘానికి విజ్ఞప్తిచేసారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈసమాచారం క్రోడీకరించలేమంటూ ఎస్‌బిఐ చేస్తున్న వాదనను చూస్తే బాండ్లద్వారా క్విడ్‌ప్రోకోకు పాల్పడుతున్నదన్న విమర్శలనుంచి ప్రభుత్వాన్ని రక్షించేందుకే ఎస్‌బిఐ తాపత్రయ పడుతోందని కాన్‌స్టిట్యూషనల్ కండక్ట్‌గ్రూప్ పేరిట సిఇసికి లేఖరాసారు. ఇదిలా ఉంటే కేంద్ర ఎన్నికల సంఘంలోప్రస్తుతం సిఇసి రాజీవ్‌కుమార్ మినహా మరెవ్వరూ లేరు. దీనితో భర్తీచేయాల్సి న ఇద్దరు కమిషనర్ పోస్టులను భర్తీచేసేందుకు కేంద్రం కసరత్తులుచేస్తోంది. ఈ వారంలోనే ఎంపిక కమిటీ సమావేశం అవుతుందని తెలుస్తోంది. మార్చి 15లోగా ఇద్దరు కమిషనర్లను నియమించేందుకు కమిటీ భేటీ అవుతోంది. ప్రధానిమోడీ అధ్యక్షతన ఉన్న సెలక్షన్ కమిటీ ఈలోపే సమావేశం అయి పేర్లను ఖరారుచేస్తారని అంచనా.






బాపట్లజిల్లా మేదరమెట్లలో ఆదివారం 'సిద్ధం' బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, హాజరైన అసంఖ్యాక జనసందోహం

# ప్రజలు మెచ్చిన పాలనకు మళ్లీ 'సిద్ధం'

చేసేది చెప్తాం, చెప్పినవన్నీ చేస్తాం

మరో ఐదేళ్లపాలనకు మద్దతు ఇస్తున్న ప్రజలకు సెల్యూట్

కృష్ణుడి పాత్రలో ప్రజలు, అర్జునుడి పాత్రలో నేను

వైఎస్సార్సీతో తలపడే దమ్ములేకనే ఢిల్లీలో చంద్రబాబు పొత్తులు

పార్టీ మేనిఫెస్టో త్వరలోనే విడుదల

మేదరమెట్ల 'సిద్ధం' సభలో సిఎం జగన్

**ఒంగోలు, మార్చి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు మెచ్చిన పాలన అందించేందుకు 'జగన్ అనే నేను సిద్ధం' అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, సిఎం జగన్ ప్రకటించారు. అధికారమటే నాకు వ్యామోహం లేదని, అధికారం పోతుందనే భయం లేదన్నారు. చేసేదే చెప్తాం, చెప్పామంటే చేస్తానని పేర్కొన్నారు. హిస్టరీ బుక్‌లో మీ బిడ్డపేరు ఉండాలన్నదే కోరిక అని సిఎం ఉద్ఘాటించారు. మీ అన్న మట ఇస్తే తగ్గేదేలే .. మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేశామని తెలిపారు. 2024 తర్వాతకూడ మనం చేస్తున్న మంచి కొనసాగాలని, దేవుడి మీద తప్ప మీ అన్న పొత్తులు, జిత్తులు నమ్ముకోలేదని అన్నారు. 2019కి ముందు మీకు మంచి భవిష్యత్ అందిస్తానని మాటిచ్చానని, 99శాతం హామీలు అమలు చేశామన్నారు. మన సంక్షేమ పథకాల్ని చూసి తట్టుకోలేక శ్రీలంక అయిపోతుందని ప్రచారం చేస్తున్నారని తప్పు బట్టారు. ఆదివారం సాయంత్రం బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం పరిధిలో మేదరమెట్ల 'సిద్ధం' సభలో జగన్ ప్రసంగించారు. తనపై అరడజను పార్టీలు బాణాలు ఎక్కుపెట్టాయని, బాబుకు ఓటేయటమంటే, చంద్రముఖిని ఇంటికి తెచ్చుకోవటమే అని అన్నారు. 175కు 175 అసెంబ్లీ సీట్లు, 25 లోక్‌సభ సీట్లకు, 25 సీట్లు తెచ్చుకోవటమే మన టార్గెట్ అన్నారు మన నేతలు ఇంటిఇంటికి వెళ్లి జరిగిన మంచి చెబుతున్నారని, వాళ్లు మాత్రం పసుపు మీడియా, ఢిల్లీ గడపలు తొక్కుతున్నారని అన్నారు. పేదల భవిష్యత్ బాగుండాలంటే సిఎంగా జగన్‌నే తెచ్చుకోవాలని మీరంతా చెప్పండి అని అన్నారు. మీ అన్న వస్తేనే పథకాలన్నీ అందుతాయని చెప్పండి..అంటూ సిఎం జగన్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మరి కొన్ని రోజుల్లో జరగబోతున్న మహా సంగ్రామానికి, పేదవాడి భవిష్యత్‌ను కాపాడేందుకు,ఆ పేదవాడికి అండగా, తోడుగా నిలిచేందుకు >>2

## బిటిపి-కుందుర్పి కెనాల్

# పనులు పూర్తి చేయిస్తా



ఆదివారం ఎన్నికల శంఖారావం సభలో ప్రసంగిస్తున్న నారా లోకేష్

అధికారంలోకి రాగానే అన్ని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి

ఎన్నికల శంఖారావంలో లోకేష్

**కళ్యాణదుర్గం, మార్చి 10 ప్రభాతవార్త:** కరువుకు కాణాచి అయిన కళ్యాణదుర్గం ప్రాంతంలో పండక రైతులు, ఉపాధి, ఉదో ్యగలు లేక యువత, పనులు లేక కూలీలు వలసలు వెళుతున్నారని, గత ప్రభుత్వం కాలువల నిర్మాణం కోసం రైతుల ఇచ్చిన భూములకు ఇప్పటివరకూ నష్టపరిహారం కూడా చెల్లించలేదని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిటిపి, కుందుర్పి బ్రాంచ్ కెనాలు పనులను పూర్తి చేసే బాధ్యత మీ లోకేష్ తీసుకుంటారని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అనంతపురం జిల్లా అంటే తనకెంతో ఇష్టమని, రాళ్లు ఇస్తే రతనాలు సృష్టించే సమర్థత ఉందని, నమి ్మతే ప్రాణాలు సైతం ఇచ్చే ధీరోదాత్తులని ప్రశంసించారు.తెలుగుదేశం పార్టీకి ఈ జిల్లాలో కార్యకర్తలే బలమని, వారు సమర్థవంతంగా పనిచేయాలని విజ్ఞప్తి చేసారు.రానున్న ఎన్నికల్లో ప్రతి గ్రామ, క్లస్టర్ చైర్మన్లకు ప్రత్యేకంగా ఒక ఎన్నికల కిట్ అందజేస్తామని,అందులో టిడిపి-జనసేన ఉమ్మడి మానిఫెస్టో, సూపర్ సిక్స్ మేని ఫెస్టో అంశాలు, క్యాలండర్, >>2



## 14న ముద్రగడ వైఎస్సార్సీలో చేరిక

ఎటువంటి హామీలు కోరలేదు: పద్మనాభం

**కిర్లంపూడి / గండేపల్లి, మార్చి 10, ప్రభాతవార్త :** కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఈనెల 14వ తేదీన వైఎస్సార్సీలోకి సిఎం జగన్ సమక్షంలో చేరనున్నట్లు తెలిపారు. ఆదివారం కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజక వర్గం కిర్లంపూడి మండలంలోని ఆయన నివాసంలో ముద్రగడ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 14వ తేదీన తాను, తన >>2

## మరో 3 వందేభారత్ రైళ్లు

రేపు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

దేశవ్యాప్తంగా 10 కొత్త రైళ్లు ప్రారంభం



**గుంతకల్లు రైల్వే, మార్చి 10 ప్రభాతవార్త :** రైల్వే మంత్రిత్వ శాఖ తెలుగు రాష్ట్రాలకు మరో మూడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మంజూరు చేసింది. ప్రధాన నగరాలకు తక్కువ సమయంలో చేరుకునేలా రైల్వే శాఖ సెమీ హైస్పీడ్ వందేభారత్ రైళ్లను ప్రవేశ పెట్టింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీఈ నెల 12న జరిగే వర్చువల్ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా మరో 10 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రారంభిస్తున్నారు. వీటిలో తెలుగు రాష్ట్రాల్లో మూడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఉండటం విశేషం.

**పూరి-విశాఖ-పూరి వందేభారత్ :**
పూరి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్20841 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (శనివారం మినహా) వారానికి 06 రోజులు తిరుగుతుంది. ప్రతి రోజు ఉదయం 5:15 గంటలకు పూరి నుంచి బయల్దేరి, విశాఖపట్నంకు 11:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖ పట్టణం నుంచి పూరి వెళ్లే నెంబర్ 20842 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (శనివారంమినహా) మిగిలిన ఆరు రోజుల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 3:40 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి, రాత్రి 09:55 గంటలకు పూరి చేరుకుం టుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు ఖుర్దారోడ్, బరంపురం, పలస శ్రీకాకుళం, విజయనగరంలలో నిలుస్తాయి.

**సికింద్రాబాద్- విశాఖ- సికింద్రాబాద్ వందే భారత్ :** ప్రస్తుతం సికింద్రాబాద్- విశాఖపట్నం- సికింద్రాబాద్‌ల మధ్య తిరుగుతున్న వందే భారత్ రైళ్లకు ప్రయాణికుల నుంచి డిమాండ్ >>2





ఆదివారం వారణాసిలోని విశ్వనాధ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రధాని మోడీ

# పాలనకు మళ్లీ 'సిద్ధం'

>> మీరంతా కూడ సిద్ధమేనా? అని అడుగుతున్నాను అని అన్నారు. పార్టీల పొత్తులతో బాబు, ప్రజలే బలంగా మనం తలబడబోతున్న ఈ మహా సంగ్రామానికి మీరంతా కూడ సిద్ధమేనా?అని అడుగుతున్నానని అన్నారు. జగన్‌ను ఓడించాలని వారు, పేదలను గెలిపించాలని మనం చేయబోతున్న ఈ యుద్ధంలో మరో చారిత్రక విజయాన్ని సొంతం చేసుకునేందుకు మీరంతా కూడ సిద్ధమేనా..అని అన్నారు.

నాకు చంద్రబాబుకు ఉన్నట్టుగా పదిమంది నటించే పొలిటికల్ స్టార్స్ లేరని, చంద్రబాబు మాదిరిగా పత్రికలు, టివి ఛానల్ లేదన్నారు. అబద్ధాలకు రంగులు పూసే ఎల్లోమీడియా నాకు లేదని అన్నారు. రకరకాల పార్టీలతో మీ బిడ్డకు పొత్తులు లేవన్నారు. ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తున్న నాకు ఉన్నదల్లా నక్షత్రాలు ఎన్నిఉన్నాయో అంత మంచి పేదింటి స్టార్ కాంపెయినర్లు ప్రతి గడపలోనూ ఉన్నారని అన్నారు. చంద్రబాబు కూటమిలో మూడు పార్టీలు, చంద్రబాబు జేబులో ఉన్న మరో జాతీయ పార్టీ.. వీరంతా కూడ పేదల భవిష్యత్‌పై దాడిచేసేందుకు రెడీగా ఉన్నారని చెప్పారు.

**ప్రజాసంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్సీ పాలన**

ఈ 58 నెలల్లో 130 సార్లు మీ బిడ్డ జగన్ బటన్ నొక్కాడని, దాదాపుగా రూ. 2.70లక్షలకోట్లు డిబిటి ద్వారా నేరుగా పంపించామని తెలిపారు. దేశ చరిత్రలో ఇదో రికార్డు అన్నారు. ఇది కేవలం వైఎస్సార్సీకి సాధ్యమైందన్నారు. ఇవన్నీ కొనసాగా లంటే ప్రతి కుటుంబం మనకు స్టార్ క్యాంపెయిన ర్లుగా బయటకు రావాలన్నారు. వారు ఓటు వేయటమే కాకుండా, వంద మందికి చెప్పి ఓట్లు వేయించాలని అన్నారు. ప్రతి ఇంట్లోనూ చెప్పా లని, పొరపాటు జరిగితే పేదవాడి భవిష్యత్ అంధకారం అవుతుందని వివరించాలన్నారు. మీ కోసం నిలబడిన మీ అన్న మీద అరడజను పార్టీలు బాణాలు ఎక్కుపెట్టాయని, అయినా పొత్తులను నమ్ముకోలేదనిఅన్నారు.

అన్న ఒంటరిగా సింహంలా నిలబడ్డాడని ప్రతి ఇంటికి వెళ్లి చెప్పండి అంటూ పార్టీశ్రేణులకు సూచించారు. జగన్ సిఎం అయి తేనే ప్రతి నెలా 1వ తేదీన మన ఇంటికి రూ.3వేల పెన్షన్ తీసుకు వచ్చి ఇస్తారని చెప్పండి..అంటూ పేర్కొ న్నారు. జగన్ వస్తేనే అమ్మఒడి, చేయూత పథకం కొనసాగుతాయని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు జగన్ సూచించారు..

**పొరపాటున చంద్రబాబుకు ఓటు వేయటం అంటే...**

చంద్రబాబుకు ఓటు వేయటం అంటే మీకు అందే పథకాల రద్దుకు మీరే ఆమోదం తెలిపినట్టు అవుతుందని ప్రజలకు వివరించాలని నేతలు, కార్యకర్తలను ఆదేశించారు.. మళ్లీ జన్మభూమి కమిటీలు వస్తాయని, లంచాలు, అవినీతి వస్తుందని, మళ్లీ రైతులు, అవ్వా, తాతలు క్యూలో నిలబడాల్సి వస్తుందని ప్రతి ఇంటికీ వెళ్లి చెప్పండి అని అన్నారు. టిడిపికి ఈసారి ఓటువేస్తే .. పింఛన్ ఇచ్చే వలంటీర్ వ్యవస్థ రద్దుకు మీరే ఆమోదం తెలిపినట్టు అవుతుందని ప్రజలకు వివరించాలని కోరారు. మనం చేసిన మంచి పనులుచెప్పి ఓట్లు అడుగుతామని, అయితే చంద్ర బాబు మాత్రం మాయచేసి ఓట్లు అడుగుతున్నారని అన్నారు. ప్రతి ఇంటికి , ప్రతి ఊరికి మంచిచేశాం కాబట్టే 2019 కి మించిన మెజారిటీని 175కు 175, 25 ఎంపీలకు 25 ఎంపీలు గెలవాటానికి మనమంతా కూడ సిద్ధమేనా?అని అన్నారు.

**త్వరలో మేనిఫెస్టో విడుదల**

వైఎస్సార్సీ మేనిఫెస్టోను త్వరలోనే విడుదల చేస్తామని జగన్ తెలిపారు. చెయ్యగలిగిందే చెబుతామని, చేసేదే చెబుతామని అన్నారు. అందులో చెప్పిన ప్రతి ఒక్కటి చేస్తామని అన్నారు. జగన్ మాటిచ్చాడంటే తగ్గేదేలేదు అని అన్నారు.



కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో భేటీ అయిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్. బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పండా కూడా చిత్రంలో ఉన్నారు.

# ప్రణీత్, ఎస్ఐబి మాజీ అధికారులపై విచారణ

## కాల్‌డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసంపై కేసు నమోదు చేసిన తెలంగాణ పోలీసులు

**హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసంపై ఎట్టకేలకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐబిలో వెలుగు చూసిన అక్రమాలపై నిఘా వర్గాల అధికారులు అందించిన ప్రాథమిక సమాచారం ఆధారంగా ఈ వ్యవహారంపై కేసు నమోదుకు సర్కారు ఆదేశించిన వెంటనే రంగంలో దిగిన సిటీ పోలీసు విభాగం దీనిపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో ఆదివారం నాడు ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసింది. ఇందులో ఎస్ఐబిలో అప్పట్లో డి ఎస్పిగా పనిచేసిన దుగ్యాల ప్రణీత్ రావు అలియాస్ ప్రణీత్ కుమార్ సహా మరికొందరు వున్నారు. కాగా ఈ ఘటనకు సంబంధించి ప్రణీత్ రావు సహా ఎస్ఐబి మాజీ అధికారులను పంజాగుట్ట పోలీసులు ఒకటి రెండు రోజుల్లో విచారించే వీలుంది.

రాష్ట్రంలో గత ఏడాది డిసెంబర్ మూడవ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి, ఏడవ తేదీన కొత్త సర్కారు కొలువు తీరిన తరువాత ఎస్ఐబిలో జరిగిన అక్ర మాల దందాపై పోలీసు శాఖ కొరడా ఝుళిపించింది. ఎస్ఐబిలో ఎస్ఓటి విభాగం డిఎస్పిగా పనిచేసిన దుగ్యాల ప్రణీత్ రావు అప్పట్లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు చూసేవారు. మావోయిస్టులు, పౌర హక్కులు, ఇతర అనుమానితుల ఫోన్‌ల ట్యాపింగ్ కోసం వున్న ఈ యూనిట్ ప్రణీత్ రావు ఆధ్వర్యంలో పనిచేసేది. ఈయన ఇక్కడ పనిచేసిన సమయంలోనే ఎస్ఐబిపై అప్పట్లో ప్రతిపక్షంలో వున్న కాంగ్రెస్ సహా పలు పార్టీలు తీవ్ర ఆరోపణలు చేశాయి. తమ ఫోన్‌లను ఎస్ఐబి అధికారులు ట్యాపింగ్ చేస్తున్నారని, ఇదంతా ఎస్ఐబి ఓఎస్‌డి డాక్టర్ ప్రభాకర్ రావు నేతృత్వంలో సాగుతోందని అప్పట్లో ప్రతిపక్ష పార్టీల నేతలు ఆరోపించారు. అయితే దీనిని అప్పట్లో ప్రభు త్వంతో పాటు పోలీసు అధికారులు ఖండించారు. దీని తరువాత డిసెం బర్ తొమ్మిదవ తేదీన ఎస్ఐబి కార్యాల యంలో ఫోన్ ట్యాపింగ్ విభాగం ఎస్ఓటిలో హార్డ్ డిస్క్ లతో పాటు కాల్ డేటా సహా మరికొన్ని వస్తువులు, ఉపకరణాలు ధ్వంసం అయినట్లు అనంతరం అక్కడ విధుల్లో చేరిన అధికారులు ఇటీవలే గుర్తించడం విదితమే. ఈ విధ్వంసం జరిగాక కూడా డిఎస్పి ప్రణీత్‌రావు దాదాపు మూడు నెలల పాటు ఇక్కడే వుండగా పది రోజుల క్రితం జరిగిన బదిలీలలో ఆయనను సిరిసిల్లా జిల్లాకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో వచ్చిన మరో అధికారి ఈ విధ్వంసాన్ని గుర్తించి ఉన్నతాధికారులకు తెలియచేయడంతో విషయం బహిర్గతమయ్యింది. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన ఉన్నతాధికారులు ప్రణీత్ రావుపై వెంటనే సస్పెన్షన్ వేటు వేసి విచారణకు ఆదేశించారు. ప్రణీత్ రావును సస్పెండ్ చేసిన తరువాత దీనిపై నిఘా విభాగం ఉ న్నతాధికారులు నాటి ఘటనపై అంతర్గతంగా విచారణ పూర్తిచేసి సర్కారుకు ప్రాథమిక నివేదికను అందించారు. ఇందులో ప్రణీత్ రావు అక్రమాలకు పాల్పడిన మాట నిజమేనని తేల్చారు. ఇతను ఇలా చేయడం వెనుక నాటి బాస్‌ల ప్రోత్భలం వుందని ఆనివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. వారి ఆదేశాలతోనే ప్రణీత్ రావు ఈఅక్ర మాలకు పాల్పడినట్లు నిఘా విభాగం అధికారులు తేల్చారు. దీనిపై మరింత లోతుగా విచారించాల్సిన అవసరం వుందని, దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తే అన్ని విషయాలు వెలుగు చూస్తాయని నిఘా విభాగం ఉన్నతాధికారులు సర్కారుకు నివేదించారు. ఈ నివేదిక ఆధారంగా ఎస్ఐబిలో జరిగిన విధ్వంసంపై కేసు నమోదు చేయాలని సిటీ పోలీసు విభాగాన్ని సర్కారు ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో ఎస్ఐబి నాటి డిఎస్పి ప్రణీత్ రావు సహా మరికొందరిపై ఐపిసి 409, 427, 201, 120 (బి), పిడిపిపి, ఐటి యాక్ట్‌ల కింద కేసు నమోదయ్యింది.

# పనులు పూర్తి చేయిస్తా

>> ఎండలో పనిచేయడానికి వీలుగా టోపీలు కల్గిఉంటాయని బూత్ చైర్మన్లు ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ మానిఫెస్టో అంశాలను ప్రతి ఇంటివారికి వివరించాలని, అలాగే తన కానుకగా క్యాలెండర్ అందజేయాలని సూచించారు. సమర్ధవంతంగా పనిచేసిన వారికి ఉత్తమ బూత్, కన్వీనర్ చైర్మన్లుగా అవార్డులు ఇస్తామని ఉత్సా హపరిచారు. అంతేకాకుండా కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వడంలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు రానున్న ఎన్నికల్లో కష్టపడి పనిచేసి పార్టీ విజయం కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున వేలాదిగా కార్యకర్తలు, జనం తరలి వచ్చారు. తమ అభిమాన యువనాయకుడు నారా లోకేష్‌తో ఫోటో తీయించుకునేందుకు పోటీ పడ్డారు. ఎన్నికల శంఖారావం బహిరంగ సభ ప్రారంభానికి ముందు పార్టీ వ్యవస్థాపక అధినేత దివంగత ఎన్.టి.రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, రాయదుర్గం అభ్యర్థి కాలువ శ్రీనివాసులు, జనసేన జిల్లా అధ్యక్షులు వరుణ్‌కుమార్. నియోజకవర్గ కన్వీనర్ బాల్యం రాజేష్, జిల్లా వ్యాప్తంగానే కాకుండా, నియోజకవర్గవ్యాప్తంగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెప్పినవన్నీ చేస్తా

## యుపి ఆజమ్‌ఘర్ సభలో ప్రధానిమోడీ

లక్నో, మార్చి 10: ఎన్నికల సమయంలో ఓటర్లను నమ్మించేందుకు గత ప్రభుత్వాలు తప్పుడు హామీలు ఇచ్చి ఆతర్వాత కనిపించ కుండా పోయేవని ప్రధానిమోడీ అన్నారు. తాను మాత్రం అలాంటిలాంటి నాయకుడిని కాదని అన్నారు. ఒక హామీ ఇస్తే అది పూర్తయ్యేంత వరకూ విశ్రమించే ప్రసక్తేలేదని తేల్చిచెప్పారు. యుపిలో సుమారు 42 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనుల కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ తర్వాత ఏర్పాటుచేసిన బహిరంగసభలో ప్రసం గించారు. 35 ఏళ్లక్రితంచేసిన వాగ్దానాలను నేటికీ నెరవేర్చలేకపోయారని, గత ప్రభుత్వాల్లో కొందరు నాయకులు ప్రజలను మోసం చేసేందుకు మాత్రమే హామీలిచానయచరని, ఫలితాల తర్వాత వారితోపాటు మామీలు కూడా అదృశ్యం అయ్యాయన్నారు. అలాంటి జాబితాలో తనను కూడా చేర్చేందుకుప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మోడీ అన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:10/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 677691
2nd Prize Rs.7000/- 81863
3rd Prize Rs.3500/-
07768 08820 41524 41966 43471
44705 48182 69595 70093 76167
4th Prize Rs.200/-
0176 1441 1562 2477 2504 2724 2740
3435 5224 5965
5th Prize Rs.100/-
1095 1652 2377 3511 3695 4485 5442
5473 6867 9223
6th Prize Rs.50/-
0121 1972 3669 5247 6227 7660 8638
0146 2072 3678 5285 6370 7759 8642
0194 2152 3975 5291 6453 7797 8868
0651 2223 4021 5394 6702 7823 8884
0965 2241 4123 5429 7021 7875 9145
1048 2410 4300 5476 7054 7920 9251
1148 2951 4387 5553 7151 7940 9366
1368 2991 4392 5759 7233 8154 9375
1382 3130 4535 5767 7316 8192 9783
1434 3217 4697 5771 7455 8216 9857
1505 3324 4982 5772 7463 8252
1522 3473 5029 5958 7502 8487
1792 3557 5048 5962 7505 8537
1801 3577 5097 5976 7589 8538
1970 3619 5177 6101 7608 8570

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 849432
2nd Prize Rs.7000/- 97038
3rd Prize Rs.3500/-
13718 24093 29241 36702 59830
60307 73168 76372 78781 91795
4th Prize Rs.200/-
0252 0257 0834 1175 4664 5471 5660
6918 8877 9831
5th Prize Rs.100/-
0523 1361 2161 3091 3723 5788 6050
7549 7830 8467
6th Prize Rs.50/-
0039 1008 2106 3782 5440 6689 9105
0325 1018 2302 3860 5508 7164 9167
0374 1028 2667 3899 5596 7219 9300
0427 1051 2779 3983 5733 7703 9349
0505 1058 2838 4145 5766 7795 9512
0528 1160 2943 4151 5772 7983 9549
0597 1333 2961 4283 5905 7994 9561
0614 1335 2996 4399 5915 8032 9617
0681 1511 3155 4525 6130 8035 9742
0733 1575 3239 4667 6152 8510 9957
0773 1724 3350 4807 6256 8614
0826 1726 3603 4966 6327 8714
0850 1734 3639 5131 6331 8834
0901 1933 3721 5241 6558 8995
0913 2073 3774 5258 6655 9047

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:10/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 175141
2nd Prize Rs.7000/- 36769
3rd Prize Rs.3500/-
00070 15901 31100 32379 33886
37587 46841 50558 80583 85336
4th Prize Rs.200/-
0239 1867 2077 3605 4253 5147 5667
6057 6320 8126
5th Prize Rs.100/-
0114 0749 1196 4536 5638 8261 8399
8861 9124 9205
6th Prize Rs.50/-
0057 1641 3126 4364 5914 7342 8700
0106 1657 3245 4541 5965 7392 8793
0176 1770 3294 4655 6033 7551 8819
0202 1924 3611 4696 6080 7660 8876
0329 1958 3675 5103 6108 7703 8887
0575 2017 3709 5154 6214 7764 9050
0993 2037 3731 5308 6423 7937 9069
1004 2095 3809 5416 6428 7987 9335
1142 2348 3842 5505 6435 8109 9515
1161 2698 3872 5581 6552 8137 9567
1169 2722 3996 5606 6791 8143
1190 2857 4065 5649 6864 8236
1319 3016 4217 5711 6916 8297
1420 3113 4255 5761 7277 8365
1609 3124 4353 5848 7279 8495

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 485753
2nd Prize Rs.7000/- 30906
3rd Prize Rs.3500/-
22359 23852 24010 32860 33073
40458 47482 74000 89629 96036
4th Prize Rs.200/-
0745 2591 3263 4339 4604 5882 6061
7006 7184 8984
5th Prize Rs.100/-
3223 4175 4351 4775 5494 8103 8385
8694 9195 9946
6th Prize Rs.50/-
0011 1578 2598 4259 5621 7117 8478
0107 1643 2772 4385 5654 7176 8842
0358 1666 2795 4444 5745 7188 8919
0426 1812 2989 4518 5826 7202 9338
0442 1820 3066 4587 5848 7483 9556
0451 1844 3075 4591 5917 7508 9564
0484 2000 3145 4670 5960 7531 9607
0493 2100 3169 4769 6114 7646 9701
0551 2178 3454 4836 6278 7668 9711
0843 2190 3499 4925 6359 7814 9885
1066 2210 3527 4935 6430 7958
1078 2339 3949 4976 6553 8056
1234 2375 4021 5082 6558 8108
1259 2402 4153 5107 6632 8353
1347 2590 4255 5603 6848 8414

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:10/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 694251
2nd Prize Rs.7000/- 75240
3rd Prize Rs.3500/-
05765 07343 08019 30644 31631
38050 44160 63167 68302 75265
4th Prize Rs.200/-
4020 4637 4876 5898 7778 7856 7888
8011 8449 8654
5th Prize Rs.100/-
0208 0635 1543 2155 5079 5484 5910
6824 7517 8512
6th Prize Rs.50/-
0454 2286 3440 5007 5986 7402 9086
0559 2403 3539 5066 6043 7508 9197
0809 2457 3773 5229 6125 7570 9284
1159 2475 3782 5346 6129 7893 9339
1252 2498 3866 5357 6158 8123 9383
1256 2527 4102 5369 6222 8234 9400
1439 2714 4332 5372 6356 8444 9408
1473 2754 4387 5423 6471 8479 9779
1546 2782 4506 5591 6472 8516 9970
1700 2869 4612 5663 6519 8568 9996
1733 2950 4614 5733 6780 8577
1821 3302 4667 5766 6851 8619
1858 3333 4671 5780 6902 8715
1875 3339 4730 5868 7370 8724
2138 3352 4738 5896 7396 8948

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 396440
2nd Prize Rs.7000/- 07055
3rd Prize Rs.3500/-
28757 31755 33089 34970 63052
63522 63830 82082 89130 91255
4th Prize Rs.200/-
0596 0925 2167 3331 3906 5338 7024
8069 8114 9588
5th Prize Rs.100/-
0109 0161 1110 1132 4040 4592 4864
6728 7523 9314
6th Prize Rs.50/-
0006 1191 2713 4599 6144 7677 8843
0103 1396 3000 4721 6215 7852 9120
0485 1564 3023 4815 6400 7919 9158
0519 1640 3146 4965 6504 8012 9174
0602 1823 3276 5213 6887 8015 9199
0762 1889 3368 5328 6913 8151 9233
0774 1910 3427 5353 7052 8381 9479
0826 1932 3462 5478 7082 8415 9797
0828 2053 3590 5487 7191 8683 9808
0882 2378 3708 5526 7316 8697 9899
0946 2410 3915 5887 7340 8736
0967 2462 4014 5917 7355 8779
0999 2526 4417 6036 7413 8780
1068 2543 4546 6064 7496 8822
1101 2591 4584 6140 7643 8834

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:10/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 261394
2nd Prize Rs.7000/- 66481
3rd Prize Rs.3500/-
06643 26051 32638 37207 40093
50470 52801 63830 73202 96227
4th Prize Rs.200/-
0603 0912 3652 4165 4919 8385 9041
9214 9313 9606
5th Prize Rs.100/-
0838 1139 1410 1544 2480 3710 4052
8004 8578 9666
6th Prize Rs.50/-
0094 1980 3861 4975 6494 7517 8647
0144 2209 3892 5024 6500 7531 8881
0188 2222 3942 5076 6538 7619 8978
0237 2308 3948 5111 6734 7730 9111
0465 2353 4092 5251 6755 7898 9281
0651 2369 4107 5400 6786 7938 9431
0730 2540 4238 5405 6840 8137 9498
0813 2746 4286 5423 6898 8197 9576
1209 3003 4426 5492 6914 8254 9843
1420 3151 4487 5562 6929 8261 9895
1437 3526 4510 5643 6959 8303
1578 3538 4646 5773 6997 8373
1592 3563 4723 6040 7042 8419
1847 3758 4773 6059 7093 8479
1912 3769 4953 6287 7418 8612

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 574506
2nd Prize Rs.7000/- 05289
3rd Prize Rs.3500/-
06812 09300 22736 44922 54293
58343 73664 95739 96498 98346
4th Prize Rs.200/-
0726 0864 1323 1339 4393 5513 6066
6439 8281 9654
5th Prize Rs.100/-
0149 0163 0542 0711 3091 3916 5504
7227 7737 9881
6th Prize Rs.50/-
0024 2088 3849 4815 6310 7532 8581
0196 2219 3936 4838 6662 7555 8757
0501 2469 4040 4992 6798 7569 8776
0514 2528 4072 5063 6880 7815 9338
0649 2540 4135 5189 7036 7905 9485
0871 2690 4141 5261 7081 7951 9588
1016 2830 4256 5384 7090 8063 9695
1094 2912 4335 5606 7114 8074 9829
1454 2913 4381 5746 7148 8149 9885
1456 2919 4396 5758 7178 8249 9892
1637 3031 4565 5877 7274 8405
1655 3230 4642 5928 7379 8462
1669 3298 4662 6045 7380 8523
1764 3536 4723 6053 7446 8537
1866 3807 4800 6304 7464 8552

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:10/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 427109
2nd Prize Rs.7000/- 58809
3rd Prize Rs.3500/-
21143 26994 30319 31120 37023
37660 58388 70130 74222 96901
4th Prize Rs.200/-
0101 2030 2493 3592 4161 4729 6119
7184 7256 7747
5th Prize Rs.100/-
2000 2004 2350 2858 2952 4078 4693
5541 5756 7798
6th Prize Rs.50/-
0182 1820 3418 4940 6481 7935 8967
0201 1896 3475 5180 6545 8021 9249
0244 1931 3480 5194 6656 8039 9342
0375 1955 3560 5342 6735 8181 9441
0545 1967 3578 5356 6753 8192 9536
0597 2292 3660 5371 7249 8210 9686
0605 2329 3674 5892 7259 8287 9806
0698 2398 3708 5952 7292 8314 9944
0820 2570 3711 6148 7418 8459 9962
0922 2664 3722 6188 7595 8645 9975
0982 2678 3766 6395 7705 8669
1062 2907 4330 6430 7743 8819
1330 2941 4372 6448 7768 8925
1775 2973 4475 6467 7827 8940
1812 3411 4502 6476 7838 8945

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 738722
2nd Prize Rs.7000/- 75838
3rd Prize Rs.3500/-
50100 51570 53885 58253 58705
59544 62741 64027 64550 66103
4th Prize Rs.200/-
0847 3153 3681 3996 4386 5013 5438
5916 7315 8748
5th Prize Rs.100/-
0000 1147 3433 3474 3901 5567 7225
8205 8880 9618
6th Prize Rs.50/-
0333 1743 3281 4655 6862 7700 8798
0590 1791 3568 4741 6907 8010 8807
0662 2069 3596 4752 6969 8050 8824
0808 2263 3882 4898 6975 8143 8939
0974 2363 3906 5003 7001 8223 8977
1011 2518 3936 5058 7122 8291 8988
1113 2524 3959 5228 7226 8292 9249
1239 2636 4032 5461 7269 8420 9328
1311 2680 4119 5798 7275 8431 9470
1474 2839 4215 5834 7280 8546 9521
1481 2965 4227 6119 7355 8589
1500 2972 4291 6204 7453 8702
1602 3027 4519 6406 7456 8709
1635 3160 4521 6529 7494 8718
1652 3257 4626 6729 7690 8765

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:10/03/24

SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 697544
2nd Prize Rs.7000/- 75303
3rd Prize Rs.3500/-
18151 18830 29351 29769 31161
42573 53391 53955 64425 86634
4th Prize Rs.200/-
0463 0804 1734 5649 6090 6850 7666
8990 9294 9427
5th Prize Rs.100/-
1181 1381 2791 6492 7418 8035 8144
8246 8342 8744
6th Prize Rs.50/-
0122 2187 4028 5609 6613 8152 9303
0493 2295 4125 5641 6703 8288 9415
0700 2409 4137 5656 6733 8348 9565
0795 2564 4312 5657 6876 8350 9590
0859 2724 4351 5735 6967 8478 9593
0989 2867 4412 5775 7192 8559 9641
1014 2891 4431 5947 7408 8635 9647
1020 2962 4628 5952 7436 8641 9692
1144 3311 4640 6233 7573 8743 9697
1169 3412 4974 6269 7576 9045 9962
1280 3436 5019 6301 7713 9097
1411 3477 5055 6303 7750 9159
1672 3590 5211 6331 8000 9191
1835 3719 5364 6357 8034 9248
1966 3984 5559 6568 8059 9284

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 241240
2nd Prize Rs.7000/- 28361
3rd Prize Rs.3500/-
17205 28810 39296 39790 41747
52170 63709 74332 85439 96165
4th Prize Rs.200/-
0248 2469 3453 3483 3581 3997 4367
5581 9394 9847
5th Prize Rs.100/-
2587 3163 4582 5446 6144 7157 8433
8526 8551 9577
6th Prize Rs.50/-
0084 1410 3545 4591 5607 6680 9100
0153 1426 3553 4675 5611 6751 9141
0223 1739 3562 4739 5627 6827 9185
0246 2058 3599 4744 5695 6955 9471
0341 2194 3642 4749 5741 7097 9526
0549 2322 3644 4788 5768 7415 9621
0622 2338 3729 4828 5865 7558 9734
0721 2611 3864 4907 5910 7886 9791
0948 2658 3877 4916 5912 8169 9805
0966 2828 3910 5122 5954 8215 9955
0986 2997 4196 5331 6124 8714
1002 3059 4296 5394 6152 8757
1121 3239 4394 5550 6166 8892
1178 3256 4488 5596 6558 9009
1302 3464 4510 5606 6611 9078

# వైఎస్సార్సీలో చేరిక

>> కుమారుడు, తన అనుచరులతో తాడేపల్లి వెళ్లి సాయంత్రం 6గంటల ప్రాంతంలో పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. సిఎం జగన్ తరుపున ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తానన్నారు. తాను ఎటువంటి పదవి కాంక్ష కోరుకోవడం లేదన్నారు. స్వచ్ఛందంగా పార్టీలో సేవ చేసేందుకే కేవలం పార్టీ తరుపున ప్రచారం చేయడానికి మాత్రమే వెళుతున్నానన్నారు. ఎటువంటి హామీలు పదవులు కోరలేదని రేపు పార్టీ అధికారంలోకి వస్తే వాళ్లు ఏ పదవి ఇచ్చినా స్వీకరిస్తానన్నారు. తనను అభిమానించే ప్రతీ ఒక్కరూ తనతో ప్రయాణిం చాలని కోరుకునేవారు 14వ తేదీ ఉదయం కిర్లంపూడి తన స్వగృహం వద్దకు తరలి రావాలని ముద్రగడ పిలుపు నిచ్చారు.

# శ్రీహరికోట నుంచి ఈ నెలలోనే అగ్నిబాణ్ రాకెట్ ప్రయోగం

## ఇది ప్రైవేటుకు చెందిన 3డి ప్రింటెడ్ సబ్ ఆర్బిటల్ రాకెట్

**శ్రీహరికోట (తడ), మార్చి 10 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఈ నెల 22, 28 తేదీల మధ్యలో అగ్నికుల్ కాస్మోస్ స్టార్టప్‌కు చెందిన అగ్నిబాణ్ రాకెట్‌ను ప్రయోగించనున్నారు. శ్రీహరికోటలోనే ఈ ప్రైవేటు సంస్థ ఒక మినీ రాకెట్ ప్రయోగ వేదికను నిర్మించుకొని ఉంది. భారతీయ తొలి ప్రైవేటు రాకెట్ స్కైరూట్‌ను షార్ నుంచి ప్రయోగించిన కొన్ని రోజులకే ఈ అగ్నికుల్ వారి ప్రయోగం జరగాల్సి ఉంది. అయితే కొంత ఆలస్యం తర్వాత ప్రస్తుతం సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లోని తన ప్రైవేటు లాంచ్ ప్యాడ్ నుంచి ముందుగా అనుకున్న ప్రకారమే ఈ 3డి ప్రింటెడ్ సబ్ ఆర్బిటల్ రాకెట్‌ను ప్రయోగిస్తు న్నారు. అగ్నికుల్ సంస్థ ఇటీవల ఎక్స్‌లో ఈ మేరకు ప్రకటించింది. ఇది ప్రైవేటు వారి రెండవ రాకెట్ ప్రయోగం. చెన్నై ఐఐటి ఇంకుబేట్ స్టార్టప్ ఈ రాకెట్‌ను రూపొందిం చింది. అగ్నిబాణ్ గురితప్పకుండా అంతరిక్షంలోకి వెళ్లి భూమికి తక్కువ దూరం నుంచి పరిశోధ నలు చేసేలా దీన్ని తయారు చేశారు. ఈ అగ్ని బాణ్ ప్రయోగం తర్వాత ఇస్రో ఆధ్వర్యంలో మరిన్ని ప్రైవేటు స్టార్టప్‌లకుచెందిన బుల్లి రాకెట్లు శ్రీహరి కోట నుంచి ప్రయోగించే అవకాశం ఉంది.

# మరో 3 వందేభారత్ రైళ్లు

>>తీవ్రంగా ఉండటంతో ప్రయాణికుల సౌకర్యార్థం ఈ మార్గంలో అదనంగా మరోజత వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. సికింద్రాబాద్ నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 20707 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (గురు వారం మినహా) ప్రతిరోజు ఉదయం 5:05 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, మధ్యాహ్నం 1:50 గంటలకు విశాఖ చేరుకుం టుంది. తిరుగు ప్రయాణంలో విశాఖ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 20708 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (గురువారం మినహా) మిగిలిన ఆరు రోజుల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 2:35 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి, సికింద్రాబాద్‌కు రాత్రి 11:20 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో వరంగల్లు, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే రాయలసీమ జిల్లాల మీదుగా కర్ణాటకలోని కాలబురగీ (గుల్బర్గా)- బెంగుళూరు- కాలబురగీ (గుల్బర్గా)ల మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును సైతం ప్రధాన ప్రారంభిస్తున్నట్లు రైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి. గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 22231 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (శుక్రవారం మినహా) మిగిలిన ఆరు రోజుల్లో ప్రతి రోజు ఉదయం 5:15 గంటలకు గుల్బర్గా నుంచి బయల్దేరి, రాయచూరు 06:53/54, మంత్రాలయం రోడ్ 07:08/10, గుంతకల్లు 08:25/30, అనంతపురం 09:28/30, యాలహంక 12:45/47, బెంగుళూరుకు మధ్యాహ్నం 2:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 22232 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (గురువారం మినహా) మిగిలిన ఆరు రోజుల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 2:40 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి, యలహంక 03:08/10, అనంతపురం సాయంత్రం 05:58/6:00, గుంతకల్లు 07:00/05, మంత్రాలయం రోడ్ 08:15/16, రాయచూరు 08:45/47, గుల్బర్గాకు రాత్రి 11:30 గంటలకు చేరుకుంటుంది.

## వారం - వర్జ్యం

తేది: 11-03-2024,సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
పాడ్యమి ఉ 10:46, ఉత్తరాభాద్ర రా11:02
వ, ఉ 10:22 -11:46,
దు:మ 12:50 - 01:38,2)మ 3:13-4:01
శుభసమయం ఉ.9:15-9:50,
రాహుకాలం - ఉ . 07:30-9:00 వరకు

## వార్తాఫలం

**మేషం:**పనులలో విజయం సాధిస్తారు.సంతానమునకు నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**వృషభ:**వస్త్రాలు, వస్తువులు కొనుగోలు చేస్తారు. నూతనవ్యాపారాలు బాగుంటాయి .

**మిథునం:**సంతానమునకు నూతన విదేశి విద్యావకాశాలు కలిసి వస్తాయి. ఉద్యోగంలో బదిలీ.

**కర్కాటకం:** క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.సాంకేతిక విద్యావకాశాలు లభిస్తాయి.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరం. అతిథులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కన్య:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది.

**తుల :** సోదరుల సలహాతో నూతన వ్యాపారాలుప్రారంభిస్తారు.శుభకార్యాలు ఘనంగా చేస్తారు.

**వృశ్చికం:**స్థిరాస్తి వివాదాలు తీరి ప్రశాంతత పొందుతారు. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**ధనుస్సు:** సోదరులతో ఏర్పడిన వివాదాలుపరిష్కరించుకుంటారు. ప్రయాణాలలో అసౌకర్యం.

**మకరం :**కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కుంభం:**క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. శుభకార్యాలు ఘనంగా చేస్తారు.

**మీనం :**స్థిరాస్తి వివాదాలు తీరి ప్రశాంతత పొందుతారు. సాంకేతిక విద్యావకాశాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# వికసిత్‌భారత్‌తో దేశం మరింత అభివృద్ధి

## మధ్యప్రదేశ్ అన్ని విధాలా ముందుకు నడవాలి: మాజీ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్



**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం అన్ని విధాలా అభివృద్ధిచెందడానికి దేశప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మంచి పథకాలు అమలవుతున్నాయని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి శివరాంసింగ్‌చౌహాన్ తెలిపారు. విశ్వశాంతి జరగాలని, మోదీ చేపడుతున్న పథకాలు, కార్య క్రమాలు ఇందుకు దోహదపడుతు న్నాయన్నారు. దేశం మొత్తం వికసిత్‌భార్‌తో మరింత అభివృద్ధిచెందుతోందన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం కూడా నిరంతరం అభివృద్ధిచెందాలని ఆయాన ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాంసింగ్ చౌహాన్‌కు టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్ స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆయనతోబాటు బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

## కిడ్నాపైన బాలుడు దొరికాడు!

**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొం డల వాడి దర్శనానికి వచ్చిన మూడేళ్ళబాలుడు ఆదివారం సాయంత్రం అపహరణకు గురవగా, రాత్రికి పోలీసులు ఛేజ్ చేసి పట్టుకోగలిగారు. బాలుడు అపహరణ కథను తిరుపతి పోలీసులు సకాలంలో స్పందించడంతో సుఖాంతం చేశారు. వడ్డీకాసులవాడి మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలకు వచ్చిన తెలంగాణారాష్ట్రం గద్వాల్‌కు చెందిన నగేశ్ కుటుంబం ఇద్దరు చిన్నపిల్లలతో కలసి తిరుపతి అలిపిరి మార్గంలో కాలినడకన ఆదివారం మధ్యాహ్నం తిరుమలకు వచ్చారు. ఆర్టీసి బస్టాండుకు సమీపంలోని పిఎసి 2 వద్ద కొంతసమయం నగేశ్ కుటుంబం ఇద్దరు పిల్లలతో కలసి విశ్రాంతి తీసుకున్నారు. పిఎసి వద్ద పిల్లలతో కలసి నిద్రించిన నగేశ్ కుటుంబంలో మూడేళ్ళ అభినయ్‌ను ఓ మహిళ మాయమా టలతో అక్కడ నుండి తీసుకెళ్ళింది. ఈ అపహ రణకు గురైన బాలుడు, మహిళ దృశ్యాలను సిసి టివిఫుటేజీల్లో గమనించారు. సిసి ఫుటేజీ ఆధారంగా బాలుడ్ని తీసుకుని మహిళ కాలినడక మార్గంలో వెళ్ళినట్లు గుర్తించారు. తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు అందడంతో వెంటనే అప్రమత్తమైన తిరుమల 2టౌన్ సిఐ సత్యనారా యణ తమ సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రత్యేక బృందాలుగా విడిపోయి బాలుడి కోసం దర్యాప్తు ప్రా రంభించారు. కాగా బాలుడ్ని ఎత్తుకెళ్ళిన మహిళ ఆ ప్రాం తానికి చెందిన మహిళ, తెలు గుప్రాంతానికి చెందిన మహిళగానే అనుమాని స్తున్నారు. దీనిపై బాలుడ్ని పట్టుకునేందుకు తిరు మల పోలీసులు తిరుపతి పోలీసుల సహకారంతో ముమ్మరం చేశారు.రాత్రి తిరుపతి పెద్దకాపు లేట్‌లో ఉండగా గుర్తించడంతో బాలుడ్ని స్వాధీ నం చేసుకున్నారు.పిల్లలు లేరనే నెపంతో నింది తురాలైన మహిళ ఎత్తుకెళ్ళినట్లు పోలీసుల విచా రణలో తేలింది. ఆదివారం రాత్రి తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ బాబును తల్లిదండ్రులకు చేర్చారు. తిరుపతి,తిరుమల పోలీసుల సమ యస్పూర్తిని, పనితీరును అభినందించారు.

# మంత్రి అంబటికి పెరుగుతున్న అసమ్మతి సెగ

## ఎగతాళి మాటలే కొంప ముంచుతున్నాయా?



**సచివాలయం, మార్చి 10, ప్రభాతవార్త:** మం త్రి అంబటి రాంబాబుకి టిక్కెట్ ఇవ్వొద్దని ఉమ్మడి గుంటూరుజిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో రోజు రోజుకి అసమ్మతి గళం పెరిగిపోతోంది. మంత్రి అంబటికి టికెట్ ఇస్తే గెలిచే అవకాశాలు లేవని, అం బటికి కాకుండా స్థానికులకే టికెట్ ఇవ్వాలని, లేని పక్షంలో మరొకరికి టిక్కెట్ ఇవ్వాలని వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు అధిష్టానానికి ఫిర్యాదు చేస్తున్నట్లు సమా చారం. నియోజకర్గపనుల కోసం మంత్రి దగ్గరకి వచ్చే నాయకులు, కార్యకర్తలతో ఎగతాళిగా, దురుసుగా మాట్లాడటం, పనులు చేయకపోవడం, అందరిని కలుపుకొని పోవటంలో మంత్రి పూర్తిగా విఫలమయ్యారని, దీంతో వైసీపీ కేడర్ పార్టీకి దూరమవు తున్నారని ఆ పార్టీ నాయకులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ స్థాపించిన రోజు నుండి పార్టీని, పార్టీ అధినేత జగన్‌నే నమ్ముకొని, ముఖ్యమంత్రి అయ్యే వరకు అహ ర్నిశలు కష్టపడి, పోరాటం చేసిన నాయకులకు, పార్టీ అధికారంలోకి వచ్చిన తరు వాత తగిన గుర్తింపు లభించకపోవడంతో పాటు తీవ్ర అన్యాయం జరుగుతుందని సొం తపార్టీ నాయ కులే విమర్శిస్తున్నారు. 2014లో సత్తెనపల్లి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అంబటి పోటీ చేసి టీడీపీ అభ్యర్థి కోడెల శివప్రసాదరావు చేతిలో ఓటమిపాలైనయిన తరువాత, మరలా 2019లో జరిగిన ఎన్నికల్లో సత్తెనపల్లి నుండి అంబటి పోటి చేసి కోడెలను ఓడించి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత, ప్రస్తుతం మంత్రి అయిన తరువాత అంబటిలో విభిన్న మార్పులు చూశామంటున్నారు ఆ పార్టీనాయకులు. రోజు రోజుకి మంత్రి అం బటిలో స్వార్థంతో పాటు కుళ్ల రాజకీయాలు బాగా పెరిగిపోవడం, నియోజ కవర్గ ద్వితియ శ్రేణి నాయకులను ఎదగనీయకపోవడంతో పార్టీని నమ్ముకున్న ఒక్కొక్క కీలక నేత వైసీపీకి దూరంగా జరుగుతున్నారని, ఇది రానున్న ఎన్నికల్లో పార్టీకి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉందని వైసీపీ నాయకులు తీవ్ర ఆవేదన వ్యకం చేస్తున్నారు. అయితే మంత్రి అం బటి అనుకూల వర్గం మాత్రం సీఎం జగన్ అందించిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలే రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయానికి దోహదపడతా యంటున్నారు. వైసీపీకి, సీఎం జగన్‌కి వీరాభీ మాని మంత్రి అంబటనే విషయం ప్రజలందరికి తెలిసిందే అంటున్నారు ఆ పార్టీ నాయకులు. అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్ల కాలంలో మంత్రి అంబటి ఎవరి మీద ఎటువంటి కక్ష సాధింపు చర ్యలకు పాల్ప డలేదని, ప్రజలు, నియోకవర్గ నాయకులందరితో సక్యతగానే ఉంటూ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఎవరు ఎన్ని కుట్రలు చేసిన రానున్న ఎన్నికల్లో అంబటి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని అంబటి అనుకూల వర్గం నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే మంత్రి అంబటి మాత్రం ఇవేమి పట్టించుకోకుండా వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రతిపక్షాలపై పదునైన విమర్శలను సందిస్తూ నియోజ కవర్గం లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

# జులై లోపు తిరుపతి రాజధాని

## రాయలసీమప్రజలు అన్నివిధాలా నష్టపోయారు మాజీమంత్రి డాక్టర్ చింతామోహన్



**తిరుమల,మార్చి10ప్రభాతవార్తప్రతినిధి:** విభజన ఆంధ్రప్రదేశ్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ రాయ లసీమప్రాంతం అన్ని విధాలా నష్టపోయిందని, రాయలసీమ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, మాజీకేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్ ఆవే దన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత పాలకులు, ప్రస్తుత పాలకులు రాయలసీమను రాజధానిగా చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఢిల్లీ పెద్దలతో కలసి వ్యక్తిగతంగా తాను చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని,రానున్న జులైలోపు తిరుపతిని రాజధానిగా చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. తిరుపతి రాజధాని కావాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నా నన్నారు. కరువు,కష్టాలు తొలగిపోవాలని, సామాజికంగా ,ఆర్థికంగా ప్రజలు మెరుగైన జీవనం సాగించే పరిస్థితులు రావాలన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి తప్ప పదేళ్ళళో రాష్ట్రం అన్ని విధాలా వెనుకంజవేసిందన్నారు. తిరుపతి రాజధాని అయితే రాయలసీమకు న్యాయం జరుగుతుం దని డాక్టర్ చింతా అన్నారు. ఆదివారం ఉద యం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శిం చుకున్నారు. ఆలయం అధికారులు ఆయనకు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో రాజకీయాలు గురించి వ్యాఖ్యానించబోనని స్పష్టం చేశారు.

# తిరుమల సమాచారం



## భక్తిసాగరంలో ముంచెత్తిన అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యా ణం కోసం సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాద నీరాజనం వేదికపై ఆదివారం ఉదయం జరిగిన 8వ విడత అయోధ్యఅఖండపారాయణం 156 శ్లోకాలు నిరంతరాయంగా పండితులు పఠిం చారు. ఉదయం 7గంటలనుండి 9గంటల వరకు సాగిన ఈ అఖండపారాయణంలో 26వ సర్గ నుండి 30వసర్గ వరకు 156 శ్లోకాలు, యోగవా శిష్టం, ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు ఆద్యంతం భక్తిభావాన్ని చాటింది. వేదపండితులు అఖండపారాయణం చేయగా పలువురు భక్తులు భక్తితో వారిని అనుసరించి శ్లోక పారాయణంతో తిరుమల మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడింది. తిరుమలగిరులు ఆదివారం ఉదయం రామనా మంతో ప్రతిధ్వనించాయి. ధర్మగిరివేద విజ్ఞానపీ ఠం పండితుడు కె.రామానుజాచార్యులు, అనంత గోపాలకృష్ణ, మారుతి శ్లోక పారాయణం చేశారు.





## ప్రజలకు శుభాలుకలగాలి
## శ్రీవారి సేవలో న్యాయమూర్తులు

**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటే శ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతా శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ భూషణ్‌రామ కృష్ణ, హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ నరేంద్ర తెలిపారు. స్వామివారి దయతో అంతా మంచి జరుగుతుందని ఆకాంక్షించారు. ఆదివారం ఉద యం ఇద్దరు న్యాయమూర్తులు కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నారు. వీరికి టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్ స్వాగతం పలికి విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో వెంకన్న దర్శ నం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆరోగ్యం ఎలా ఉందంటూ ఎన్టీఆర్ రాజును పలకరించిన నందమూరి కుటుంబం



**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు, ఆయన కుటుంబానికి అత్యంత సన్నిహితుడు తిరుమల ఎన్టీఆర్‌రాజును ఆది వారం నందమూరి కుటుంబం పరామర్శించింది. చిత్తూరుజిల్లాలో తిరుమలలో ఎన్టీఆర్‌రాజు కుటుం బంతో నందమూరి కుటుంబానికి మంచి సాన్ని హిత్యం ఉంది. తిరుమలకు వచ్చిన ప్రతి దఫా ఎన్టీఆర్ రాజును పరామర్శించడం పరిపాటి. ఆదివారం నందమూరి మోహన్ కృష్ణ కుటుంబంతో వచ్చి ఎన్టీఆర్‌రాజును కలసి, ఆయన ఆరో గ్యంపై ఆరాతీశారు. కాగా టిడిపికి ఈ కుటుంబంతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి.

# మరలా అధికారం మాదే

## బాబుతో పొత్తులు పెట్టుకున్న వారు పశ్చాత్తాప పడక తప్పదు: మంత్రి పెద్దిరెడ్డి



ఆదివారం కుప్పంలో మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**కుప్పం, మార్చి 10 ప్రభాతవార్త :** ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు రాజకీయ వికలాంగుడని రాష్ట్ర అటవీ,గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో మంత్రి పెద్దిరెడ్డి నూతన మున్సిపల్ కార్యా లయం, రాజన్న క్యాంటీన్, పిఎసిఎస్ కార్యాల యాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు పొత్తులు లేకుండా ఎన్నికల బరిలో దిగరని విమ ర్శించారు. అందుకే ఆయన కర్రలతో కలసి నిలు స్తున్నారన్నారు. తాము సింగిల్‌గానే పోటీ చేస్తా మని మరలా అధికారం తమదేనని పేర్కొన్నారు. ప్రజలు కూడా సిఎం జగన్ పట్ల సానుకూలంగా మరోమారు బలపరచాలని ఉన్నారన్నారు. 2019లో ఇచ్చిన హామీలను తు.చ.తప్పక అమలు చేశారన్నారు. అందుకే తమ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతి ఇంటికి వెళ్లి ఓట్లు అడిగే భరోసాను సిఎం జగన్ కల్పించారన్నారు .కానీ చంద్రబాబు తన పార్టీ అభ్యర్థులకు అలాం టి భరోసా ఇవ్వలేదన్నారు. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీలిచ్చి అధికారంలో వచ్చాక వాటిని అమలు చేయక కాలయాపన చేసి మాట నిలబెట్టుకోలేకపోయారన్నారు. ఎన్నికల వేళ తూతూమంత్రంగా పసుపు కుంకుమతో హడావుడి చేసి మాటనిలబెట్టుకోలేదన్నారు.సిఎం జగన్, చంద్రబాబు మధ్య తేడాను ప్రజలు గుర్తించారన్నారు. చెబితే చేస్తాడు జగన్ అనే నమ్మకం ప్రజల్లో కలిగిందన్నారు. చంద్రబాబు అబద్ధాలు చెప్పేందుకు సెన్సార్ లేదనే రీతిలో పుంఖాలు పుంఖాలుగా దొంగ హామీలిచ్చి ఎన్ని కల్లో పొత్తులతో గెలవాలని చూస్తున్నారన్నారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత చంద్రబాబు తో పొత్తులు పెట్టుకున్న వారు సైతం పశ్చాత్తాపం పడక తప ్పదని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపి రెడ్డెప్ప, జడ్పీచైర్మన్ శ్రీనివాసులు, పరిశీలకుడు రెడ్డెప్ప, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచూకీ దొరకని బెంగళూరు వృద్ధుడు
## తిరుమల పోలీసులు కేసు నమోదు



**తిరుమల,మార్చి 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొం డల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన కర్నాటకరాష్ట్రం నీలమంగల బెంగుళూరు రూరల్ ప్రాంతానికి చెందిన హనుమంత రాయప్ప(64) ఆచూకీ తెలియని ఘటన ఆలస్యంగా ఫిర్యాదు అందింది. జనవరి 29వతేదీ తిరుమలకు వచ్చిన ఆయన కుటుంబం దేవుని దర్శనానికి వైకుంఠం-క్యూకాంప్లెక్స్‌లో ప్రవేశిం చారు. కంపార్టుమెంట్‌లో వేచివున్న సమయంలో ఆయన మూత్రవిసర్జనకు సమీపంలోని బాత రూమ్‌కు వెళ్ళాడు. అదే సమయంలో కంపార్టు మెంట్ గేట్‌తెరచి దర్శనానికి వదలిపెట్టడంతో హనుమంతరాయప్ప కుటుంబం హడావిడిగా క్యూలైన్లో వెళ్ళిపోయారు. స్వామివారిని దర్శనం చేసుకుని తిరిగి వెలుపలకు వచ్చినా ఆయన ఆచూకీ తెలియలేదు. ఆయన కుమారుడు సిద్ధ రాజు తిరుమల, తిరు పతితోబాటు బెంగ ళూరు, బంధువుల ఇళ్ళ లో వెదికినా ఫలితం లేక పోయింది. తప్పి పోయిన వృద్ధుని ఆచూకీ కోసం తిరుమలకు చేరు కున్న సిద్ధరాజు తిరు మల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తిరు మల సిఐ విజయ కుమార్ కేసు నమోదు చేశారు.

వృద్ధుని ఆచూకీ తెలిస్తే 0877-2289027, 9440796771 నంబర్లకు సమా చారం అందించాలని కోరారు.



అధికార నందిపై స్వామి, కామధేనుపై అమ్మవారు

## అధికార నంది-కామధేనువు వాహనాలపై స్వామి అమ్మవార్లు

**శ్రీకాళహస్తి-ప్రభాతవార్త**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆది వారం ఉదయం భోళాశంకరుడు అధికార నంది వాహనంపై, అమ్మవారు కామధేను వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాధారణంగా ఉద యం 11గంటలకు ఉత్సవం ప్రారంభం అయ్యిం ది. సుమారు మూడు గంటల పాటు పట్టణంలో ఉత్సవం సాగి భక్తుల పూజలు అందుకుంది. ఆదివారం రాత్రి తెప్పోత్సవం ఘనంగా నిర్వ హించిన అధికారులు ఆదివారం అధికార నంది, కామధేను వాహనాలపై ప్రతిష్టించి ఉత్సవం జరిపారు. త్రినేత్రుని ఎంతో చక్కగా అలంకరిం చారు. శాస్త్రోక్తంగా మేళతాళాలు మంగళవాయి ద్యాలతో శివయ్యగోపురం గుండా స్వామి అమ్మ వార్లను వాహనాల మండపం వద్దకు తెచ్చారు. దివ్యాలంకార భూషితురాలైన అమ్మవారిని కామధేనువాహనంపై ప్రతిష్టించి భక్తులకు దర్శనం కల్పించారు. మండుటెండలో వాహన సేవ సాగింది. అయితే ముందుగా దేవస్థానం ట్యాంకర్‌తో రోడ్లమీద నీటిని చల్లుకుంటూ ముందుకు సాగారు. ఉత్సవాల్లో ఏడవ రోజు స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో రాజేష్ గురుకుల్, సురేష్‌గురుకులు, ఎంతో చక్కగా అలంకరించారు. ఉత్సవానికి ముందు వివిధ సంప్రదాయ నాట్యబృందాలు, కోలాటాలు, గెరిగే, పంచవాయిద్యాలు, బ్యాండుమేళాలు వెళు తుండగా బాణసంచాను కాలుస్తూ ముందుకు సాగించారు. పట్టణంలో తన భక్తుల నుంచి నైవేద్యాలు, హారతులందుకుంటూ కైలాస నాథుడు సాగారు. ఉత్సవ ఉభయదారులు వెంట రాగా ఉత్సవం ముందుకు సాగింది.

ఉత్సవంలో ఎన్నో మెలుకువలతో టెంపుల్ సూపరిటెండెంట్ లోకేష్‌బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ దఫేదారు సుబ్బయ్యలు పర్యవేక్షించుకుంటూ సాగించారు. ఉత్సవం తేరువీధి, నెహ్రూవీధి, సినిమావీధి, బాబూ అగ్ర హారం, నగరివీధి, బజారువీదుల మీదుగా సాగింది.

# నేటి నుంచి రంజాన్ మాసం!

## రేపటి నుంచి ఉపవాసదీక్షలు

**శ్రీకాళహస్తి, మార్చి 10 ప్రభాతవార్త:** రేపటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానుంది. నెల వంకను చూసిన వెంటనే తరావీహ్ నమాజ్‌ను ప్రారంభిస్తారు. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి రంజాన్ మాసం ప్రారంభం కావచ్చునని భావిస్తున్నారు.ఈ మేరకు ఏర్పాట్లులో నిర్వాహకులు తలమునకలై ఉన్నారు.సోమవారం రాత్రి నుంచి దివ్యఖుర్‌ఆన్‌ను పఠిస్తూ తరావీహ్ నమాజులు మంగళవారం నుంచి ఉపవాసదీక్ష లను చేపట్టనున్నారు. వేసవి కాలంలో వచ్చిన ఈ రంజాన్ ఉపవాసదీక్షల్ని అకుంఠిత దీక్షతో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**పండగల్లో మొదటిది రంజాన్:** ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఆచరించే పండుగల్లో మొదటిది రంజాన్.రంజ్ అంటే దహించటమని అరబ్బీలో అర్థం. జాన్ అంటే ప్రాణమంటారు. అంటే మాన వునిలోని చెడును దహింపజేయటమని అర్థం. మానవుడు నిత్యం పాపాల్ని చేస్తూ జీవితాన్ని గడుపుతుంటాడు. అయితే తాను చేసే తప్పుల్ని మన్నించి ఇక మీదట తాను దైవ మార్గాన నడు చుకుంటానని అల్లాహ్ వద్ద దీనవందనంతో, అశ్రునయనాలతో మోకరిల్లి క్షమాబిక్ష అడిగే పవిత్ర మాసం రంజాన్ అంటారు. ఈ నెలలో తాను ఆచరించే ఆధ్యాత్మిక చింతనకు ఒక్కొక్క మంచిపనికి 70రెట్లు ప్రతిఫలం లభిస ్తుంది. మానవుడు ఆచరించాల్సిన ఐదుసూత్రాల్లో నాలుగు ఆచరించే అవకాశం లభించిందని చెప్ప వచ్చు. ఈమాన్ (కలిమా,)నమాజ్,రోజా, జకాత్ ల ఆచరణకు రంజాన్ మాసంలో ఎంతో ప్రాధా న్యత ఉంది. అయితే హజ్ అనేది ఐదో సూత్రం ఇది ధనవంతులు నిర్వహించే అవకాశం ఉంది. కాబట్టి దీనిని బక్రీద్ మాసంలో అవకాశం కల్పిం చబడింది.దీనివల్ల మానవుడు సంపూర్ణ మాన వతా వాదిగా, మానవరూపంలోని దైవదూత గుణసంపన్నుడుగా పరివర్తన చెందాలన్నది లక్ష్యం.అందుకే అల్లాహ్ సృష్టిలో ఏ జీవరాశికి ఇవ్వనటువంటి బుద్ధి కుశలత,విచక్షణ మానవునికి ప్రసాదించాడు.

**దివ్య ఖుర్ఆన్ అందిన దివ్యమాసం!:** ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే 'దివ్యఖుర్ఆన్' మానవాళికి అందిన దివ్యమాసం రంజాన్.ఈ రోజు ప్రాధాన్యతకు సంబంధించి దివ్యఖుర్ ఆన్‌లో సూరాయే ఖదర్‌లో పేర్కొన్నారు. ముస్లింలు పవిత్రంగా భావించే మరో మూడు గ్రంధాలు, ఇంజిల్, తవారత్, జబుర్‌లలో కొన్ని అంశాలను సవరణలు చేసారు.

**తరావీహ్ ప్రాధాన్యత:** రంజాన్ మాసానికి ముందు షాబాన్ మాసం వస్తుంది.ఈ మాసం దైవ ప్రవక్తమహమ్మద్ సొల్లాలాసొల్లం సూచించే మార్గదర్శకాలకు అవకాశం అయితే రంజాన్ మాసం వస్తుందనే ముందు పిలుపుగా చెప్ప వచ్చు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ఆచరిం చే నమాజుల్లో రాత్రి వేళల్లో నిర్వహించే తరా వీహ్ నమాజ్ ఎంతో ప్రాముఖ్యత సంతరించు కుంది. ప్రతి ఒక్కరు రాత్రి వేళల్లో దివ్యఖుర్ ఆన్‌లోని 30కాండాల్లో ఒక్కొక్క కాండాన్ని పఠి స్తారు.ఈనమాజ్‌లను ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా ఆచరిస్తారు. ఉత్తర భారత దేశంలో ఒక నెలలో పది సార్లు దివ్యఖుర్ ఆన్‌ను పఠించి తరావీహ్ నమాజుఆచరిస్తారు. కానీ తిరు పతి జిల్లాలోనిమసీదుల్లో రోజుకొక కాండం చొప్పు న పఠిస్తారు.



అలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు అందిస్తున్న టిటిడి ఇఓ ధర్మారెడ్డి

# శివయ్యకు పట్టు వస్త్రాలు

## ఇది పూర్వజన్మ సుకృతం: టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**శ్రీకాళహస్తి,మార్చి 10 ప్రభాతవార్త:** టిటిడి సం ప్రదాయాలకు, సంస్కృతికి,ధార్మికతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని టిటిడి ఇఓ ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన వేదపం డితులు, డెప్యూటీ ఇఓ లోకనాథంతో కలసి శివయ్యకు పట్టు వస్త్రాలు అందించారు. శ్రీకాళహ స్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా టిటిడి కళ్యాణో త్సవానికి సారె అందించే సంప్రదాయం ఉంది. ఈ నేపథ్యంలో ఆదివారం టిటిడి ఇఓ దంపతులు సంప్రదాయ బద్ధంగా పట్టువస్త్రాలను తెచ్చారు. పట్టు వస్త్రాలను బిక్షాల గాలిగోపురం నుంచి ఊరేగింపుగా రంగుల గోపురం, పాతాళవి నాయకుడు ఆలయం నుంచి కంచుగడప నుంచి అలంకార మండపం వద్దకు తీసుకొచ్చారు.అక్కడ ఆలయ అర్చకులు,అలంకార గురుకుల్స్‌కు పట్టు వస్త్రాలను అందించారు. తరువాత స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టిటిడి ఇఓ ధర్మారెడ్డి విజయస్థంభం వద్ద మాట్లా డుతూ శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలు అం దించటం పూర్వజన్మ సుకృతమన్నారు. ముల్లో కాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధిలో ఉన్నంత సేపు ప్రశాంత అనుభూతి కల్గుతుం దన్నారు. భక్తుల సేవల్లో నిమగ్నమై సుపరిపాలన అంది స్తున్న చైర్మెన్ అంజూరు శ్రీనివాసులును అభినం దించారు. ఇఓతో పాటు శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధ నరెడ్డి తనయుడు బియ్యపు అకర్ష రెడ్డి, ధర్మక ర్తల మండలి సభ్యులు హాజరయ్యారు. ఇఓ నాగేశ్వరరావు,చైర్మెన్ శ్రీనివాసులు వ్యక్తిగతంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఏర్పాట్లను ఎఇఓ ధనపాల్ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం పర్యవేక్షించారు.వారికి స్వాగతం పలికిన వారిలో స్థానిక ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత,రమాప్రభ, రాము గుప్తా తదితరులు స్వాగతం పలికారు.

వార్త

దేశ భక్తులెప్పుడూ దేశం కోసం తాము మరణిస్తామంటారు. కానీ ఎవరినైనా చంపుతామని మాత్రం అనరు.

-బర్ట్రండ్ రస్సెల్

# సంస్కరణల దిశగా 'భద్రతా మండలి'!

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు రావాలని కోరుతున్న దేశాల్లో భారత్ ముందునిలిచింది. వాస్తవానికి సంస్కరణలు, ప్రక్షాళన జరగాలన్న నినాదం కూడా భారత్‌నుంచే ప్రారంభం అయింది. భద్రతా మండలిలో ఈ తీర్మానం ప్రవేశపెట్టినా అధ్యక్ష స్థానంలో ఉన్న అగ్రరాజ్యాలు వీటిని వీటో చేయడం అనేది పరిపాటిగా మారుతోంది. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈసాంప్రదాయానికి తెరదించి సంస్కరణలు అమలుచేయడంతోపాటు కొత్త దేశాలకు శాశ్వత సభ్యత్వం అనేది కల్పించాలన్న డిమాండ్ ఎప్పటినుంచో వినిపిస్తోంది. అందుకు తగినట్లుగానే భారత్‌కు తోడుగా బ్రెజిల్, జర్మనీ,జపాన్ దేశాలు నిలిచాయి. సర్వప్రతినిధుల సభనుంచే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోవాలని సూచించింది. అంతర్‌ప్రభుత్వాల సంప్రదింపుల్లో పాల్గొన్న భారత్ భద్రతా మండలి సంస్కరణలు జరిగి తీరాల్సిందేనని పట్టుబట్టింది. సంతోషకరమైన విషయం ఏమిటంటే సమితిలోని శాశ్వత రాయబారి ప్రవేశపెట్టిన ఈ ముసాయిదా ప్రతిపాదనకు సర్వప్రతినిధులసభలో కూడా మెజార్టీ మద్దతు లభించింది. జి4 ముసాయిదానే ప్రతినిధులసభలో కూడా అందచేసారు. భద్రతా మండలిలో ప్రస్తుతం ఉన్న 15నుంచి25 మంది సభ్యులు లేదా 26కి పెంచాలని, అందులోనూ ఆరుగురుశాశ్వత, ఐదుగురు తాత్కాలిక సభ్యులను చేర్చుకోవాలని సూచించింది. ఆరుగురు కొత్తసభ్యుల్లో ఇద్దరుచొప్పున ఆఫ్రికా దేశాలు, ఆసియా పసిఫిక్‌దేశాలు, ఒకరు లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాలు, మరొకరు యూరోపియన్ ఇతర దేశాల నుంచి ఉండాలని భారత్‌చేసిన ప్రతిపాదనలకు భారీ మద్దతు లభించడం గమనార్హం. రెండు కేటగిరిల్లో కూడా ఇప్పుడున్న మెజార్టీ దేశాలు భద్రతా మండలిలో సభ్యత్వాన్ని పొందలేకపోతున్నాయి. అందువల్లనే సంక్లిష్ట సమయాల్లో మండలిపరంగా ఎలాంటి సాయం నైతిక మద్దతును ఈదేశాలు ముఖ్యంగా దక్షిణాది దేశాలు అందుకోలేకపోతున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమించాలంటే ఎంతో కీలకమైన భద్రతామండలిని సంస్కరించాల్సిన సంగతి వాస్తవమే. సుదీర్ఘకాలంగా వస్తున్న ఈ డిమాండ్‌కు ఆసియా అగ్రరాజ్యం చైనా మోకాలడ్డుతున్నది కూడా సభ్యదేశాలకు తెలియంది కాదు. 1945నుంచి కూడా ప్రపంచ వ్యాప్తంగా భారీ మార్పులు సంభవించాయి. ఈమార్పులప్రభావం భద్రతామండలిపరంగా లేవన్నది జగద్విదితం. ప్రత్యేకించి ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికాలతోపాటు గ్లోబల్ సౌత్‌కు ప్రాతినిధ్యమే లేకుండాపోతున్నది. అందువల్లనే శాశ్వత కేటగిరిలో సభ్యత్వం కూడా పెరగాలన్నదే భారత్ ఆకాంక్ష. అదే వీటో అధికారాలపైకూడా భారత్ తన ముసాయిదాలో ప్రస్తావించింది. కీలక నిర్ణయం ప్రకటించేంతవరకూ వీటోప్రయోగించే అధికారాలకు కత్తెర వేయాలని సూచించింది. అయితే వీటోకు భద్రతా మండలిలో సంస్కరణలకు పొంతనలేదని, సంస్కరణలు కొనసాగించాలన్నదే భారత్ వాదనగా ఉంది. ఈ వీటో ప్రయోగంతో కీలకమైన తీర్మానాలు అగ్రరాజ్యాలకు రుచించకపోవడంతో పక్కకుపోతున్నాయి. ప్రస్తుతం కేవలం ఐదుదేశాలు మాత్రమే మండలిలో శాశ్వతసభ్యులుగా ఉన్నాయి. చైనా, ఫ్రాన్స్, రష్యా, బ్రిటన్, అమెరికా దేశాలు వీటికే వీటో అధికారాలున్నాయి. ప్రత్యేకించి పాక్ విషయానికి వస్తే భారత్‌చేసిన ఏతీర్మానాన్ని అయినాసరే చైనాఅడ్డుకుంటూ వస్తోంది. ఏ ఒక్క దేశం అడ్డుచెప్పినా తీర్మానం ఆమోదం పొందడం జరగదన్నది కూడా అన్ని దేశాలకు తెలుసు. అందువల్లనే వీటో అధికారాల్లో సడలింపులు ఉండాలని భారత్ డిమాండ్‌చేస్తూ వస్తోంది. ఈఐదు దేశాలుకాకుండా మిగిలిన పదిదేశాలు తాత్కాలిక సభ్య దేశాలుగా మాత్రమే కొనసాగుతున్నాయి. రెండేళ్ల కాలంపాటు ఉంటాయి. ఎలాంటి వీటో అధికారాలు వీటికి ఉండవు. వచ్చే ఏడాది 80వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఐక్యరాజ్య సమితి ఈ దిశగా ముందు కార్యాచరణను ప్రారంభిస్తేగ్లోబల్‌సౌత్‌కు ప్రాధాన్యతను పెంచినట్లవుతుంది. జి4దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించేందుకు ఫ్రాన్స్,అమెరికా,ఎప్పటినుంచో మద్దతిస్తున్నాయి. రష్యా కూడా భారత్‌కు శాశ్వతసభ్యత్వం కల్పించే ప్రతిపాదనకు వ్యతిరేకించబోద న్నదికూడా తెలిసిందే. అదే స్థాయిలో బ్రిటన్‌కూడా కొనసాగుతుంది. ఎటొచ్చీ చైనాతో చిక్కుసమస్య వస్తోంది. భారత్‌కు శాశ్వత సభ్యత్వంకల్పిస్తే మనకు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌కు కూడా శాశ్వతసభ్యత్వం కల్పించాలన్న మడతపేచీ తీసుకువస్తోంది. దీనికితోడు ఉగ్రవాదంపై పాకిస్థాన్‌పరంగా ఎలాంటి తీర్మానం ప్రవేశపెట్టినా మోకాలొడ్డుతూవస్తోంది. తనకున్న అసాధారణ వీటో అధికారాలతోనే చైనా ఈదుందుడుకు చర్యలకుపాల్పడుతోంది. కొంతలోకొంత రష్యాఅడ్డుకుంటున్నప్పటికీ చైనా ధోరణిఏమాత్రం మారటంలేదు. అణుకూటమిలో కూడా భారత్‌చేరికను అడ్డుకుంటూ వస్తున్నచైనా వైఖరి మారనంతకాలం భారత్‌తోపాటు ఆసియా పసిఫిక్‌దేశాలకు భద్రతా మండలిపరంగా ఎలాంటిమద్దతు లభించదన్నదిమాత్రంనిర్వివాదాంశం. ఈవైఖరి దక్షిణాది ప్రపంచానికి ఎప్పటికైనా ముప్పుతెచ్చి పెట్టేదే. ఈ ధోరణికి అడ్డుకట్టవేయకపోతే భవిష్యత్తులో దక్షిణాదిప్రపంచానికి సమితి భద్రతామండలిలో చోటుదక్కడం కూడాకష్టమే. రెండోప్రపంచ యుద్ధం కాలంనాటి సభ్యత్వమే ఇప్పటికీ కొనసాగుతూ, మారిన ప్రపంచ అవసరాలకు, భౌగోళిక స్వరూపానికి అనుగుణంగా భద్రతా మండలిని సంస్కరించుకోకపోతే అంతర్జాతీయంగా ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లకు ఎప్పటికీపరిష్కారం లభించదన్నది శాశ్వత సభ్యదేశాలు గుర్తుంచుకోవాల్సిన తరుణం వచ్చింది.

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

న్యాయం గెలవడానికి ఒక్క కారణం చాలు. అన్యాయం నిలవడానికి సవాలక్ష సాకులు కావాలి.



తిరుకురళ్

# ప్రజావాక్కు



## నాణ్యమైన ఆహారం అందించాలి

భారతదేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ రైల్వే. కొంత కాలంనుంచి రైల్వేల్లో ప్రయాణికులు తినడానికి ఆహారాన్ని ఆర్డర్ చేసినప్పుడు అందులోని సిబ్బంది వంట చేసే క్రమంలోనాణ్యతాప్రమాణాలు పాటించకుండా ఆహారాన్ని వండడం వల్ల అందులో ఏదో ఒక క్రిమి కీటకాలు, పురుగులు,బొద్దింకలు మొదలైనవి దర్శనమిస్తున్నాయి. దీని వల్లప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైలు ప్రయాణంచేసే వారు ఎక్కువ దూరం వెళ్లడం మూలంగా ఇంటివద్ద నుంచి తీసుకొచ్చిన ఆహారం పాడవుతుందని రైళ్లల్లోనే తినడానికి మొగుచూపుతున్న క్రమంలో రైల్వేశాఖ అధికారులు మాత్రం ఇవేమి పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. నిత్యం కొన్నిలక్షల రూపాయల ఆదాయం ప్రయాణికుల వల్లే రైల్వేశాఖకి వస్తుంది. ఇకనైనా సంబంధిత అధికారులు రైళ్లల్లో ప్రయాణించే వారికి అందించేఆహారం విషయంలో నాణ్యతప్రమాణాలు పాటించి నాణ్యమైనభోజనాన్నిఅందించేలా చర్యలు తీసుకోవాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## అన్ని ఉత్త మాటలే

రైతులు, మహిళలు, పేదలు, మధ్యతరగతి, యువత వీరంతా మాపిల్లలు, మా పరివారం అంటుందిప్రభుత్వం. అయితే వారిపై దయ చూపకుండా ఎందుకు హింసిస్తున్నారు. ధరలు పెంచి వారి నడ్డి ఎందుకు విరుస్తున్నారు. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చి ఎందుకు మోసం చేశారు? ప్రతి రాజకీయ నాయకుడు చెప్పే మాట ఏమిటంటే ప్రజలే నా పిల్లలు వారే నా పరివారం , వారి సుఖ సంతోషాలే నాకు కావలసింది అని. అయితే ఈ మాటలు ఎప్పుడు నిజం కావు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## పొలాలకు సాగునీరు అందించాలి

రైతులు యాసంగి పంట కింద వేల ఎకరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నమ్ముకుని పెద్ద మొత్తంలో వరి సాగు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ వ్యవసాయానికి సాగునీరు అందించడం లేదు. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. కొన్ని చోట్ల ఎండిపోయిన పంట పొలాల్లో పశువులను మేపుతున్నారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే రైతులకు సాగునీరు అందించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదు

ఎడ్యుటెక్ మేకర్ ల్యాబ్స్ కృత్రిమమేధతో రూపొందించిన టీచర్ ఉపాధ్యాయులకు ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదు. కేరళలోని కల్లబలం పట్టణం కెటిసిటి హయ్యర్ సెకండరీ స్కూల్ అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకంలో భాగంగా ఐరిష్ పేరుతో ఈ టీచరమ్మను తయారు చేశారు. కృత్రిమ మేధతో తయారు చేసిన ఈ టీచర్ కేరళలోనే కాక దేశంలోనే మొదటి టీచర్. స్పీకరు సాయంతో మూడు భాషల్లో మాట్లాడగల ఈ రోబో టీచర్ విద్యార్థులను ఎంతగానో ఆకర్షిస్తుంది. విద్యార్థులు అడిగే ప్రశ్నలకు స్పష్టంగా జవాబు చేప్పే ఈ టీచర్ చదువుకు సంబంధం లేని విషయాల జోలికి వెళ్లదు. ఎటువంటి ప్రశ్నలడిగినా ఇంటిపని ఇవ్వని ఈ టీచర్‌క్లాసంటే విద్యార్థులు ఉత్సాహం చూపిస్తున్నారు. కథలు చెప్పడమే కాక కోరితే కరచాలనం కూడా చేస్తుంది. బోధనలోఉపాధ్యాయులకు ఈ రోబోటీచర్‌సహాయపడుతుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## మత్తు వదిలించాలి

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నెలనెల మన్‌కి బాత్‌లో ఎన్నికల సభల్లో పార్టీ సమావేశాల్లో ఇంకా అనేక సందర్భాల్లో మాట్లాడుతుంటారు. ఆమాటలు సుతిమెత్తగా సౌమ్యంగా వినసొంపుగా ఉంటాయి. ప్రజలపై మత్తు మందులా పనిచేస్తున్నాయి. ఆ మత్తు ప్రభావంవల్ల ప్రజలు వాస్తవాలు తెలుసుకోలేకపోతున్నారు. ఆయన చెప్పే మాటలు నమ్ముతూ జై అంటున్నారు. ఎన్నికల్లో జయాన్ని అందిస్తున్నారు. అయితే ఇక ముందు ఇలా జరగడానికి వీల్లేదు. 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి ప్రతి పక్షాలన్నీ ఏకమైప్రజల్లో మార్పుతీసుకురావాలి. వారిపై కేంద్రం జల్లిన మత్తును విదిలించాలి. మోడీ పాలనకు స్వస్తి పలకాలి. పేదల పొట్లను దూరం చేయాలి.

-మిథునం, హైదరాబాద్

## అడుగంటుతున్న భూగర్భజలాలు

రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. భూగర్భజలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో మళ్లీ బావుల పూడికతీత ద్వారా ఊట కుంటల నిర్మాణం ద్వారా మళ్లీ భూగర్భజలాలు పెంచేట్టు చర్యలు చేపట్టాలి. దానికి ఉపాధి హామీ మంచి స్వావలంబనగా నిలుస్తుంది. అలాగే రైతుల పొలాలకు నీటిని కూడా అందించే చర్యగా నిలుస్తుంది. కావున ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలి. 1989-90లలో వచ్చిన మిలియన్ బావుల పథకాలు మళ్లీ పునరుద్ధరించాలి.

-భారత అవినాష్, జనగామ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పోషకాహార లోపమే అనారోగ్య సమస్యలకు మూలం

బాలికల్లో పౌష్టికాహార లోపాలు ఎక్కువగాఉన్నాయి. ఇది వారిపట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది. మనదేశంలో ఉన్నపరిస్థితికి భిన్నంగా చైనా, వియత్నాం, సెనగల్, థాయ్‌లాండ్, బ్రెజిల్, రష్యా, బ్రిటన్ లాంటి దేశాలు 2023 నాటికి పోషకాహార విషయంలో ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలు సాధించే దిశగా ఉన్నాయి. అయితే భారత్ మాత్రం ప్రస్తుతం సాధిస్తున్న ప్రగతితో పౌష్టికాహార రంగంలో సహస్రాబ్ది లక్ష్యాన్ని సాధించాలంటే 2040వరకూ ఆగాల్సిందేనని నిపుణులు చెబుతు న్నారు. పౌష్టికాహార లోపాలవల్ల ఏర్పడే భౌతిక, ఆర్థిక, విజ్ఞాన పరమైన నష్టం దేశస్థూల దేశీయోత్పత్తిలో మూడు శాతం ఉంటుందని అంచనా. పౌష్టికాహార లోపాలను సరిదిద్దడానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయి.



కామిడి సతీష్ రెడ్డి

భారతదేశంలో పౌష్టికాహార లోపాలున్న పిల్లలు అధికంగా ఉండటం దేశ భవిష్యత్తుకు అనారోగ్యకరంగా మారింది. దేశంలో ఆరేళ్లలోపు పిల్లలు 22 కోట్ల మంది ఉన్నారు. రాబోయే కాలంలో వివిధ రంగాల్లో సేవలు అందించే ఈతరం ఆరోగ్యంపైనే దేశ ఆర్థిక వ్యవస్థ, సమాజ పురోభివృద్ధి ఆధారపడి ఉంది. వేగంగా మారుతున్న ప్రపంచంలోఅన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న తరుణంలో ఇప్పటికే అనేకమంది బాలలు పౌష్ఠికాహార లోపంతో బాధపడుతున్నారు. భారతదేశంలో ఆకలి, పౌష్టికాహార లోపాలపై ఇటీవల విడుదలైన నివేదిక అందరిని కూడా స్పందించేలా చేసింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, పౌరవేదిక పౌష్టికాహార లోపాలపై నివేదికను తయారు చేసింది. దేశంలోని అయిదేళ్లలోపు పిల్లల్లో ఇప్పటికీ 44.3శాతం మంది తక్కువ బరువుతో ఉన్నారని ఈ నివేదిక పేర్కొంది. పౌష్ఠికాహార లోపాలపై ఇంతకుముందున్న సాధికారిక నివేదికలు, జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే-3 జిల్లా స్థాయిలో 2021-23లో జరిపిన గృహ సర్వేలు తెలిపాయి. వాస్తవానికి ఈ సర్వేలతో పోలిస్తే పౌష్టికాహార లోపాలతో బాధపడుతున్న పిల్లల సంఖ్య ప్రస్తుతం తగ్గింది. 2021-23లో జిల్లా స్థాయి సర్వేలో ఇలాంటి తక్కువ బరువున్న పిల్లలు53.1శాతంగా వెల్లడైంది. మూడో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలోని పిల్లల్లో 46శాతం తక్కువ బరువుతో ఉన్నారు. ఈ సర్వేను భారత ప్రభుత్వానికి చెందిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖే నిర్వహించింది. దేశంలోని మూడేళ్లలోపు ప్లిలల్లో 47శాతం తక్కువ బరువుతో ఉన్నారని ఐక్యరాజ్య సమితికి చెందిన యూనిసెఫ్ అంచనా వేసింది. ప్రపంచంలోని మొత్తం పౌష్టికాహార లోపాలతో ఉన్నపిల్లల్లో మూడోవంతు మనదేశంలోనే ఉన్నారు. అయితే అధిక వృద్ధి రేటుతో ఆర్థిక వ్యవస్థ పరుగులు తీస్తున్న కాలంలో కూడా 42శాతం మంది పిల్లలు పౌష్టికాహార లోపాలలో తక్కువ బరువుతో ఉండటం ఆందోళన కలిగించే అంశం. ఇప్పటికీ 59 శాతం పిల్లల్లో వయసుకు తగ్గ ఎదుగుదల లేదు. ఈ సమస్య సగం మంది పిల్లల్లో మరింత ఎక్కువగా ఉంది. దీని ఆధారంగా ఆరోగ్యం, ముఖ్యంగా పిల్లల పౌష్టికాహార సమస్యలపై విధానపరంగా ఎలాంటి ప్రాధాన్యముందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ఆహార సంక్షోభం, ప్రపంచ ఆర్థిక మాంద్యం ఇప్పటికే తీవ్రంగా ఉన్న పౌష్టికాహార సవాళ్లను మరింత జటిలం చేశాయని నివేదికలు తెలుపుతున్నాయి. పిల్లల్లోనే కాదు, తల్లుల్లో కూడా తీవ్ర పౌష్టికాహారలోపాలున్నాయని వివిధ అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. దేశం సాధిస్తున్న వృద్ధి రేటుతో పోలిస్తే, భారతదేశం సాధించాల్సిన దానిలో కేవలం సగం మేరకే పౌష్టికాహార రంగంలో సాధించింది. దేశంలోని మొత్తం మహిళల్లో మూడోవంతు తక్కువ బరువుతో ఉన్నారు. సూక్ష్మ పోషకాల లోపాలుచాలాతీవ్రంగా ఉన్నాయి. దేశంలోని పిల్లల్లో 80శాతం, మహిళల్లో 56 శాతం రక్త హీనతతో బాధపడుతున్నారు. పోషకాహార రంగంలో కూడా తీవ్రస్థాయిలో సామాజిక, ఆర్థిక అంతరాలున్నాయి. సామాజిక, ఆర్థిక అసమానతలు, పౌష్టికాహార లోపంకేవలం ఆరోగ్య పరమైన సమస్య మాత్రమేకాదు. వ్యవస్థలో ఉన్న లోపాలకు, ఆరోగ్యపరమైన లోపాలకు మధ్య స్పష్టమైన సంబంధం ఉందని వివిధ పరిశోధనలు తెలుపుతున్నాయి ఇతర అన్నిరంగాల్లో మాదిరిగానే పౌష్టికాహార లోపాల్లోను అణగారిన వర్గాల ప్రజలు తీవ్ర స్థాయిలో వెనుకబడి ఉన్నారు. దేశంలో ఉన్న ఇతర కులాల పిల్లలతో పోలిస్తే షెడ్యూల్డ్ కులాలు, తెగల పిల్లల్లో తక్కువ బరువున్న పిల్లులు 14 నుంచి 20శాతం వరకూ అధికంగా ఉన్నారు. అదే విధంగా పౌష్టికాహార లోపాలను తగ్గించడం కూడా ఈవర్గాలప్రజల్లో



మందకొడిగా సాగుతోంది, తక్కువ విద్యాస్థాయి ఉన్న తల్లులున్న కుటుంబాల్లోని పిల్లల్లో పౌష్టికాహార లోపాలు మరింత ఎక్కువగా ఉన్నాయి. బాలికల్లో పౌష్టికాహార లోపాలు ఎక్కువగా ఉన్నాయి. ఇది వారిపట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది. మనదేశంలో ఉన్నపరిస్థితికి భిన్నంగా చైనా, వియత్నాం, సెనగల్, థాయ్‌లాండ్, బ్రెజిల్, రష్యా, బ్రిటన్ లాంటి దేశాలు 2023 నాటికి పోషకాహార విషయంలో ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలు సాధించే దిశగా ఉన్నాయి. అయితే భారత్ మాత్రం ప్రస్తుతం సాధిస్తున్న ప్రగతితో పౌష్టికాహార రంగంలో సహస్రాబ్ది లక్ష్యాన్ని సాధించాలంటే 2040వరకూ ఆగాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు. పౌష్టికాహార లోపాలవల్ల ఏర్పడే భౌతిక, ఆర్థిక, విజ్ఞానపరమైన నష్టం దేశస్థూల దేశీయోత్పత్తిలో మూడు శాతం ఉంటుందని అంచనా. పౌష్టికాహార లోపాలను సరిదిద్దడానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయి. సమీకృత బాలల అభివృద్ధి సేవల పథకం (ఐ.సి.డి.ఎస్), మధ్యాహ్న భోజన పథకం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్(ఎన్.ఆర్.హెచ్.ఎం), గర్భిణులు, బాలల ఆరోగ్య కార్యక్రమం మొదలైనవి. అలాగే రాష్ట్రప్రభుత్వాలు చౌక బియ్యం పథకం లాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. సమీకృత బాలల అభివృద్ధి సేవలపథకాన్ని 1975లో ప్రారంభించారు. ఈపథకం ముఖ్యఉద్దేశాలు ఆరేళ్లలోపు బాలల సమగ్ర అభివృద్ధి సాధించడం, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారాన్ని, ఆరోగ్య విద్యను అందించడం. ఇది 33 ప్రాజెక్టులు, 4,891 అంగన్‌వాడీ కేంద్రాలలో మొదలైంది. ఇప్పటివరకు 7,076 ప్రాజెక్టులను ఆమోదించారు. 19లక్షల అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచారు. ఈ పథకం కింద లబ్ధి పొందుతున్న వారి సంఖ్య 959.22 లక్షలు. ప్రజల పౌష్టికాహార స్థాయిని పెంచే విషయంలో వ్యవసాయ అభివృద్ధి కీలమైంది. ఎందుకంటే ఇప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం పాత్ర ప్రధానమైంది. దేశంలోని మొత్తం శ్రమశక్తి 52 నుంచి 58 శాతం వ్యవసాయ రంగంలోనే ఉన్నారు. ప్రజలు పౌష్టికాహార భద్రతకు, వ్యవసాయ అభివృద్ధి వ్యూహాలకు మధ్య సమన్వయాన్ని సాధించాలి. ఆహార పంటల సాగుకు అవసరమైన ప్రోత్సహకాలను ఇవ్వాలి. పోషక విలువలున్న పంటల సాగుకు ప్రోత్సాహకాలు, పెట్టుబడులను సమకూర్చాలి. ఆహార ద్రవ్యోల్బణంకూడా పౌష్టికాహార లోపాలకు కారణమవుతోంది. దేశంలోని 30 శాతం కుటుంబాలకు పెరుగుతున్న ధరలవల్ల ఆహార వినిమయాన్ని తగ్గించుకోవాల్సి వచ్చింది. దేశంలోని 29 శాతంపిల్లలు రోజంతా ఆహారం లేకుండా ఉంటున్నారని 'సేవ్ ది చిల్డ్రన్ ఇంటర్నేషనల్ అనే స్వచ్ఛంద సంస్థ జరిపిన సర్వేలో వెల్లడైంది. ప్రజల ఆహారభద్రతను రక్షించడంలో ఆహారద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం కీలకం. పౌష్టికాహారలోపం కేవలం ఆరోగ్యపరమైన సమస్యమాత్రమే కాదు. వ్యక్తి, కుటుంబం, సమాజంపై ఇది విస్తృత దుష్ప్రభావాన్ని చూపుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. ఈలోపాలు ఆర్థికాభివృద్ధిని దెబ్బతీస్తాయి. పేదరికాన్ని పెంచుతాయి. పేదరికం, పౌష్టికాహార లోపాలు అనేవి విషవలయాలుగా మారతాయి. పౌష్టికాహార సమస్య సంక్లిష్టమైంది. బహుముఖమైంది. కేవలం ఒకే రంగంపైనే దృష్టి కేంద్రీకరించడం లేదా ఒకే రకమైన కార్యక్రమాన్ని అమలు చేయడం వల్ల ఈ సమస్యను ఎదుర్కోలేం. అనేక అంశాలు ఈ సమస్యపై ప్రభావాన్ని చూపుతాయి. ఇందులో ముఖ్యమైనవి కుటుంబ స్థాయిలో ఆహార భద్రత, నిరక్షరాస్యత ముఖ్యంగా మహిళల్లో నిరక్షరాస్యత, ఆరోగ్యసేవలు చాలినంతగా, సరిగా అందుబాటులో లేకపోవడం, సురక్షిత మంచినీరు, పారిశుద్ధ్యసేవలు, పర్యావరణ పరిస్థితులు, కొనుగోలు శక్తి అందుబాటులో లేకపోవడం. అందువల్ల సంబంధిత రంగాలన్నింటినీ కలుపుకుని పౌష్టికాహార సవాళ్లను ఎదుర్కొనే వ్యూహాన్ని రూపొందించాలి. ప్రస్తుతం గ్రామ స్థాయిలో అంగన్వాడి సెంటర్ల ద్వారా బాలింతలకు, గర్భిణి మహిళలకు బాలమృతం లాంటి పొడి, పప్పులు, కోడిగుడ్లు, ప్రతిరోజు అందజేస్తూ వున్నారు. అంగన్వాడి పిల్లలకు రోజు గుడ్డు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారానికి మూడు గుడ్లు, పప్పులు, ఆకు కూరలు, కూరగాయలతో తయారు చేసిన వేడి ఆహారాన్ని పెడుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో అరటి పండు, గుడ్డు, రాగి లడ్డు, బిస్కెట్లు లాంటివి ఇస్తూ పిల్లలకు బలవర్ధక ఆహారం పెడుతూ వున్నారు. ముఖ్యంగా ఆదివాసీ మహిళలు, ఆదివాసి ప్రజలు ఆరోగ్యం పట్లనిర్లక్ష్యం వహిస్తూ పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. విటమిను లోపం ప్రధానంగా వుంది. దేశవ్యాప్తంగా ప్రతిఒక్కరికి ఆరోగ్యపరీక్షలు నిర్వహించి గోలీలు, మాత్రలు అందించాలి. ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ నమోదు చేయాలి. ప్రజల్లో పౌష్టికాహారం పట్ల విస్తృత ప్రచారం చేయాలి. ●

# ప్రజలకు స్వేచ్ఛ, స్వచ్ఛత రెండూ అవసరమే!

డి.జె.మోహన్‌రావు

బ్రిటిష్ నాటి పరిపాలనలో మన భారతీయులకు స్వేచ్ఛ లేదనే ప్రాథమిక కారణంతో ఎందరో మహనీయులు వారి జీవితాలను పణంగా పెట్టి మరణాలను కూడా లెక్క చేయక తెల్లవాడికబంధ హస్తాల నుండి దేశాన్ని విడిపించి మన చేతులలో పెట్టారు. ఆ తరువాత మన రాజ్యాంగాన్ని మనమే రాసుకుని మనకి మనమే సమర్పించుకున్నాం. అందులో కీలకమైన ప్రాథమిక హక్కులలో మొట్టమొదటిది భావ ప్రకటనా స్వేచ్ఛ. నిన్నటి సుప్రీంకోర్టు తీర్పు ఇదే విషయాన్ని నొక్కి చెప్పింది. ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం భావ వ్యక్తీకరణ అనేది ప్రతి భారతీయుని హక్కు. అలాగే తమిళనాడులోని తూత్తుకుడిలోని వేదాంత గ్రూపు సంస్థ స్టెరిలైట్ కాపర్ ఫ్యాక్టరీ మూసివేత సరైనదేనంటూ గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ, స్వచ్ఛమైన నీరు తాగడం, కాలుష్యం లేని గాలిని పీల్చడం, అనారోగ్యం వ్యాధులు లేని జీవితం గడపడం పౌరులహక్కు అని తీర్పు ఇచ్చారు. రాబడి ఉపాధి పెరిగినా కూడా స్వచ్ఛమైన గాలి, నీరు లేకపోతే ఏం ప్రయోజనం అని తెలపడం చాలా మంచి విషయం. ఈ రెండు తీర్పులు దేశ పౌరులకు ఉండే హక్కులను తెలియచేస్తున్నాయి. మన రాజ్యాంగం ఔన్నత్యం, గొప్పతనం ఎలాంటిదో స్పష్టంగా తెలుసుకోవచ్చు. పరిశ్రమలు ప్రజలకు ఉపాధి కల్పించడం దేశానికి అవసరం. కానీ అదే సందర్భంలో ఈ పరిశ్రమలు ప్రజలకు ఎటువంటిఅనారోగ్య సమస్యలు కలిగించకూడదనేది కాదనలేని నిజం. గాలి, కాలుష్యం వలన ఎన్నోఅనారోగ్యాలు కలుగుతున్నాయి. వాయు కాలుష్యం వల్ల మనుషులకు, జంతువులకు వ్యాధులు వస్తాయి. ఇది భూమిపై, నీటిలోని సున్నితమైన పర్యావరణ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులకు కారణమవుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక నివేదిక ప్రకారం ఆరుబయట గాలి, కాలుష్యం అనేది తక్కువ. మధ్యస్థ, అధిక ఆదాయ దేశాలలో ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేసే ప్రధాన పర్యావరణ ఆరోగ్య సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం 2019లో బయటి వాయు కాలుష్యం, సంబంధిత అకాలమరణాలలో 37శాతం, గుండె జబ్బులు, స్ట్రోక్ కారణంగా సంభవించాయి. 18 శాతం, 23శాతం మరణాలు వరుసగా క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, తీవ్రమైన లోయర్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ల కారణంగా సంభవించాయి. 11 శాతం మరణాలు శ్వాసకోశంలో కేన్సర్ కారణంగా సంభవించాయి. ప్రతి సంవత్సరం, వాయుకాలుష్యానికి గురికావడంవల్ల ఏడుమిలియన్ల మంది అకాల మరణాలతో మరణిస్తున్నారు. కాలుష్య కారకాలలో పర్టిక్యులేట్ మ్యాటర్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, ఓజోన్ మొదలైనవి ముఖ్య కారకాలుగా ఉన్నాయి. భారతదేశంలోని కోట్లాది మంది ప్రజలు నిరంతరం విషపూరితమైన గాలికి గురవుతున్నారు. పట్టణ పరిసరాల్లోని నీటి వనరులు విపరీతంగా కలుషితమవుతున్నాయి. నీటి కాలుష్యానికి ప్రధాన కారణాలలో ఒకటి పరిశ్రమలు విడుదల చేసే విష రసాయనాలు. శుద్ధిచేయని లేదా పారిశ్రామిక వ్యర్థాలను నీటి వనరు లలోకి విడుదల చేయడం వల్ల ఉపరితల, భూగర్భజలాల కలుషితానికి దారితీస్తుంది. ప్రమాదకరమైన వ్యాధులు వచ్చేపరిశ్రమలు అవసరం లేదు. అలాగే శుద్ధి చేయకుండా నదులలోనికి, భూగర్భంలోనికి వ్యర్థాలను విడిచిపెట్టే పరిశ్రమలను నిషేధించాలి. ●

# సమానత్వ ఆర్థిక వ్యవస్థకు సారధ్యం వహిస్తున్న మహిళలు



ధ్రువరఖ శ్రీరామ్

గత దశాబ్దకాలంలో మహిళల, కార్మిక శక్తి భాగస్వామ్య రేటు (డబ్ల్యు ఎల్ఎఫ్‌పిఆర్)ను పెంచడంలో భారతదేశం గణనీయమైన పురోగతిని సాధించింది. శ్రామిక శక్తిలో మహిళల, ముఖ్యంగా యువతుల భాగస్వామ్యాన్ని పెంచే పరివర్తన సామర్థ్యం అపారమైంది. ఇది ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడమే కాకుండా సామాజికమార్పును ప్రేరేపిస్తుందని హామీ ఇస్తుంది. ఆసక్తికరంగా, గతదశాబ్దంలో డబ్ల్యూఎల్ఎఫ్‌పి పెరుగుదల గత శతాబ్దంలో గమనించిన పెరుగుదల కంటే చాలాముఖ్యమైనది కావచ్చు. ఇదివిస్తృత సామాజిక, ఆర్థిక మార్పులు, విధాన జోక్యాలు, మహిళల పనికి సంబంధించిన సామాజిక నిబంధనలలో మార్పులను ప్రతిబింబిస్తుంది. శ్రామికశక్తిలో లింగ సమతుల్యతను ప్రోత్సహించడంలో గణనీయమైన పురోగతిని ప్రతిబింబిస్తూ, మహిళల ఉపాధిని పెంచడానికి భారతదేశం అనేక కార్యక్రమాలు విధానాలను అమలు చేసింది. ఇందులో మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యమివ్వడం, చిన్న వ్యాపారాలను ప్రారంభించడానికి పూచీకత్తు అవసరం లేని రుణాలు అందించడం వంటి ప్రధాన మంత్రి ముద్ర యోజనకు సంబంధించిన కీలక చొరవలు ఉన్నాయి. ఇంకా బేటీ బచావో, బేటీ పడావో ప్రచారాలు బాలికల విద్యాస్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించాయి. ఇవి వారి భవిష్యత్తు ఉపాధిఅవకాశాలను ప్రత్యక్షంగా ప్రభావితం చేసింది. పనిప్రాంత భద్రత, వైవిధ్యాన్ని నిర్ధారించడానికి కార్పొరేట్ విధానాలతో కలిపి, ఈ ప్రయత్నాలు కార్మిక మార్కెట్లో మహిళలకు అడ్డంకులను తొలగించడానికి సమగ్ర కోణాన్ని ఆవిష్కరించాయి. పీరియాడిక్ లేబర్‌ఫోర్స్ సర్వే (పిఎల్ఎఫ్ఎస్) ప్రకారం 2017-18లో 22 శాతంగా ఉన్న మహిళా శ్రామికశక్తి భాగస్వామ్యం 13.9శాతం పెరిగి 2022-23లో 35.9శాతానికి చేరింది. ఈ ఆశాజనక ధోరణి ఉన్నతమైన రాజకీయ, అధికార (పబ్లిక్), కార్పొరేట్ (ప్రైవేట్) ఇంకా యువ మహిళల సంకల్పానికి నిదర్శనం. ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభా, ఇక్కడ భారత దేశంలో, ఆర్థిక అవకాశాల కోసం సన్నద్ధమవుతున్నందున ఈ ప్రభుత్వ, ప్రైవేట్ యువజన పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, అత్యున్నత స్థాయిలో విధానాలను తెలియచేయడానికి యువతులను సమాన భాగస్వాములుగా చేర్చడం చాలా ముఖ్యం. డబ్ల్యుఎల్ఎఫ్ పిఆర్‌ను మెరుగుపరిచిన నేపథ్యంలో ప్రభుత్వం, పౌరసమాజం, పారిశ్రామిక సంఘాలు, బహుళపక్ష సంస్థలనుండి ప్రాతినిధ్యంతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏకతాటిపైకి తీసుకురావడానికి ఎంఒఎల్ఇ చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయం. ఈటాస్క్ ఫోర్స్ చర్చల నుండి వచ్చిన కీలక పరిణామం 'మహిళలకు సమానత్వం' సాధికారతను నిర్ధారించడం' అనే శీర్షికతో యజమానులకు సలహాగా సంకలనం చేయబడింది. ఇది భాగస్వాములమధ్య సహకార విధానం శక్తినిబలపరుస్తుంది. శ్రామిక శక్తిలో మహిళల అవసరాలకు అనుగుణంగా అనుకూలమైన పని వాతావరణాలు, సమాన వేతన పద్ధతులు, ఆరోగ్యభద్రతా ప్రమాణాలను కల్పించడం గురించిన ప్రాముఖ్యతను ఇది వివరిస్తుంది. సౌకర్యవంతమైన పని గంటలు, శిశుసంరక్షణ సౌకర్యాలు వంటి చర్యలను సిఫారసు చేయడం ద్వారా కార్మిక మార్కెట్‌లో మహిళల భాగస్వామ్యాన్ని పరిమితం చేసే కొన్నిప్రాథమిక అడ్డంకులను పరిష్కరించాలని సలహా లక్ష్యంగా పెట్టుకుంది. నిర్మాణ కార్మికులు, వలస కార్మికులు, సూక్ష్మ, మధ్యస్థ, చిన్న సంస్థలలో పనిచేస్తున్న మహిళలకు లింగతటస్థ శిశుసంరక్షణ కేంద్రాలు, మహిళల వర్కింగ్ హబ్‌ల కోసం నిబంధనలకు సమాన ప్రాముఖ్యత ఇచ్చారు. చలనశీలత, పిల్లలను కనడం పట్ల సామాజిక అవరోధాలు యువతులు శ్రామిక శక్తిలోకి ప్రవేశించకుండా, తిరిగి ప్రవేశించకుండా నిరోధించే రెండు ముఖ్యమైన అంశాలు. అడ్వైజరీలో పేర్కొన్న విధంగా అనుబంధ శిశుసంరక్షణ కేంద్రాలు, సీనియర్ కేర్ సౌకర్యాలతో కూడిన మహిళా వర్కింగ్ హబ్‌లు, హాస్టళ్ల విజన్‌ను నెరవేర్చడానికి, ప్రభుత్వం ప్రైవేట్‌రంగం మధ్య సమష్టి ప్రయత్నాలు కీలకం. భద్రత, రక్షణ, ఆరోగ్య సంరక్షణ వంటి సదుపాయాలతో నాణ్యమైన మౌలిక సదుపాయాలను కల్పించడం, యువతులను మార్పు, ఎంపికల ఏజెంట్లుగా పెంపొందించడం, వారిలో సొంత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాలను బలోపేతం చేయడం ఇందులో ఉంటుంది. పౌర సమాజం, బహుళపక్ష సంస్థల మద్దతు, ఈకేంద్రాలను యువతులు ఆర్థిక సాధికారతవైపు తమఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు ఒకప్రదేశంగా పరిగణించేలా సమూహాలు, కుటుంబాలలో ప్రవర్తనా మార్పును తెస్తుంది. కొవిడ్-19మనం పనిప్రదేశాలను చూసే విధానాన్ని మార్చడం, ఎక్కువ ఉద్యోగాలు హైబ్రిడ్, రిమోట్‌కు మారుతున్నందున, సాంప్రదాయ పనిప్రాంతం సూక్ష్మాంశాలను తొలగించడంలో సాంకేతిక గేమ్ ఛేంజర్ కాగలదు. లింగ బేధం లేకుండా అందరికీ టెలీవర్కింగ్ సౌకర్యాలతో సహా సౌకర్యవంతమైన అవకాశాలను కల్పించడానికి అడ్వైజరీలో ప్రాముఖ్యం ఇచ్చారు. సంరక్షణ ఇవ్వడం అనేది సమిష్టి బాధ్యతగా ఉండాలని, సంరక్షణ బాధ్యత సమానంగా లేకపోవడం వల్ల మహిళలు ఉపాధి నుండి వైదొలగరాదనే వాస్తవాన్ని పునరుద్ఘాటించడానికి అడ్వైజరీలో లింగభేదం లేకుండా అందరికీ సమాన సౌకర్యాలకల్పన అవసరాన్ని నొక్కిచెప్పారు. ఈ పరిణామాలు మహిళల ఆర్థిక సాధికారత దిశగా ప్రగతిశీలమైన సవాలుతోకూడిన మార్గాన్ని సూచిస్తున్నాయి. ఈ ప్రయోజనాలను కొనసాగించడానికి పెంచడానికి నిరంతర విధానదృష్టి, సామాజిక మార్పుఅవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి. భారతదేశం జనాభా సామాజిక సమతుల్యలత అంచున ఉన్నందున దాని మహిళా శ్రామికశక్తి సామర్థ్యాన్ని తెరవడం సామాజికన్యాయం వ్యూహాత్మక ఆర్థిక అవశ్యకత. ఎంఒఎల్ఇ అడ్వైజరీ, సమాజంలోని అన్నిరంగాల నుండి సమిష్టి ప్రయత్నాలతోపాటు చర్యకోసం బ్లూప్రింట్‌ను అందిస్తుంది. ముందున్న ప్రయాణం సవాలుతో కూడుకున్నది. కానీ ప్రతిఫలాలు, ఆర్థిక స్థితిస్థాపకత, సామాజిక శ్రేయస్సు, మానవ సామర్థ్యాల నెరవేర్పు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రయత్నం ప్రపంచ వేదికపై భారతదేశం అధిరోహణకు అవసరం మాత్రమే కాదు, అనివార్యం కూడా. ఈ సిఫార్సులను స్వీకరించడం ద్వారా డబ్ల్యు ఎల్ఎఫ్‌పిఆర్‌ను పెంచడానికి నిరంతర ప్రయత్నాలకు కట్టుబడి ఉండటం ద్వారా భారతదేశం సమ్మిళిత సామాజిక, ఆర్థిక సమానత్వం వైపు ఒక మార్గాన్ని రూపొందించగలదు. తన పౌరు లందరికీ ఉజ్వల భవిష్యత్తును నిర్దేశించగలదు. నిజానికి ఆర్థికాభివృద్ధికి నాయకత్వం వహించే 'హీరోలు' సమర్థులైన మహిళలలే. ●

(రచయిత: యునిసెఫ్ ఇండియాలో యువా చీఫ్)

# రష్యా అణుదాడికి చెక్ పెట్టడంలో
# అమెరికాకు భారత్, చైనా సాయం!

**వాషింగ్టన్, మార్చి 10:** రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమైన 2022లో అణుదాడి నివారణకు భారత్, చైనా సాయం చేశాయి. ఈ విషయాన్ని అమెరికా వార్తా సంస్థ కథనంలో పేర్కొంది. అణుదాడినికి పాల్పడితే ఎలా ఎదుర్కోవాలనే అంశంపై అమెరికా 2022లోనే పూర్తిస్థాయి కసరత్తు చేసింది. ఈ క్రమంలో భారత్, చైనా అధినేతల ప్రకటనలు కూడా అణుసంక్షోభ నివారణకు సాయపడ్డాయి. ఈ విషయాన్ని బైడెన్ కార్యవర్గానికి చెందిన ఇద్దరు అధికారులు ఓ ఆంగ్ల వార్తా సంస్థకు వెల్లడించారు. వాస్తవానికి మాస్కో టాక్టికల్ అణుబాంబును ప్రయోగించే అవకాశాలున్నాయని వాషింగ్టన్ బలంగా విశ్వసించింది. ఈ విషయాన్ని జిమ్‌స్కాటో అనే జర్నలిస్టు తన పుస్తకం 'ది రిటర్న్ ఆఫ్ గ్రేట్ పవర్'లో ప్రస్తావించారు. ముఖ్యంగా కొన్ని అంచనాలు.. సమాచారం విశ్లేషించిన తర్వాత వాషింగ్టన్ ఈ నిర్ణయానికి వచ్చిందని పేర్కొన్నారు.

ఖేర్సాన్‌లో రష్యా ఎదురుదెబ్బలు తింటున్న వేళ అణుదాడి జరగవచ్చని వాషింగ్టన్ భావించింది. ఈ ప్రాంతాన్ని తమ భూభాగంలోనిదిగా అప్పటికే మాస్కో ప్రకటించడంతో పుతిన్ ఈ



దాడికి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వొచ్చనుకొన్నారు. ఆ సమయంలో తమ దాడికి అవసరమైన సాకు కూడా దానికి దొరికినట్లు భావించారు. దీనికి తగ్గట్లే ఉక్రెయిన్ డర్టీబాంబ్ కోసం యత్నిస్తోందని క్రెమ్లిన్ వర్గాలు తరచూ ఆరోపణలు చేయడం మొదలుపెట్టాయి. మరోవైపు రష్యా భారీ అణ్వాయుధాలు తరలిస్తే.. అమెరికా తేలికగా పసిగట్టేస్తుంది. అదే చిన్నసైజు టాక్టికల్ అణుబాంబులు తరలిస్తే గుర్తించడం అత్యంత కష్టం. ఈ నేపథ్యంలో వాటిని మాస్కో వాడే అవకాశాలున్నాయని ఆందోళన చెందింది. దీంతో అమెరికా వర్గాలు నేరుగా తమ భయాలను రష్యాకు తెలియజేశాయి. అదే సమయంలో తన సహచర దేశాలతో కలిసి ఈ దాడిని నివారించేందుకు ప్లాన్ సిద్ధం చేసింది. దాడి చేస్తే ఎదుర్కోవాల్సిన పరిణామాలను రష్యాకు తెలియజేసింది.

రష్యా అణుదాడికి పాల్పడకుండా నచ్చజెప్పేందుకు భారత్, చైనా సాయాన్ని అమెరికా కోరింది. ఓ పక్క నేరుగా మాస్కోను హెచ్చరిస్తూనే.. మరోవైపు ఇతర దేశాలతో కూడా దానికి చెప్పించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన ప్రకటనలు కొంత మేరకు సంక్షోభ భయాలు సర్దుమణిగేందుకు దోహదపడ్డాయి. ఆ తర్వాత యుద్ధం ప్రతిష్టంభన దశకు చేరడంతో అణుదాడి ఆందోళనలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ విషయాలను మొత్తం ఇద్దరు అమెరికా అధికారులు వెల్లడించినట్లు సిఎన్ఎన్ వార్తా సంస్థ కథనంలో పేర్కొంది.



## హర్యానాలో బిజెపికి షాక్
### పార్టీకి రాజీనామా, వెంటనే కాంగ్రెస్‌లో చేరిన ఎంపి

**ఛండీఘర్, మార్చి 10:** లోక్‌సభ ఎన్నికలముందు బిజెపికి బిగ్‌షాక్ తగిలింది. ఆ పార్టీ ఎంపి బ్రిజేందర్‌సింగ్ ఆదివారం బిజెపికి రాజీనామా ప్రకటించారు. రాజీనామా ప్రకటించిన కొన్ని గంటలకే ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. హర్యానా రాజకీయ దిగ్గజం కేంద్రమాజీ మంత్రి చౌదరి బీరేంద్రసింగ్ తనయుడే ఈ బ్రిజేందర్‌సింగ్. హర్యానాలోని హిస్సార్‌పార్లమెంటరీస్థానంనుంచి బ్రిజేందర్‌సింగ్‌ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ముందుగా తన రాజీనామాను ఎక్స్ ఖాతాద్వారా పోస్టుచేసారు. తర్వాత బ్రిజేందర్‌సింగ్ ఖర్గేతో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రాజకీయ సైద్ధాంతిక విభేదాలవల్లే తాను బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు మీడియాకు బ్రిజేందర్ తెలిపారు. రైతుల ఆందోళన, రెజ్లర్ల నిరసనలు ఇలా చాలాకారణాలు ఉన్నాయన్నారు. అలాగే కాంగ్రెస్ చేరిక సంతోషాన్ని ఇస్తోందన్నారు. గతంలో 42 ఏళ్లతోపాటు కాంగ్రెస్‌తో అనుబంధం కొనసాగించిన బీరేందర్‌సింగ్ 2014లో అమిత్‌షా సమక్షంలో బిజెపిలో చేరారు. ఇక ఆయన తనయుడైన బ్రిజేందర్ 1998లో సివిల్స్ తొమ్మిదవ ర్యాంకర్. ఐఎఎస్ అధికారిగా 21 ఏళ్లపాటు సొంతరాష్ట్రానికి సేవలు అందించిన బ్రిజేందర్ గత సార్వత్రిక ఎన్నికల సమయంలో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. హిసార్ ఎంపిగా పార్లమెంట్‌లో పలు కమిటీలకు సైతం బ్రిజేందర్ పనిచేసారు. జాట్ తెగకు చెందిన బ్రిజేందర్ కుటుంబానికి ముందుతరాల నుంచే హర్యానా రాజకీయాల్లో మంచి పలుకుబడి ఉంది. ఈసారి ఎన్నికల్లో ఆయనకు సీటు దక్కకపోవచ్చనే సంకేతాలు అందుతున్నాయి. ముందు గానే పసిగట్టిన బ్రిజేందర్ కాంగ్రెస్‌లో చేరి పోటీచేస్తారని నియోజకవర్గంలో బలంగా వినిపిస్తోంది.



## భద్రతా మండలిలో తక్షణమే సంస్కరణలు అవసరం: భారత్

**న్యూయార్క్, మార్చి 10:** ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో (యుఎన్ఎస్‌సి) తక్షణమే సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని భారత్ సూచించింది. లేదంటే సంస్థ విస్మరణకు గురవుతుందని హెచ్చరించింది. దాదాపు 25 యేళ్లుగా ఈ అంశంపై చర్చలు కొనసాగడంపై అసహనం వ్యక్తం చేసింది. 'మిలినియం సమ్మిట్ 2000'లోనే సంస్కరణలను ప్రతిపాదించారని ఓ సమావేశంలో ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ గుర్తు చేశారు. భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి) సంస్కరణల విషయంలో ముందుతరాలు ఇక ఏమాత్రం వేచిచూసే అవకాశం లేదని కాంబోజ్ స్పష్టం చేశారు. ఇంకా ఎంతకాలం ఓపిక పడతారని ప్రశ్నించారు. వెంటనే సంస్కరణల దిశగా నిర్మాణాత్మక చర్యలు తీసుకోవాలని కోరారు. ఆఫ్రికా వంటి చరిత్రాత్మకంగా అన్యాయానికి గురైన ప్రాంతాలకు ప్రాముఖ్యత కల్పించాలని హితవు పలికారు. తద్వారా తప్పులను సరిదిద్దాలని సూచించారు. భద్రతా మండలిని శాశ్వత సభ్యదేశాలకు మాత్రమే పరిమితం చేయడం వల్ల దాని కూర్పులో అసమానతలను మరింత పెంచుతుందని హెచ్చరించారు. భారత ప్రతిపాదనలకు బ్రెజిల్, జర్మనీ, జపాన్ మద్దతు పలికాయి. 193 సభ్యదేశాల వైవిధ్యత ప్రతిబింబించేలా సంస్థ కూర్పు ఉండాలని నొక్కి చెప్పాయి. సంస్కరణల పథంలో అర్హత కలిగిన గ్రూపులు, దేశాలను గుర్తించి వారి అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కాంబోజ్ సూచించారు.

## వివాదాలమధ్య చేరిక..హటాత్తుగా నిష్క్రమణం
### సిఇసితో విభేదాలే గోయల్ రాజీనామాకు కారణం?



**న్యూఢిల్లీ, మార్చి 10:** ఎన్నికల కమిషనర్‌గా రావడమే వివాదాలనడుమ వచ్చారు. హడావుడిగా చట్టాలను సవరించి మరీ ఎందుకు ఆయన్ను తీసుకురావాల్సి వచ్చిందని సుప్రీంలో ఏకంగా ఆయననియామకంపై పిల్‌ను వేసారు. సుప్రీంకోర్టుసైతం గోయల్ నియామకంపై అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఎన్నికల సంఘంలో హటాత్తుగా రాజీనామాచేసిన అరుణ్‌గోయల్ వ్యవహారం ఇపుడు ఆసక్తికరంగా మారింది. ఎన్నికల సంఘంలో కొన్ని ఫైళ్లపరంగా గోయల్‌కు సిఇసికి మధ్య భారీ స్థాయిలో అభిప్రాయభేదాలు వచ్చాయని అంటున్నారు. కానీ గోయల్ ఇవేమీ చెప్పకుండా అనారోగ్యంవెంటాడుతోందనిచెపుతూ వ్యక్తిగత కారణాలపై రాజీనామాచేసారు. 2027వరకూ ఆయనకు పదవీకాలం ఉన్నా హటాత్తుగా తన నిర్ణయాన్ని ప్రకటించడం వెనుక బలమైన కారణం ఉండాలని అందరూ ఊహించారు. అనుకున్నట్లుగానే ఆయనకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు పొసగడంలేదన్న వార్తలు గుప్పుమన్నాయి.

ఇప్పటికే ఒక కమిషనర్ పదవీకాలం పూర్తియి దిగిపోవడంతో ఖాళీగా ఉంది. ఇపుడు గోయల్ రాజీనామాతో కేవలం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఒక్కరు మాత్రమే కొనసాగుతున్నారు. గోయల్ నిష్క్రమణం చూస్తుంటే స్వేఛ్ఛాయుత నిష్పాక్షిక ఎన్నికలకు కేంద్రం సిద్ధంగా లేదని మరోపక్క కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలకు సాక్షాత్తూ ఇపుడు ప్రధాని జవాబుదారీ అవుతున్నారు. 1985 బ్యాచ్ పంజాబ్‌కేడర్ అధికారి అయిన గోయల్ స్వచ్ఛంద పదవీ విరమణచేసారు. 2022లో నియమితులయిన గోయల్ 2027 వరకూ కొనసాగాలి అయితే అంతకుముందే ఆయన విరమణ తీసుకున్నారు. గోయల్ నియామకాన్ని అప్పట్లో ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక పిల్ దాఖలుచేసింది. ఎన్నికల కమిషనర్లప్రక్రియ ఇపుడు అత్యంత వేగంగా జరుగుతుంది.

అందులోనూ నియామకాలకు సంబంధించిన చట్టాలను కూడాసవరించుకోవడంతో ఇపుడు ఎన్డీయేకు అనుకూలమైన బిజెపికి చెప్పుచేతల్లోని అదికారులను నియమించుకోవచ్చని ఎడిఆర్ ఆందోళన వ్యక్తంచేసింది. కేవలం చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌తో తలెత్తిన విభేదాలే అరుణ్‌గోయల్ రాజీనామాకు దారితీసాయని ఎన్నికల సంఘం వర్గాల్లో గుసగుసలు తారస్థాయిలో బయలుదేరాయి.

## ఇసుక కుంభకోణంలో లాలూ సన్నిహితుడి అరెస్టు





**పాట్నా, మార్చి 10:** బీహార్‌లో ఇసుక అక్రమ మైనింగ్‌కు సంబంధించినమనీలాండరింగ్ వ్యవహారంలో ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ సన్నిహితుడు పార్టీనేత సుభాష్ యాదవ్‌ను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టుచేసారు. బ్రాడ్సన్స్ కమోడిటీస్‌ప్రైవేట్ లిమిటెడ్‌కు సుభాష్ యాదవ్‌డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చలానాలను ఉపయోగించకుండా ఇసుక అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారంటూ కంపెనీతో సహా ఆతడిపై 20కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. కంపెనీ చేపట్టిన ఇసుక తవ్వకాలు పర్యావరణ నిబంధనలకు విరుద్ధమని అందులో వెల్లడించింది. సిండికేట్‌లతో ఈ దందాను నడిపిస్తున్నారని, దీనిలో సుభాష్ కీలక సూత్రధారి అని ఆరోపణలున్నాయి. వీటి ఆధారంగా పాట్నా సమీపంలోని ధన్‌పూర్‌లో ఉన్న సుభాశ్‌నివాసం సహా ఆరుచోట్ల ఈడీ సోదాలునిర్వహించింది. 14 గంటలపాటు జరిపిన సోదాల్లో రూ.2 కోట్లకు పైగా డబ్బుతోపాటు కీలకపత్రాలను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. నిందితుడైన సుభాశ్‌ను అరెస్టుచేసారు. ఇసుక అక్రమ విక్రయాలద్వారా రూ.161 కోట్ల కుంభకోణం జరిగినట్లు విచారణలో అధికారులు తేల్చారు. ఈ వ్యవహారంలోనే ఇటీవలే శాసనమండలిసభునయలు రాధారచణ్ సాహ్, ఆతడికుమారుడిని అరెస్టుచేసారు.

## మిస్‌వరల్డ్‌గా చెక్‌రిపబ్లిక్ సుందరి



**ముంబయి:** మిస్‌వరల్డ్ 2024 కిరీటాన్ని చెక్‌రిపబ్లిక్ సుందరి క్రిస్టిని పిజ్‌కోవా గెలుచుకున్నారు. ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఫైనల్స్‌లో విజేతగా నిలిచిన క్రిస్టినా పోలండ్‌కు చెందిన ప్రస్తుత మిస్‌వరల్డ్ కరోలినా కిరీటం ధరింపచేసారు. రన్నరప్‌గా మిస్ లెబనాన్‌యాస్మినా జెటౌన్ ఎన్నికయ్యారు. భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ముంబై వాసి ఫెమినా మిస్ ఇండియా సినీ షెట్టి ఐదోస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. మిస్‌వరల్డ్‌పోటీలకు 28 ఏళ్లతర్వాత భారత్ ఆతిథ్యమిచ్చింది. తొలిమూడు స్థానాల్లో యాస్మిన్ అజైటౌన్ (లెబనాన్) ట్రినిడాడ్ అండ్ టుబాగోకు చెందిన ఆచే అబ్రహాంస్, బోత్సా వానాకు చెందిన లీసాగో చోంబోలు నిలిచారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈపోటీల్లో రన్నరప్‌గా లెబనాన్ భామ అజైటౌన్‌నిలిచింది. భారత్‌కు ఈపోటీల్లోను నిరాశేమిగిలింది. దేశానికి ప్రాతినిద్యం వహిస్తున్న కన్నడ భామ సినీశెట్టి టాప్ 8స్థానంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. చివరివరకూ ఆమె గట్టిపోటీనే ఇచ్చినా అజైటౌన్‌కు టాప్ నాలుగుస్థానంలో చోటు దక్కడంతో సినిశెట్టిఐదోస్థానానికి వెళ్లిపోయింది. మొత్తం 112 దేశాలనుంచి సుందరీమణులు ఈపోటీల్లో పాల్గొన్నారు. ఫైనల్స్ పోటీలకు ముఖ్య అతిథిగా నీతా అంబాని విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమెకు మిస్‌వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్‌వుమన్ జూలియా మోర్లీమిస్‌వరల్డ్ మ్యూమనిటేరియన్ అవార్డును ప్రధానంచేసారు.







## నుస్రత్ జహాన్ ఔట్.. మహువాకు మళ్లీ ఛాన్స్..!

**కోల్‌కత్తా, మార్చి 10:** కాంగ్రెస్‌తో ఎలాంటి పొత్తులులేవని ప్రకటిస్తూనే బెంగాల్‌లోని తృణమూల్‌కాంగ్రెస్ మొత్తం 42 స్థానాలకు అభ్యర్థులనుప్రకటించింది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బహిరంగసభ వేదికగా అందరి పేర్లనుప్రకటించారు. ప్రస్తుతం సందేశ్‌ఖాళితో దేశవ్యాప్తంగా ఈప్రాంత ఘర్షణలు మారుమోగుతున్న సంగతి తెలిసిందే. ప్రధానిమోడీ దగ్గర్నుండి బిజెపినేతలందరికీ సందేశ్‌ఖాళీ విమర్శనాస్త్రంగా దొరికింది. అయితే అభ్యర్థుల ప్రకటనలో మమతా బెనర్జీ అనుసరించిన వ్యూహం ఏమిటన్నది మాత్రం ఎవ్వరికీ అంతుబట్టడం లేదు. సందేశ్‌ఖాళీ పరిధిలోని నియోజకవర్గం బసీర్‌హట్ లోక్‌సభ స్థానంలో కొనసాగుతున్న సిట్టింగ్ ఎంపి నుస్రత్‌జహాన్‌ను మమతా పక్కనపెట్టారు.

అదే సమయంలో పార్లమెంటు బహిష్కరణకు గురయిన ఎంపి మహువా మొయిత్రాకు మాత్రం స్థానం కల్పించారు. నుస్రత్ జహాన్ స్థానంలో హారోవా స్థానంనుంచి ప్రాతినిద్యం వహిస్తున్న నూరుల్ ఇస్లామ్‌ను పోటీకి దించారు. అలాగే శతృఘ్నసిన్హాను అసంసోల్‌నుంచి, కీర్తి అజాద్‌ను దుర్గాపూర్‌నుంచి మాజీ స్టార్‌క్రికెటర్ యూసుఫ్ పఠాన్‌ను బహరంపూర్‌స్థానంనుంచి పోటీచేసేందుకు టిఎంసి అభ్యర్థులుగా మమతా బెనర్జీ ప్రకటించారు.


## ఇజ్రాయెల్‌నే నష్టపరుస్తోన్న నెతన్యాహు వైఖరి
### అమెరికా అధ్యక్షుడు బైడెన్





**విల్మింగ్టన్, మార్చి 10:** హమాస్‌పై పోరు విషయంలో ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు అనుసరిస్తున్న తీరుపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. బెంజమిన్ వైఖరి ఆయన సొంత దేశాన్నే గాయపరుస్తోందని శనివారం వ్యాఖ్యానించారు. గాజాలో పౌరుల మరణాల విషయంలో ఇజ్రాయెల్ నిబంధనలకు కట్టుబడటం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఇది చాలా పెద్దపొరపాటని పేర్కొన్నారు. దాదాపు 1.3 మిలియన్ల మంది పాలస్తీనీయులు ఆశ్రయం పొందుతున్న రఫా ప్రాంతాన్నీ ఇజ్రాయెల్ ఆక్రమించే అవకాశం ఉందన్న వార్తలపై బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. నెతన్యాహు అనుసరిస్తున్న కఠిన వైఖరికి దాన్ని హద్దుగా భావిస్తున్నామని తెలిపారు. అది మీరితే చర్యలు ఉంటాయని పరోక్షంగా సంకేతాలిచ్చారు. అయితే.. ఇజ్రాయెల్ ఎంత హద్దు మీరినా ఆ దేశానికి అమెరికా మద్దతు కొనసాగుతుందని చెప్పడం గమనార్హం. ఆ దేశ రక్షణ, అక్కడి పౌరుల భద్రత చాలా కీలకమని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కొన్నిరకాల ఆయుధాలను అందించడం, ఐరన్ డోమ్ వ్యవస్థకు మద్దతివ్వటం వంటి విషయాల్లో రాజీ ఉండదని స్పష్టం చేశారు. తన అభిప్రాయాన్ని నేరుగా ఇజ్రాయెల్ వెళ్లి అక్కడి పార్లమెంట్‌కే తెలియజేయాలనుకుంటున్నానని బైడెన్ వెల్లడించారు. అయితే, ఆ పర్యటన ఎప్పుడు ఉంటుందనే విషయాన్ని మాత్రం స్పష్టంగా తెలియజేయలేదు రంజాన్ మాసం ప్రారంభానికి ముందే ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదురుతుందని బైడెన్ ఆశిస్తున్నారు.

## సముద్ర తాబేలు మాంసంతిని తొమ్మిది మందిమృతి
### 78 మందికి తీవ్ర అస్వస్థత



**జాంజిబార్(టాంజానియా), మార్చి 10:** ఆఫ్రికా దేశం టాంజానియా ద్వీపకల్పం జాంజిబార్‌దీవుల్లో విషాదం చోటుచేసుకుంది. సముద్ర తాబేలు మాంసం తిని తొమ్మిది మంది మృత్యువాత పడ్డారు. మరో 78 మంది ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. మరణించినవారిలో ఒక మహిళ, ఎనిమిది మంది చిన్నారులున్నారు. తాబేలు మాంసం తిన్నందువల్లే వారంతా ప్రాణాలు కోల్పోయినట్లు ల్యాబ్‌టెస్టుల్లో నిర్ధారణ అయింది. జాంజిబార్‌ప్రజలకు తాబేలు ఎంతో ఇష్టమైన ఆహారం. 2021లోనూ ఇక్కడ తాబేలు మాంసం తిని ఏడుగురు కన్నుమూసారు. తాజాగా మరోసారి అలాంటి సంఘటనే జరిగినందున తాబేలు మాంసం తినవద్దంటూ ప్రజలను అధికారులు హెచ్చరిస్తున్నారు. ల్యాబ్‌పరీక్షల్లో అందరూ తాబేలు మాసం తిన్నట్లు ధృవీకరణ వచ్చింది. తూర్పు ఆఫ్రికా దేశం టాంజానియాలో జాంజిబార్ పాక్షిక స్వయంప్రతిపత్తి ప్రాంతంగా కొనసాగుతోంది. 2021 నవంబరులో కూడా ఏడుగురు వ్యక్తులు ఇలాగే సముద్ర తాబేలు మాంసం తిని చనిపోయారు. వారిలో మూడేళ్ల చిన్నారి కూడా ఉంది. పెంబా ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది.

## వచ్చే యేడాది చివరికల్లా సముద్రయాన్: కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు

**న్యూఢిల్లీ, మార్చి 10:** సముద్ర గర్భ అన్వేషణకోసం భారత్‌చేపడుతున్న తొలి మానవ సహిత డీప్ ఓషన్‌మిషన్ సముద్రయాన్ ప్రాజెక్టును వచ్చే ఏడాది చివరికల్లా చేపడతామని కేంద్ర భూవిజ్ఞాన శాస్త్రశాఖమంత్రి కిరణ్‌రిజిజు వెల్లడించారు. శాస్త్రవేత్తల బృందం సముద్ర మట్టంనుంచి ఆరువేల మీటర్ల లోతులోకివెళ్లి పరిశోధన చేస్తారని తెలిపారు. సముద్రయాన్‌కోసం మత్స్య అనే జలాంతర్గామిని సిద్ధంచేస్తున్నారు. దీనిద్వారా ముగ్గురు శాస్త్రవేత్తల బృందం సముద్ర జలాల్లో ఆరువేల మీటర్ల లోతులోకి ప్రయాణిస్తారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించినపనులు తుదిదశలో ఉన్నాయి. 2025 చివరికల్లా ఈప్రాజెక్టును పూర్తిచేస్తాని మంత్రి తెలిపారు. సముద్రజలాల్లోని వనరులు, జీవ వైవిద్యంపై అధ్యయనంకోసం 2021లో కేంద్ర ప్రభుత్వం సముద్రయాన్‌ప్రాజెక్టును ప్రకటించింది.

మత్స్య జలాంతర్గామిని చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎషన్ టెక్నాలజీలో తయారుచేస్తున్నారు. ఇందులో ఆదునిక సెన్సార్లు, టూల్స్ అన్నీ ఉంటాయి. 12 గంటలపాటు పనిచేస్తుంది. అత్యవసర సమయాల్లో దీని సామర్థ్యాన్ని 96 గంటలకు పెంచవచ్చని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. ఇప్పటివరకూ అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, జపాన్‌దేశాలు ఈప్రాజెక్టులను విజయవంతంగా చేపట్టాయి. సముద్రయాన్ విజయవంతంగా చేపట్టడం ద్వారా భారత్ ఆ దేశాల సరసనచేరనుంది.

## బెగూసరాయ్‌లో కేంద్రమంత్రికి నిరసనసెగ

**బెగూసరాయ్, మార్చి 10:** బిజెపి ఎంపీ కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు నిరసన సెగ తగిలింది. బీహార్‌లోని తన సొంత పార్లమెంటరీ నియోజకవర్గం అయిన బెగూ సరాయ్‌లో పార్టీ కార్యకర్తలనుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనాల్సి వచ్చింది. బచ్వాడాలో ఒక కార్యక్రమానికి వెళుతుండగా సొంతపార్టీ కార్యకర్తలే ఆయనకు వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ నల్లజెండాలనుప్రదర్శించారు.

గిరిరాజ్‌సింగ్ ఇటీవలే తన బెగూసరాయ్ నియోజకవర్గంలో చురుకుగా ప్రజల్లోకవస్తున్నారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలోప్రజలకు నిరంతరం చేరువయ్యే ప్రయత్నంచేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలోభాగంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించడంతోపాటు పలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఆదివారం బరౌని డెయిరీ ప్రారంభోత్సవం ముగించుకుని బచ్వాడలోని మరో కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా ఎన్‌హెచ్28 లోని రాణిగ్రామ సమీపంలో సొంతపార్టీ కార్యకర్తలే కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు నల్లచెండాలుచూపించారు. కాన్వాయ్‌ని చుట్టుముట్టిన వారు బిజెపి జెండాలతోపాటు నల్లజెండాలను పట్టుకుని ఆయన వెళ్లిపోవాలని డిమాండ్‌చేస్తూ నినాదాలుచేసారు. దీనితో కేంద్ర మంత్రి కాన్వాయ్ చాలాసేపు నిలిచిపోయింది.

సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నల్లజెండాలుచూపుతున్నవారిని చెదరగొట్టి సాధారణ స్థితికి తెచ్చారు. జిల్లాలో ఏర్పాటుచేసిన పెప్సీ ప్లాంట్‌లో బెగూసరాయ్ వాసులెవరికీ ఉపాధి కల్పించలేదని నిరసనకారులు చెపుతున్నారు. ఆయనకు డబ్బులిచ్చినవారికి మాత్రమే ఉపాధికల్పించారని ఆరోపించారు. అయితే తమ కార్యకర్తలు కేంద్ర మంత్రికి స్వాగతం పలికేందుకే వచ్చారని బిజెపి చెపుతోంది. నల్లజెండాలు ప్రదర్శించిన వారు సిపిఐ మద్దతుదారులని పేర్కొంది.

## ఇండొనేసియాలో భారీ వరదలు
### 21 మంది మృతి, 70వేల మంది నిరాశ్రయులు



**జకార్తా,. మార్చి 10:** ఇండోనేసియాలోని పశ్చిమ సుమత్రా ప్రాంతంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు జనజీవనాన్ని స్తంభింపచేసాయి. వరదలతోపాటు చాలా చోట్ల కొండచరియలు విరిగిపడుతుండటంతో దాదాపు 70వేల మందికి పైగా నిరాశ్రయులయ్యారు. 21 మంది ప్రాణాలు కోల్పోగా ఏడుగురు గల్లంతయ్యారు. ఈ సమాచారం దేశఅధికారులే వెల్లడించారు. గల్లంతయిన వారికోసం గాలింపుచర్యలు చేపట్టా మన్నారు.

పడాంగ్ సహా మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో 200 ఇళ్లు నేలమట్టం అయ్యాయి. పలుచోట్ల వంతెనలు, రోడ్లు దెబ్బతిన్నాయి. కొండచరియలు కూలడంతో చాలా మార్గాలు మూసుకుపోయాయి. మెరుపు వరదలతో సుతేరా ఉప జిల్లాలో 200 కుటుంబాలున్న గ్రామానికి ఇతరప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. వరదనీరు తగ్గినా కొండచరి యలు పడటంతో సహాయ కార్యక్రమాలు ముందుకు సాగలేదు. సుమారు 150 మంది సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొన్నారు. తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటుచేసారు.

ఆహారం ఔషధాలు, మంచినీరు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం పడాంగ్‌ప్రాంతం మొత్తం ఇంకా నీటిలోనే ఉంది. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసేప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇండోనేసియాలో వర్షాకాలం జనవరిలో మొదల వుతుంది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త


# కారుమూరి సేవా సమితి ద్వారా లక్ష ఆర్థికసాయం




అత్తిలి - మార్చి 10( ప్రభాత వార్త ):ప్రమాదవశాత్తూ మరణించిన చిన్నారి చిక్కా విజయలక్ష్మి(5) కుటుంబానికి అండగా నిలబడతామని రాష్ట్ర పౌరసరఫరాల , వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. ఇటీవల ప్రైవేటు స్థలానికి చెందిన గోడకూలి చిన్నారి దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ఇరగవరం మండలం పేకేరు గ్రామానికి చెందిన మృతురాలి తల్లి వేణి మంత్రి కారుమూరిని క్యాంపు కార్యాలయంలో కలవగా కారుమూరి సేవాసమితి నుంచి లక్ష ఆర్థికసాయం అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ ఘటనలో ఉన్న ఒక్క కుమార్తెను కోల్పోవడం చాలా బాధాకరమని ఆ కుటుంబానికి భరోసాగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కోశాధికారి కొమ్మోజు రామకృష్ణ, బాధిత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# కాటన్ పార్క్ నేడు ప్రారంభం

- నరసాపురం పిల్లలకు చక్కని ఆటవిడుపు
- కోటిన్నరతో పార్కు అభివృద్ధి
- నక్లెస్ రోడ్ లో పార్క్ ఓ ఆభరణం
- పార్కు నిర్మాణానికి కృషి చేసిన ముదునూరి









నరసాపురంమార్చి 10( ప్రభాత వార్త ): ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేలాగా నరసాపురం పట్టణంలోనూ నియోజకవర్గంలోనూ కొన్ని అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికపై పూర్తిచేసి ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు భావించారు. అనుకున్నదే తడవుగా నిధుల కోసం తడుముకోకుండా రికార్డ్ స్థాయిలో కొన్ని పనులను పూర్తి చేసి చూపించారు. గడచిన మూడు నెలల్లోనూ కోట్లాది రూపాయలతో పూర్తిచేసిన పనులను ఒకదాని వెంట ఒకటి ఆయన ప్రారంభిస్తున్నారు. ఒకరోజు పట్టణంలోనూ మర్నాడు గ్రామాల్లోనూ వరుస రిబ్బన్ కటింగ్ లు ఉంటున్నాయి. నరసాపురం కాటన్ పార్కును కూడా మున్సిపల్ చైర్మన్ వెంకటరమణ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు సహకారంతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. నరసాపురం ప్రాంత పిల్లలకు ఈ పార్కు నిజంగా ఓ ఆటవిడుపు. హైదరాబాదు విశాఖ విజయవాడ తదితర నగరాల నుండి ఇళ్లకు వచ్చే పిల్లలకు ఈ పార్కు మంచి టైం పాస్ ఇస్తుంది. ఇందులో ఆడుకునేందుకు రకరకాల వస్తువులను అమర్చారు. రెండు మూడు వందల మంది పిల్లలు ఒకేసారి ఆడుకోవచ్చు. పార్కు విశాలమైనది కావడంతో కాలువ పక్కన కావడం వల్ల ఆహ్లాదకరమైన పరిస్థితి నెలకొంది. బస్టాండ్ ఎదురుగా నిర్మించిన వంతెన కూడా పార్కుకు రావడానికి మంచి అవకాశం. సరదాగా సాయంత్రం వేళ రెండు మూడు గంటలసేపు పార్కులో కాలక్షేపం చేయవచ్చు. ఇందులోనే లైబ్రరీ కూడా నిర్మిస్తున్నారు. ఆ పని ప్రస్తుతం పునాదుల్లో ఉంది. అది కూడా పూర్తయితే పార్కు గ్రంథాలయం ఆలయం ఒకే ప్రాంగణంలోకి వస్తాయి. ఈ సీజన్లో గ్రంథాలయ భవనం పూర్తయ్యే అవకాశం లేదు. కాటన్ పార్క్ ను మాత్రం ఎంతో బాగా తీర్చిదిద్దారు. పార్కు ముఖ ద్వారంలో ఏర్పాటు చేసిన ఐ లవ్ నరసాపూర్ బోర్డు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సోమవారం సాయంత్రం ప్రసాద్ రాజు పార్కును ప్రారంభిస్తారు.



# దేవాదాయ శాఖలో జగనన్న హయాం స్వర్ణ యుగం

## - మంత్రి కొట్టు విప్లవాత్మక సంస్కరణలు



తాడేపల్లిగూడెం,మార్చి 10, ప్రభాతవార్త: రాష్ట్ర దేవదాయ శాఖ చరిత్రలో జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి సువర్ణ అక్షరాలతో లిఖించిన తగినదని పలువురు వక్తలు కొనియాడారు. అందులోను గడిచిన రెండేళ్ల లో దేవదాయ శాఖ కొత్త రూపును, రూపాంతరాన్ని సంతరించుకుందని బ్రహ్మరథం పట్టారు. చేపట్టిన ప్రగతి కార్యక్రమాలు, తీసుకొచ్చిన పాలన సంస్కరణలు, అర్చకులు, సిబ్బంది, అధికారుల సంక్షేమం వంటి కార్యక్రమాలు మైలురాళ్లుగా నిలిచిపోతాయని వారు ప్రశంసించారు. ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు తాడేపల్లిగూడెంలో జరిగిన ధర్మ ప్రచార మహోత్సవాలు ముగిసిన సందర్భంగా దేవాదాయ శాఖ ఉద్యోగులంతా కలిసి ఆదివారం తాడేపల్లిగూడెం శ్రీ బలుసులమ్మ అమ్మ వారి కళ్యాణ మండపంలో ఆత్మీయ సభ నిర్వహించారు. ఈ సభకు ధార్మిక పరిషత్ కోఆర్డినేటర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ దైవానుగ్రహంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు దేవదాయ ధర్మదాయ శాఖ బాధ్యతలు అప్పగించారు అన్నారు. అనతి కాలంలోనే శాఖపై సమగ్ర అవగాహనతో దేవాదాయ శాఖ ఆధునికతను సంతరించుకునేలా అందరి సహకారంతో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. దేవుడు దయ, జగన్ ఆశీస్సులు, మీ అందరి సహకారంతో నాకు తెలియకుండానే ఈ రెండేళ్లు ఎన్నో కార్యక్రమాలు చేయగలిగానని చెప్పారు. గతంలో ఉన్న అప్రతిష్టను తొలగించి శాఖ ప్రతిష్టను పెంచగలిగాను అన్నారు. తాను బాధ్యతలు చేపట్టే నాటికి దేవదాయ శాఖ మంత్రా అని చులకనగా మాట్లాడే వారని ఈ రెండేళ్లు తనకు తెలియకుండానే భగవంతుడు అనుగ్రహంతో తాను చేపట్టిన పనులతో అందరూ ఆశ్చర్యపోయే పరిస్థితి నెలకొంది అన్నారు. లక్షల కోట్ల రూపాయలు విలువైన దేవుడు ఆస్తులను పరిరక్షించేందుకు చట్ట సవరణ చేయగలిగామన్నారు. సామాన్య భక్తులు సైతం స్వామి వారు, అమ్మవార్లను సులభంగా దర్శించుకునేలా ఏర్పాటు చేసామన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రధానాలయాలను బృహత్ ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. సమిష్టి కృషితో ఇదంతా సాధించగలిగామన్నారు. ఈ విజయాలలో మీరందరూ భాగస్వాములేనని ఉద్యోగులను ఉద్దేశించి మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. దేవదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ దేవదాయ మంత్రిగా కొట్టు చారిత్రాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఆయన అకుంఠిత దీక్షకు దైవానుగ్రహం తోడైందన్నారు. పట్టుదల, సత్సంకల్పంతో విజయవాడలో మహా యజ్ఞం నిర్వహించారన్నారు. 14 ఏళ్లుగా వాయిదా పడుతూ వచ్చిన శ్రీశైలం మహా కుంభాభిషేకాన్ని నిర్వహించిన ఘనత మంత్రి కొట్టుకే దక్కుతుందన్నారు. అర్చకులకు నో రిటైర్మెంట్ విధానాన్ని తీసుకొచ్చారని, దీనివలన రాష్ట్రంలో 1142 మంది ప్రధాన అర్చకులకు రిటైర్మెంట్ లేదన్నారు. వేద పాఠశాల, డోలు కళాశాల ఏర్పాటు చేయాలని ఆలోచనలో ఉన్నారన్నారు. 712 కోట్ల రూపాయలు వ్యయంతో ప్రధాన ఆలయాలను మాస్టర్ ప్లాన్ లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. పదోన్నతులు కల్పించారని కమిషనర్ సత్యనారాయణ తెలియజేశారు. దేవదాయ శాఖ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ మాట్లాడుతూ 24 సంవత్సరాలుగా దేవదాయ శాఖలో పని చేస్తున్న తాను దేవుడు భూములను పరిరక్షించాలని పరితపించేవాడినన్నారు. గతంలో అనేక ప్రయత్నాలు జరిగినప్పటికీ ఫలించలేదు, కొట్టు సత్యనారాయణ దేవాదాయ మంత్రిగా వచ్చాక ఆ ప్రయత్నం ఫలించి దేవుడి ఆస్తులు పరిరక్షణకు చట్ట సవరణ చేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు.

# తాడువాయిలో శ్రీభద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని తాడువాయి శ్రీభద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవాలు సందర్భంగా ఆదివారం మూడవ రోజు శ్రీభద్రకాళీ సమేత శ్రీవీరేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. శాశ్వత ధర్మకర్త కల్లూరి సత్యనారాయణ, రత్నకుమారి దంపతులు, కల్లూరి శ్రీనివాసరావు - నిర్మల దంపతులచే కళ్యాణం జరిగింది. దేవాలయ ప్రధానార్చకులు కాళ్లఖూరి రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం కళ్యాణం చేయించారు. స్వామివారి కళ్యాణం డీకేడీ.సత్యనారాయణ, జంగారడెఇడ్డఊడెం ద్రవ్య సహాయంతో జరిగింది. సాయంత్రం శ్రీఅపర్ణ సమేత అనంతేశ్వరస్వామి వారి ఆలయంలో వివిధ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉత్సవ కమిటీ చైర్మన్ పాపోలు వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్పీటీసీ సత్రం లక్ష్మణరావు, ఉత్సవ కార్యక్రమాలనుపర్యవేక్షించారు. వైసీపీ నాయకులు పల్లా గంగాధరరావు, బుద్దాల సత్యనారాయణ, కనికళ్ళ ప్రసాద్‌బాబు తదితరులు సహకరించారు. స్వామివారిని దర్శించిన ప్రముఖుల్లో వైసీపీ నాయకులు జెట్టి గుర్నాథఊావు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ప్రముఖ సినీ రచయిత అనంత శ్రీరామ్, బీజేపీ నాయకులు గారపాటి చౌదరి సతీమణి, పొన్నాల అనిత, వామిశెట్టి హరిబాబు, గూడపాటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక బలోపేతం కోసమే వైఎస్సార్ చేయూత : మంత్రి కారుమూరి



అత్తిలి - మార్చి 10( ప్రభాత వార్త ):మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరుతోనే అమలు చేస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల , వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో తణుకు నియోజవర్గ పరిధిలో నిర్వహించిన వైఎస్సార్ చేయూత 4వ విడత పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. 40 నుంచి 60 సంవత్సరాల్లోపు వయసున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అక్కచెల్లెమ్మలందరికీ వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఏడాదికి రూ.18750లు చొప్పున నాలుగు విడతల్లో ఒక్కొక్కరికి రూ. 75వేలు చొప్పున అందచేసి ఆర్థిక భరోసా కల్పించిన సీఎం జగన్మోహన్ రెడ్డికి మహిళలంతా అండగా నిలబడాలని కోరారు. అటువంటి మహనీయుడి కొలువులో మంత్రిగా ఉన్నందుకు తన జీవితం ధన్యమని అన్నారు. . బిడ్డల చదువులకు, కుటుంబ అభివృద్ధికి దోహదపడుతుందనే ఉద్దేశ్యంతో కోట్లాది రూపాయిలు వెచ్చించి పేదింటి విద్యార్థుల కోసం అమ్మ ఒడి, గోరుముద్ద, విద్యాదీవెన. వసతి దీవెన వంటి పథకాలతో పేదల విద్యకు పెద్దపీట వేసి ప్రోత్సహించారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలన్నీ కట్టుకట్టుకుని జగనన్నపై పోరాటానికి వస్తున్నాయని, పెత్తందార్లకు, పేదల పక్షాన నిలిచిన జగనన్న మధ్య జరిగే యుద్ధానికి అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి వారి కుటుంబాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ చేయూత ద్వారా ఈ నాలుగేళ్లలో ఒక్కొక్కరికి రూ. 75వేలు చొప్పున లబ్ది చేకూర్చారని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. పేదల సౌకర్యార్థం విద్యా, వైద్యానికి పెద్దపీట వేసి భారీగా నిధులు కేటాయించారని స్పష్టం చేశారు. తణుకు నియోజకవర్గంలో ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే సత్తా మంత్రి కారుమూరికి ఒక్కరికి మాత్రమే ఉందన్న విషయాన్ని ప్రజలంతా గుర్తుంచుకోవాలని సూచించారు. 58 నెలల కాలంలో సంక్షేమం పేరుతో మహిళల బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు బదిలీ చేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడిన జగనున్న ప్రభుత్వాన్ని మరల తెచ్చుకునేందుకు మహిళలంతా కృషిచేయాలని నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల పిలుపునిచ్చారు. ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టించి రాబోయే ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నాయని, అర్హతే ప్రామాణికంగా అన్ని కులాలు, వర్గాలకు సంక్షేమం అందుతున్న తీరును ప్రజలు గమనించాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీల్లో కోట్లాది రూపాయిలు చెల్లిస్తేనే కానీ ఎంపీ సీటుకు దక్కని పరిస్థితి నేడు ఉందని, జగనన్న మాత్రం ఒక సాధారణ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన బీసీ మహిళగా తనను గుర్తించి ఎంపీ సీటు ఇచ్చారని చెప్పేందుకు గర్వపడుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చేయూత చెక్కు నమూనాను మంత్రి కారుమూరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు డి. శ్రీలలిత. పద్మజ్యోతి, రామారావు. ఏఎంసీ మాజీ చైర్చర్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్లు నత్తా కృష్ణవేణి, బుద్ధరాతి భరణిప్రసాద్, డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, ఎంపీపీ రుద్రా ధనరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి. అన్నపూర్ణాదేవి, తణుకు పట్టణ, తణుకు రూరల్, అత్తిలి. ఇరగవరం మండల అధ్యక్షులు మంగెన సూర్య, బోడపాటి వీర్రాజు, పైబోయిన సత్యనారాయణ, కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, జిల్లాపరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండీ హబీబుద్దీన్, నియోజకవర్గ పరిశీలకులు జక్కంశెట్టి రాజేంద్రప్రసాద్, జేసీఎస్ అత్తిలి కన్వీనర్ షెన్మెత్స రామరాజు, దువ్వ సర్పంచ్ అడ్డా బాబు, తణుకు ఎస్సీ సెల్ అధ్యక్షులు పొట్ల సురేష్, వైసిపి నాయకులు ఉమ్మడిసింగ్ శ్రీనివాస్, షేక్ జిలానీ పాల్గొన్నారు.



# రాష్ట్ర కోసం ఎన్.డీ.ఏలో చేరిక

## - తోట సీతారామలక్ష్మి.



భీమవరం మార్చి 10 ప్రభాతవార్త : తెదేపా భాజపా జనసేన పొత్తు చారిత్రత్మకమని ఈకలయిక రాజకీయ పార్టీల స్వలాభంకోసం కాదని రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపి అధినేత చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి తెలిపారు.రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నాయనేందుకు ఈపొత్తు ఒక నిదర్శనంమన్నారు.వైసిపి జగన్ నిరంకుశ పాలన అంతమొందించడానికి చంద్రబాబు మోడీ పవన్ ఏకమయ్యారని రాష్ట్ర విభజన నష్టం కన్నా జగన్ విధ్వంస పాలనలో ఎక్కువ నష్టం జరిగి రాష్ట్రం అప్పుల ఊబిలో కురుకుపోయిందని విమర్శించారు. సచివాలయాన్ని తాకట్టుపెట్టి దుర్మార్గపు పాలన చేస్తున్న జగన్ మతాలు కులాలలో విద్వేషాలు రెచ్చగొడుతూ దళితులు బలహీన వర్గాలపై హత్యలు అత్యాచారాలు దాడులు అక్రమ కేసులు పెడుతూ అన్నివర్గాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. చంద్రబాబు పవన్ సభలకు అశేష ప్రజానీకం హాజరవడంతో బిజెపి పెద్దలకు ఒక నమ్మకం కలిగిందని అందుకే పని చేద్దామని చంద్రబాబు పవన్ కళ్యాణ్ లను బిజెపి పెద్దలు ఢిల్లీకి ఆహ్వానించారని టిడిపి బిజెపి జనసేన కలయిక రాష్ట్ర ప్రజలకు శుభ పరిణామమని త్వరలో జరగనున్న ఎన్నికలలో ఈమూడు పార్టీల పొత్తును ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తారన్నారు.

# మీ సహకారంతోనే ప్రజా ప్రభుత్వం రాగలదు

## మల్లవరం లో నాయకర్ విస్తృత పర్యటన- గడప గడపకు ప్రచారం







నరసాపురం రూరల్.... ప్రభాతవార్త : రాష్ట్ర ప్రయోజనాల కోసం వెనకబడిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం తెలుగుదేశం జనసేన బిజెపి ఒక తాటిపైకి వచ్చాయని పార్టీ ప్రయోజనాలను పక్కనపెట్టి రాష్ట్రం ప్రజల యొక్క ప్రయోజనం కోసం మూడు పార్టీలు ఏకమయ్యాయని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురం నియోజకవర్గం మల్లవరం గ్రామ పంచాయితీ మల్లవరం నడివీధి నుండి హరిజన పేట వరకు జనసంద్రంలా జనసైనికులు, వీర మహిళలతో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, తోట నాని, దివి సత్యన్, బెల్లంకొండ నాయుడు, పోలిశెట్టి సాంబ, కూనపరెడ్డి రామకృష్ణ, లక్కు బాబీ, యాతం మహేష్, గ్రంధి నాని, గన్నాబత్తుల ప్రసాద్, దేశినీడి గంగ, జడ్డు మల్లిఖార్జునరావు, చెలంకూరి మాణిక్యాలరావు, పులఖండం ఆదిశేషు, అడ్డాల గోపీనాథ్, పులఖండం నాని, చెన్నూరి కొండల రావు, పట్టా దుర్గారావు, కుసుమ కిరణ్, పోసింశెట్టి పవన్, కవురు మురళి, బొక్కా నాగరాజు, ఏలూరి దుర్గా హనుమంతరావు, మైలా దాసుభాయ్, పెచ్చెట్టి ఏడుకొండలు మరియు నియోజకవర్గ జనసేన - టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రతీ బూత్‌లో వైసీపీ జెండా ఎరగాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : నేను మీకు మంచి చేస్తేనే నాకు ఓటు వేయండి అని ధక్ష్మర్యంగా చెప్పగలిగిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని వైసీపీ చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. శనివారం రాత్రి స్థానిక ఆలపాటి గంగాభవానీ కళ్యాణ మండపంలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. విజయరాజు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం సేవ చేయాలంటే మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవలసిన బాధ్యత బూత్ కమిటి సభ్యులు, కన్వీనర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతీ బూత్‌లో వైసీపీ జెండా ఎగరాలని ఆయన పిలుపునిచ్చారు. జంగారెడ్డిగూడెం మండలంలో గత ఎన్నికల్లో 56 బూత్‌లలో మెజార్టీ వచ్చిందనా&న్నరు. ఇప్పుడు 59 బూత్‌లలో మెజార్టీ తీసుకొఇచ్చ తిరుగులేని విజయాన్ని పార్టీకి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, చింతలపూడి నియోజకవర్గ



పరిశీలకుడు ఎం.సూర్యనారాయణ, ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటి కోఆర్డినేటర్ బీవీఆర్.చౌదరి, మండల పార్టీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, రాఘవరాజు ఆదివిష్ణు, గురజాల పార్థసారధి, మల్నీడి బాబి, సాయిజ్యోతికరెడ్డి, పొన్నాల అనిత, పలువురు సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, నాయకులు, బూత్ కమిటీల కన్వీనర్లు పాల్గొన్నారు.

# పోలవరం సీటు బొరగం శ్రీనివాసుకు ఇవ్వాలని ధర్నా

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : పోలవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొరగం శ్రీనివాస్‌లకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బుట్టాయగూడెంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. శ్రీనివాస్‌కు సీటు ఇవ్వని పక్షంలో దేనికైనా సిద్ధం అంటూ వారు హెచ్చరించారు. బొరగం శ్రీనివాస్‌కు టిక్కెట్ ఇవ్వకపోవడంతో మనో వేదనతో టీడీపీ కార్యకర్త ఆంద్రు శ్యామ్‌కుమార్ ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఇంతలో పక్కనే ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెట్రోలు టిన్ తీసుకుని పారబోశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. బొరగం శ్రీను



సోమవారం టిక్కెట్ ఇవ్వకపోతే రాబోయే రోజుల్లో ఆందోళన ఉధృతం అవుతుందని పార్టీ అభిమానులు భావిస్తున్నారు. పోలవరం టిక్కెట్ బిజేపీకా, జనసేనకా, టీడీపీకా అనేది కొద్ది రోజుల్లోనే ఖరారవుతుందని తెలుస్తోంది.

## టిడిపి, బిజెపి, జనసేన త్రిశూల వ్యూహంలో వైకాపా గల్లంతు
### మాజీ మంత్రి పితాని

పెనుమంట్ర, మార్చి–10, ప్రభాతవార్త: తెలుగుదేశం, జనసేన, బిజెపి త్రిశూల వ్యూహంలో రాష్ట్రంలో వైకాపా గల్లంతవ్వటం ఖాయమని ఆచంట అభ్యర్థి పితాని సత్యనారాయణ అన్నారు. ఆదివారం పెనుమంట్ర మండలం మాముడూరులో ప్రజల వద్దకు పితాని ఎన్నికల పాదయాత్రను నిర్వహించారు అడుగడుగునా యువకులు మహిళలు పూల వర్షం కురిపిస్తూ నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి తో పాటు బిజెపి కలవడం ఇది చారిత్రాత్మిక ఘట్టమనే అన్నారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి అరాచక హత్య రాజకీయాలతో ఎందరినో పొట్టను పెట్టుకున్నారని వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలను షెడ్యూల్ కులాలను హత్య చేసి అక్రమ కేసులు పెట్టి అరాచక ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్రంలో 26,000 మంది బీసీలపై అక్రమ కేసులు పెట్టిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని చెప్పారు. ప్రజాస్వామ్యంలో నాలుగు పాదాలలో ఉన్న పాత్రికేయ హక్కులను కాలరాసే విధంగా పోలీస్ వ్యవస్థ ద్వారా నోటీసులు జారీ చేయడం దుర్మార్గమని అన్నారు. సిద్ధం సభకు మీడియా సంస్థలు రావొద్దు అంటూ పోలీసులు నోటీసులు జారీ చేస్తారా అంటూ మండిపడ్డారు. సిద్ధమా సిద్ధమా అంటున్నారు.. హత్య



రాజకీయాలకు సిద్ధమా?... అరాచక పాలనకు సిద్ధమా?..దేనికి సిద్ధమంటూ సూటిగా ప్రశ్నించారు. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఓటేయాలని ప్రజల అభ్యర్థి స్తున్నామని అన్నారు. యువతకు జాబ్ క్యాలెండర్ లేకుండా ఇచ్చిన హామీ నెరవేర్చలేని జగన్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. పితాని వెంట రాష్ట్ర సర్పంచ్ ఛాంబర్ గౌరవ అధ్యక్షులు పిల్లి సత్తిరాజు నియోజకవర్గ పరిశీలికలు రుద్రరాజు వెంకటరామరాజు, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు వెంగళదాసు దానయ్య, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వెలగల బులిరామరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కార్యదర్శులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి, గూదూరి మురళీమోహన్, జనసేన మండల అధ్యక్షులు కోయా వెంకట కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్థి రూపంలో ఇంటి రిజిస్ట్రేషన్ :మంత్రి కారుమూరి

అత్తిలి – మార్చి 10( ప్రభాత వార్త ):పేదోడి సొంతింటి కలను సాకారం చేయడమే కాకుండా ఆస్థి రూపంలో రిజిస్ట్రేషన్ పత్రాలను అందించడం చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర పౌరసరఫరాల , వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు జెడ్పీ బాయ్స్ హైస్కూలు క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంటిస్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ను లబ్దిదారులకు మంత్రి కారుమూరి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో హామీ ఇచ్చినట్లుగా అర్హులైన పేదలకు సొంతింటిని నిర్మాణం చేసి ఇవ్వడంతోపాటు రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారని స్పష్టం చేశారు. గతంలో ఏ ప్రభుత్వంలోనైనా కేవలం పట్టాలను మాత్రమే ఇచ్చేవారని కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం ఏకంగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అందచేసి చరిత్రలో నిలిచారని అన్నారు. ఏరు దాటాక తెప్పతగలేసే చంద్రబాబు ఇంటి స్థలాన్ని డాక్యుమెంట్లుగా ఇవ్వడాన్ని కూడా అడ్డుకోవాలని ప్రయత్నించారని కానీ సీఎం జగన్మోహన్ రెడ్డి వద్ద ఆయన పప్పులు ఉడకవని స్పష్టం చేశారు. ఇంటి స్థలాల పంపిణీ విషయంలో ఓర్వలేకపోయిన టీడీపీ నాయకులు నానా యాగీ



చేశారని, కానీ ప్రజల నుంచి కూడా తిరుగుబాటు రావడంతో తోకముడిచారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి లబ్దిదారులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ అన్సారీ. పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, తణుకు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాట్ల సురేష్, రేలంగి, కొమరవరం సర్పంచ్లు చేబ్రోలు స్వరాజ్యం, కరిబండి రాజేష్, తణుకు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పిల్లి సూరిబాబు, ద్వారకాతిరుమల దేవస్థానం కమిటీ మాజీ సభ్యులు కంకటాల సతీష్, తణుకు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షురాలు ఫహీమా పాల్గొన్నారు.


# ఆత్మీయ సమావేశాలలో పాల్గొన్న గూడూరి .

అత్తిలి – మార్చి 10( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గం ఇరగవరం మండలం రేలంగి గ్రామపంచాయతీ పరిధిలోని బొబ్బరాజుపాలెం, గవర్ల పాలెంలో జరిగిన ఆత్మీయ పరిచయ సమావేశ కార్యక్రమంలో నరసాపురం పార్లమెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ ఇంచార్జ్ గూడూరి ఉమాబాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామల సంఘం పెద్దలు, పార్టీ నాయకులు,వైసీపీ నాయకులు జక్కంశెట్టి రాజేంద్ర ప్రసాద్ , రేలంగి సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం , పెద్దిరాజు , ఎంపిటిసి మెట్ల కిరణ్మయి, దేవస్థానం చైర్మన్ కృష్ణంరాజు మండల ఎంపీటీసీలు, సర్పంచ్ లు, వార్డ్ మెంబెర్లు, మహిళలు పాల్గొన్నారు.



# గుడాల గోపి ఔదార్యం..!
## – రూ 16,000 ఆర్థిక సాయం అందజేత

పోడూరు, మార్చి 10, ప్రభాత వార్త: నియోజకవర్గంలో ప్రమాద బాధితులకు వైసిపి పాలకొల్లు ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు ( గోపి ) ఔదార్యం వారికి కొండంత అండను ఇస్తుంది. నియోజకవర్గంలో ప్రమాదానికి గురైన సమస్యల్లో ఉన్న చలించిపోయే ఆయన నేనున్నాను.. నీకేం కాదంటూ ఇంటికి వెళ్లి పలకరించి సాయం అందించి మరి భరోసా ఇస్తున్నారు. పోడూరు మండలం పెనుమదం గ్రామం లో కోళ్ల సింహాద్రి అప్పన్న ఇటీవల ప్రమాదవశాస్తూ చెట్టు మీద నుంచి పడి తలకి గాయం అయ్యి ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న ఆయన మీ కుటుంబం బాధ్యత నాదంటూ భరోసా కల్పించారు. క్షతగాత్రునికి రెండో ఆపరేషన్ నిమిత్తం జగనన్న ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్యం చేయించి మిమ్మల్ని మరల యధాస్థితికి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఆయన



రూ. 10.000, పోడూరు మండలం కన్వీనర్ పితాని సత్యనారాయణ ( చిన్న) రూ. 5000, కొల్లి వెంకట్రావు రూ. 1000 మొత్తం రూ. 16.000 వారి కుటుంబ సభ్యులకు గోపి చేతుల మీదుగా అందజేశారు. ఆయన వెంట ఆ పార్టీ గ్రామ అధ్యక్షులు గెద్దాడ యేసు, సేవాదళ్ రాష్ట్ర సెక్రెటరీ బొడ్డు సుబ్బారావు, బాబీ, దొంగ భాస్కర్, బీర రాజశేఖర్, పాఠంశెట్టి నాగరాజు ఉన్నారు.

# ఏజెన్సీలో బంద్

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాల్లో స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలని, జీవో నెంబను. 3ను పునరుద్ధరణ చేయాలని, గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలను వంద శాతం స్థానిక గిరిజనులకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బుట్టాయగూడెంలో ఏజెన్సీ బంద్‌ను గిరిజన ఆదివాసీ సంఘాలు చేపట్టారు. బంద్ ప్రభావంతో దుకాణాలు, ప్రైవేట్ వ్యాపార సముదాయాలు మూడవ మూతపడ్డాయి. ఏజెన్సీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 14 పోస్టులు, కేఆర్.పురం ఐటీడీఏకు ఏడు పోస్టులు మంజూరు కావడం దారుణమని నాయకులు విమర్శించారు.

## ఉన్నత చదువుల కలలకు రెక్కలు
### – తోట సీతారామలక్ష్మి.



భీమవరం టౌన్ మార్చి10 ప్రభాత వార్త :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆడబిడ్డల చదువులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా కలలకు రెక్కలు అనే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు.భీమవరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో టీడీపీ జనసేన వీరమహిళల సమావేశంలో సీతారామ లక్ష్మీ మాట్లాడుతూ తెదేపా జనసేన అధినేతలు చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలలకు రెక్కలు నూతన పథకాన్ని ప్రవేశ పెట్టనున్నారని రానున్న ఎన్నికల ద్వారా బిజెపి టిడిపి జనసేన పార్టీల ప్రభుత్వం ఏర్పడి నాటి నుండే ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినుల ఉన్నత చదువులకు ఉతం ఇచ్చేందుకు కలలకు రెక్కలు పథకం ఉపయోగపడుతుందని తెదేపా జనసేన వీర మహిళలు ఈకార్యక్రమానికి ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించాలని కోరారు.పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కలలకు రెక్కలు పథకం ఇంటర్ పాసైన విద్యార్థినులు ప్రొఫెషనల్ కోర్సులు నేర్చుకునేందుకు ప్రభుత్వ గ్యారెంటీతో బ్యాంకులు ఆర్థిక రుణం అందిస్తాయని విద్యార్థులు పొందే రుణానికి వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు.డ్వాక్రా అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ కలలు రెక్కలు పథకం కావలసినవారు ముందుగా ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని తెదేపా బీజేపీ జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే దరఖాస్తుదారులందరికీ రుణ సహాయాన్ని అందించడం జరుగుతుందని విద్యార్థినిలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో టిడిపి మహిళా నాయకులు మాదాసు కనకదుర్గ ఎండి షబీనా సయ్యద్ నాసిమా బేగం రొంగల కృష్ణవేణి ఉప్పలపాటి లక్ష్మి గొంతెన వెంకటరమణ పైలా ఉమామహేశ్వరి గంధం రాధా జనసేన వీర మహిళలు బి.శ్యామల కే.పావని సిహెచ్. ప్రవల్లిక సిహెచ్.ప్రతిభ వి.పూర్ణిమ వి.వి.డి మాలిక ఎస్.కల్పన డి.విజయ సావిత్రి వి.మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి చేరికలు



నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు నియోజకవర్గం ఉంగుటూరు మండలం కాకర్లమూడి గ్రామానికి చెందిన వైసీపీ నేతలు ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్లధర్మరాజు సమక్షంలో జనసేన పార్టీలో చేరారు శనివారం రాత్రి పలువురు నేతలకు ధర్మరాజు పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని ధర్మరాజు అభినందిచారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన – టీడీపీల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని కోరారు కార్యక్రమంలో ఉంగుటూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పంది రాంబాబు మరియు మండల నాయకులు, గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రాజేశ్వర స్వామి కళ్యాణం



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం మహాశివరాత్రి సందర్భముగా నిడమర్రు శ్రీ రాజేశ్వరి దేవస్థానం స్వామి వారి కళ్యాణ మహెూత్సవం కళ్యాణ మహెూత్సవంలో ఆలయ చైర్మన్ నిడమర్తి రామకృష్ణ. ఆలయ అర్చకులు రుద్రపాక రాజేశ్వర శర్మ దంపతులు స్వామి వారి కళ్యాణ మహెూత్సవం పాల్గొని స్వామివారికి జరిపించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించి అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు

## మత్స్యపురిలో ఉచిత వైద్య శిబిరం

వీరవాసరం, ప్రభాతవార్త, మార్చి 10: మండలంలోని మత్స్యపురి గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన పాలింకి మాణిక్యం, రాముడుల జ్ఞాపకార్థం నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు



490 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని నిర్వాహకులు తెలిపారు. గుంటూరు పట్టణానికి చెందిన విజయ శ్రీ సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య నిపుణులు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వైద్యులు ఎం ప్రసన్నకుమార్, మృదుల, గోపికృష్ణ ,వెంకటకృష్ణలు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కల్కి మూర్తి, వెంకట శ్రీనివాసరావు, రావూరి సురేష్ , బోడపాటి రంగబాబు, చింత కనకయ్య, నారాయణమూర్తి, పాలింకి ఏసు, అడపా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 2014 ఎన్నికల ఫలితాలు మళ్ళీ రానున్నాయి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 2014 ఎన్నికల ఫలితాలు పునరావృతం కానున్నాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరం శ్యామ్ చంద్రశేషు అన్నారు. జంగారెడ్డిగూడెంలో ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో అన్ని రంగాల్లో అన్ని విధాలుగా నాశనమైన రాష్ట్రం బాగు కోసం తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల కలయికలో ఒక కూటమిగా 2024 ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేపథ్యంలో 2014 ఫలితాలు మరలా పునరావృతం కానున్నాయని ధీమా వ్యక్తం చేశారు. దాదాపు 13లక్షల కోట్ల అప్పులతో అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని నాశనం చేసిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే అది తెలుగుదేశం కూటమితోనే సాధ్యమని, దానికి కేంద్ర సహకారం కూడా అవసరమన్నారు. ఈ పొత్తు వల్ల కొందరి ఓట్లు రావని వైసీపీ చేస్తున్న ప్రచారంలో ఎంత మాత్రం నిజం



లేదని ఎందుకంటే 2014లో కూడా ఈ కూటమి అధికారం చేపట్టిందన్న విషయాన్ని గుర్తు చేశారు. విన్నింగ్ కాంబినేషన్ మళ్ళీ రిపీట్ కాబోతుందని, ఇంటికి వెళ్ళడానికి సిద్ధంగా ఉండమని జగన్మోహన్‌రెడ్డిని దాసరి శేషు హెచ్చరించారు.

# ఉత్తమ సేవలకు గాను కీర్తి ఆంజనేయులుకు డైమండ్ అవార్డుతో సత్కారం

నిడదవోలు మార్చి 10 (ప్రభాత వార్త): రోటరీ ఇంటర్నేష నల్ డిస్ట్రిక్ట్ 3020 నందు పోలియో నిర్మూలన కార్యక్రమాలలో ఉత్తమ సేవలకు గాను రోటరీ క్లబ్ నిడదవోలు అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు అరుదైన డైమండ్ అవార్డుతో సత్కరించారు.

రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3020 సంబంధించి పాలకొల్లులో జరిగిన "సంరక్షణ"పోలియో నిర్మూలన కార్యక్రమాల అమలు గురించి జరిగిన సెమినార్లో కీర్తి ఆంజనేయులు పోలియో నిర్ములనా కార్యక్రమాల అమలు, అవగాహన, మరియు రోటరీ ఇంటర్నేషనల్ పోలియో ఫండ్ విరాళాల సేకరణ మరియు జమ చేయడంలో చూపున శ్రద్ధలకు గుర్తింపుగా ప్రత్యేక అవార్డు వరించింది. రోటరీ గవర్నర్ రావూరిసుబ్బారావు మరియు పాస్ట్ డిస్ట్రిక్టు గవర్నర్ భరత్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు కీర్తి ఆంజనేయులు ప్రకటనలో తెలిపారు అవార్డు గ్రహీతకు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ఆసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాస్,




కొత్తపల్లి నాగేశ్వరరావు, గున్నాబత్తుల రామారావు, గోపిరెడ్డి శ్రీనివాస్, ఖండవిల్లి రంగాచార్యులు, పొన్నాసుబ్రహ్మణ్యం, ఈ అరుదైన అవార్డు సాధించట%శీ%పట్లతమ అభినందనలు తెలిపారు.

# పూలే కు మంత్రి నివాళులు

అత్తిలి – మార్చి 10( ప్రభాత వార్త ):భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలె వర్ధంతి సందర్భంగా తణుకు పట్టణంలోని ఆమె విగ్రహానికి రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన తో పాటు నరసాపురం పార్లమెంట్ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జ్ శ గూడూరి ఉమాబాల పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీ వెంకట సుబ్బారావు , స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక మాధ్యమాలు పట్ల జాగ్రత్తగా ఉండాలి

పెనుగొండ (పోడూరు), మార్చి–08, ప్రభాతవార్త: సామాజిక మాధ్యమాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని విశ్వతేజ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వి. సతీష్ అన్నారు. ఆదివారం పెనుగొండ మండలం వడలి గ్రామంలో జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరంలో సతీష్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రోజుల్లో ట్విట్టర్, ఫేస్ బుక్ .తదితర సామాజిక మాధ్యమాలు పట్ల జాగ్రత్తగా ఉంచుకోవాలని అన్నారు. ఈ ప్రత్యేక శిబిరంలో భాషలో ఉన్నటువంటి అనేక సదుపాయాలు, అనేకమైన మాండలికలు, భాషా బేధాలు, వ్యాకరణ సమస్యలు, గ్రాంథికం, వ్యవహారిక భాష లో ఉన్నటువంటి తేడాల గురించి క్షుణ్ణంగా అనర్గళంగా వివరించారు. వాలంటీర్స్ సమాజ సేవను అలవర్చుకోవాలన్నారు. అలా అలవర్చుకున్నప్పుడే సమాజ సేవలో




భాగంగా మన వ్యక్తిత్వాన్ని కూడా పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు ఆర్.ఎన్ శ్రీనివాస్, పి. వీరయ్య, టి. దివాకర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# మెగాఫ్యామిలీ కి భీమవరం లో బ్రాహ్మరధం
## మేఘా అభిమాని బండి రమేష్ ఆధ్వర్యంలో సాధారస్వాగతం

భీమవరం మార్చి 10 ప్రభాతవార్త : మేఘ ఫ్యామిలీ కి భీమవరంలో మేఘఫాన్స్, జనసేన అభిమానులు బ్రహ్మరధం పాట్టారు. పద్మవిభూషణ్ మేఘస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ, కుమార్తెలు సుస్మిత, శ్రీజ, మనుమలు సొంతజిల్లా పశ్చిమ గోదావరికి వచ్చిభీమవరంఇలావేల్పుమావూళ్ళమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేఘఫామిలీ కి మేఘ అభిమాని, చిరు ఫాన్స్ జిల్లా పూర్వఅధ్యక్షుడు బండిరమేష్ ఆధ్వర్యంలో మేఘఫామిలీ అభిమానులు ఘనస్వాగతం పలికి బ్రహ్మరధం పట్టారు. అభిమానులు చూపే ఆధారణకు మేఘా ఫ్యామిలీ ఒకింత పులకించిపోయింది. అడుగడుగునా చిరు, పవన్, రాంచరణ్, సాయి ధర్మతేజ, అల్లుఅర్జున్ అభిమానులు సూదురాప్రాంతాలనుంచి సైతం తెలిసి భీమవరం వచ్చేసారు. కొందరు టమాభిమానాన్ని చాటుకుంటూ జ్ఞాపికలు తెచ్చి మేఘ కుటుంబసభ్యులకు అందించి ఫోటోలు దిగారు. పలువురు అభిమానులు సురేఖను చూపిస్తూ చిరంజీవి సతీమణి, పవన్ వదినగారు అనిచెప్పటం కనిపించింది. అలాగే చిరంజీవి కుమార్తెలేనుకూడా ఆదరణ తో కనులరా చూసి తమషాంతోషాన్ని వ్యక్తం చేసారు. మేఘ ఫ్యాన్ బండిరమేష్ చిరుఫామిలీ బసచేసిన చోట వివిధరకాల పిండివంటలు రుచిచూపించారు. ముందుగా చిరంజీవి సతీమణి



సురేఖాచిరంజీవి కి పుష్పగుచ్ఛమ్ అందించారు. మావుళ్ళమ్మ దర్శనం పూజాకార్యక్రమాల అనంతరం సాధారంగా వీడ్కోలు చెబుతూ అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు. మెగాఫామిలీ భీమవరం మావుళ్ళమ్మ దర్శనానికి వచ్చిన సందర్భంగా నరసాపురంకు చెందిన చిరు పవన్ ఫ్యాన్ పోలిశెట్టి సాంభ సురేఖకు ఇష్టమైన ఆకుపచ్చ చీర ధరించిన ధనలక్ష్మి అమ్మవారి చిత్రపటాన్ని అందించి ఆమె అభిమానానికి పాత్రుడయ్యాడు. మేఘ ఫ్యామిలీ తమ కుటుంబమూలాలున్న పశ్చిమ గోదావరి వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉందని అభిమానులకు చెప్పటం విశేషం.

# ముదురుతున్న ఎండలు త్రాగునీటికి యాక్షన్ ప్లాన్
## అధికారులతో ఎమ్మెల్యే కసరత్

నరసాపురం ప్రభాతవార్త : వేసవిలో మంచినీటి సరఫరాకు తక్షణ యాక్షన్ ప్లాన్ చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులును ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు నియోజకవర్గంలో త్రాగునీరు, సాగునీరు సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానిక రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాదరాజు సంబంధిత శాఖల అధికారులును ఆదేశించారు. ఆదివారం తమ క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో ఎక్కడ మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. మార్చి నెల ఆఖరు నాటికి మంచినీటి చెరువులు పూర్తిస్థాయిలో నింపాలన్నారు. ఫిల్టర్ బెడ్లు మరమ్మతులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణం జలజీవన్ మిషన్ నిధులు ద్వారా పూర్తి అయిన పనులును వినియోగంలోకి తేవాలన్నారు. ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి మంచినీటి సరఫరాలో ఎక్కడ ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఉన్నాయో నివేదిక తయారు చేసుకోని పరిష్కార చర్యలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. స్వచ్ఛమైన మంచినీరు అందించే ధ్యేయంగా పనిచేయాలన్నారు. మారుమూల



గ్రామాల ఆవాసాలకు ప్రతిరోజు నీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. పైపులైన్లు పగిలిపోయిన లీకైన వెంటనే వాటిని సరిదిద్ది నీటి సరఫరా అదే రోజు పునరుద్ధించాలని ఈ విషయంలో ఎటువంటి ఆలస్యము ఉండకూడదని అధికారులు ఆయన ఆదేశించారు.ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని సూచించారు. నరసాపురం మొగల్తూరు మండలాల్లో దాల్వా సాగుకు సంబంధించి శివారు ప్రాంతాల వరకు పంట భూములకు నీటి కొరత లేకుండా ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక చంద్ర వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. రైతుల నుండి ఎటు ఫిర్యాదులు రాకూడదని ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, ఆర్ డబ్ల్యు ఎస్ డీ ఈ పి. శ్రీనివాస్, ఏ ఈ ఈ లు టి. లోకేష్, యు. రవిరాజు ఇరిగేషన్ ఏఈ మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షులుగా బి.యస్.ఆర్



కైకలూరు మార్చి 10 (ప్రభాతవార్త) : అఖిల భారతీయ యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన అధ్యక్షులుగా బూరుబోయిన శ్రీనివాసరావు (బి.యస్.ఆర్.) యాదవ్ ని నియమిస్తున్నట్లు అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. బి.యస్.ఆర్. యాదవ్ గత 15 గా సంవత్సరాలుగా అఖిల భారతీయ యాదవ మహాసభకు సహాయ సహకారాలు అందించి, యాదవ హక్కుల కోసం పనిచేయడంతో పాటు రాష్ట్ర స్థాయిలోను అనేక యాదవ సమస్యలపై పనిచేస్తూ, సంఘాన్ని పటిష్ట పరుస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారని ఆయన వివరించారు. నూతనంగా నియమితులైన బి ఎస్ ఆర్ మాట్లాడుతూ తనని నమ్మి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన అధ్యక్షులుగా కేటాయించినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో యాదవ సంఘ నిర్మాణాన్ని మరింత పటిష్టపరచి, విస్తృత పర్చేందుకు సంఘీయుల మధ్య మరింత ఐక్యతను పెంపొందిస్తానని, అఖిల భారతీయ యాదవ మహాసభ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎప్పుడు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు.

## బొరగానికే టికెట్ ఇవ్వాలి ఎంపీటీసీ నాలి



జీలుగుమిల్లి-ప్రభాతవార్త : ఉమ్మడి పొత్తులో పోలవరం శాసనసభ స్థానాన్ని పోలవరం టిడిపి సమన్వయకర్త బొరగం శ్రీనివాసరావుకు టికెట్ ఇస్తే గెలుపు ఖాయం అని మండలంలోని పి అంకంపాలెం ఎంపీటీసీ నాని శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఆయన గ్రామంలో నియోజకవర్గంలో ప్రతి ఓటరు బొరగం వైపు ఉన్నారని అన్నారు. గడచిన ఐదు సంవత్సరాలలో బొరగం నిర్వాసితులకు, పోలవరం నియోజకవర్గ ప్రజలకు అందించిన సేవలు వెలకట్టలేనివి అని అన్నారు. బొరగానికి టికెట్ ఇవ్వకపోతే నాయకులను గ్రామాల్లోకి కూడా అనుమతించమని అన్నారు. ఈ విషయంపై పైస్థాయి నాయకులు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పోలవరం సీటు బొరగం శ్రీనివాసరావుకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సారథిని పట్టిపీడిస్తున్న వర్గ విభేదాలు

### - సమన్వయం పర్చటంలో విఫలం - ఎవరికి వారు యమునా తీరే



నూజివీడు/ చాట్రాయి,మార్చి10, ప్రభాతవార్త : నూజివీడు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న కొలుసు పార్థసారథికి నియోజకవర్గంలో వర్గ విభేదాలు తలనొప్పిగా మారాయి. నూజివీడు నియోజకవర్గం లో ప్రతి మండలంలో వర్గాలు పేరుకుపోయి ఉండటంతో వీరందరినీ సమన్వయం చేయటంలో సారథి తల మొలకలు అవుతున్నారని తెలుస్తోంది. ప్రతి మండలంలో నాయకులను పిలిచి సమన్వయం చేయటంలో విఫలం అయ్యారనే విమర్శలు సర్వత్రా వినపడుతున్నాయి. ఎవరికి వారే యమునా తీరే అనే చందాన పార్టీ అధినాయకత్వం వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. నియోజకవర్గానికి అసలే కొత్తగా రాగా వర్గ విభాగాలు తారా స్థాయిలో ఉండటంతో తలనొప్పిగా మారినట్లు తెలుస్తుంది. ఇప్పటివరకు పెనమలూరు నియోజకవర్గం లో ప్రశాంతంగా పాలన సాగించిన పార్థసారథి నూజివీడు వచ్చాక ఇబ్బందులు పడక తప్పడం లేదని తెలుస్తోంది. నియోజకవర్గంలో ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో వర్గాలు ఉండటంతో ఏ విధంగా సమన్వయం చేయాలనేది అర్థం కాని పరిస్థితిలో ఉన్నట్టు తెలుస్తోంది. నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన అనంతరం 20 రోజుల క్రితం చాట్రాయికి వచ్చిన పార్థసారథి ప్రజలతో మమేకం అయ్యే పరిస్థితి కనపడటం లేదు. 20 రోజుల నుండి నూజివీడు నియోజకవర్గంలో ఎటువంటి కార్యకలాపాలు పార్టీ నిర్వహించకపోవడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నూజివీడు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు ఆయన సుముఖంగా లేరని ఒక వర్గం ఉన్నారని మరో వర్గం మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికే అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్థసారథి స్థానికుడు కారని తమపై పోటీ చేసేందుకు వలస పక్షులను ఆశ్రయించాల్సిన పరిస్థితి తెలుగుదేశం పార్టీకి వచ్చిందని విమర్శలు చేస్తుండగా దీనికి బలం చేకూర్చే విధంగా తెలుగుదేశం పార్టీ వర్గాలు వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. నూజివీడు నియోజకవర్గం మంచి జోష్ వస్తుందని అందరూ అభిప్రాయ పడినప్పటికీ దానికి భిన్నంగా స్తబ్దతగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఏది ఏమైనా నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ వర్గాలలో జోష్ నింపటంలో విఫలమైందని విమర్శలు సర్వత్రా వినపడుతున్నాయి.

## నేడు శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి హుండీ లెక్కింపు

కలిదిండి మార్చి 10 (ప్రభాతవార్త) : కలిదిండి పట్టణంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత పాతాళ భోగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని భక్తులు సమర్పించిన మొక్కుబడులు, కానుకలను నేడు అనగా 11వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో తెరచి లెక్కించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సింగనపల్లి శ్రీనివాసరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ లెక్కింపులో పాల్గొనదలచిన వారు ఆలయ అధికారులను సంప్రదించవచ్చన్నారు.

## పోలవరం టికెట్ బొరగం శ్రీనివాసులుకె కేటాయించాలి



వేలేరుపాడు:మార్చ్ 10 ప్రభాత వార్త : పోలవరం నియోజకవర్గం టికెట్ బొరగం శ్రీనివాసులకే ఇవ్వాలని వేలేరుపాడు మండల అధ్యక్షులు అమరవరపు అశోక్ అన్నారు. వేలేరుపాడు టీడీపీ పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని పోలవరం నియోజకవర్గ టికెట్ బొరగం శ్రీనివాసులకే పోలవరం టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అశోక్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మండలానికి ఎనలేని సేవలు అందించిన శ్రీనివాసులు మండలంలో ఎక్కడ ఇల్లు కాలిపోయిన, రెండుసార్లు వరదలకి అతలాకుతలమైన మండలాన్ని తన వంతు సహాయంగా అనేక సేవలు అందించిన బొరగం శ్రీనివాసులు అలానే ఇక్కడ లేని జనసేన పార్టీకి టికెట్ ఇవ్వటం వల్ల ఈ మండలంలో టికెట్ కొనుక్కోవాల్సి వస్తుందని, అదే బొరగం శ్రీనివాసులకి టికెట్ ఇస్తే 50 వేల మెజార్టీతో గెలిపించుకుంటామని, పోలవరం టికెట్ బలగం శ్రీనివాసులకె కేటాయించాలని నారా చంద్రబాబు నాయుడుకి నాయకులు కార్యకర్తలు ముక్తకంఠంతో తమ వాదనను వినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సర్పంచులు, వార్డ్ నెంబర్లు, బూత్ ఇన్చార్జులు గ్రామ కమిటీ అధ్యక్షులునాయకులు కార్యకర్తలు అనేకమంది పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలి




వేలేరుపాడు,మార్చ్10 ప్రభాత వార్త: మహిళలపై జరుగుతున్న దాడులు, అరాచకత్వాలు వెంటనే అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మన్నవ యామిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ముందుగా సిపిఐ కార్యాలయం నుండి వేలేరుపాడు ప్రధాన కూడలి వరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యామిని మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం విశిష్టతను సుదీర్ఘంగా తెలియజేశారు.మహిళల రక్షణ కొరకు అనేక చట్టాలు తీసుకొచ్చిన అవి సక్రమంగా అమలు చేయడం లేదన్నారు.రాజకీయ లబ్ధికోసం ప్రభుత్వాలు తమ ఇష్టానుసారమైన నిర్ణయాలతో మహిళలకు తీరని అన్యాయం చేస్తుందన్నారు.తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించగలిగిననాడే వ్యవస్థలో మార్పు వస్తుందన్నారు.ఈ సమావేశంలో కారం కుమారి,మడకం దేశమ్మ,బాడిస అనంతలక్ష్మి,పిట్టా జయ, కారం రాజమ్మ,సరియం విమల,సొడే భద్రకేళి,సొడే చిన్నమి,బంధం రాజమ్మ,పిట్టా దేశమ్మ,బంధం సీత తదితరులు పాల్గొన్నారు

## యడవల్లి రోడ్డుకు శంకుస్థాపన పై ప్రజల్లో హర్షం

### - టెండర్ ప్రక్రియపూర్తి కావడంతో పనులు పూర్తి అవుతాయని ఆశాభావం
### - కాజ్ వే నిర్మాణం చేయాలంటున్న ప్రజలు



చాట్రాయి, మార్చి10,ప్రభాతవార్త : పోలవరం నుండి యడవల్లి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉండగా ఎన్నో ఏళ్ల నుండి బీటీ రోడ్డుగా మార్చాలని ప్రజలు కోరుతున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు.కాగా ప్రస్తుతం బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ద్వారా 1.90 కోట్లు నిధులు మంజూరు చేయడంతో టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు శనివారం నూజివీడు ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు శంకుస్థాపన చేయటంతో ఆ రోడ్డుకు మహార్దశ కలిగే అవకాశాలు కనపడుతున్నాయి. సుమారు 50 ఏళ్లుగా ఈ రోడ్డు తారు రోడ్డుగా మార్చాలని వ్యవసాయానికి రైతులు తమ భూములలోకి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం సరిగ్గా లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కొంతమేర సిమెంట్ రోడ్డు నిర్మాణం అయినప్పటికీ సుమారు మూడు కిలోమీటర్లు రోడ్డు అద్వానంగా ఉండటంతో వ్యవసాయ ఉత్పత్తులు పొలం నుండి తీసుకురావటానికి అష్ట కష్టాలు పడుతున్నారు. దీనిపై ఆ గ్రామం మాజీ సర్పంచ్ ప్రస్తుత పోలవరం సహకార సంఘం అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు(బాబ్జి) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావుల దృష్టికి తీసుకెళ్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణం రైతులకు ఎంతో అవసరమని నిధులు కేటాయించాల్సిందిగా పలుమార్లు వేడుకోగా ఇటీవల నిధులు మంజూరు అయ్యాయి. దీనిపై పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రాఘవేంద్రరెడ్డి రోడ్డు పరిస్థితిని శుక్రవారం పరిశీలించి పనులు ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

**రైతుల చిరకాల వాంఛ : చెలికాని**

పోలవరం నుండి ఎడవల్లి వెళ్లే రోడ్డు బీటీ రోడ్డుగా మార్చాలని రైతుల చిరకాల వాంఛ అని చెలికాని సత్య ధర్మ రావు అన్నారు. పంచాయతీరాజ్ శాఖ నుండి నిధులు మంజూరు కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఎంపీల కృషి ఫలితంగా నిధులు మంజూరు అయ్యాయని వారిద్దరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. దీంతోపాటుగా అదే రోడ్ లో తమ్మిలేరు కాలవ పై కాజ్ వే నిర్మాణం చేయాలని కూడా వారికి తెలియ చెప్పడం జరిగిందని దీనికి కూడా ప్రతిపాదనలు పంపామని కాజువే నిర్మాణానికి కూడా నిధులు కేటాయించాలని కోరుతున్నట్లు ఆయన చెప్పారు. తమ్మిలేరు కాలవపై కాజ్ వే నిర్మాణం జరిగితే జిల్లా కేంద్రమైన ఏలూరు వెళ్లేందుకు సుమారు ఏడు గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కేంద్రానికి దూరం కూడా తగ్గిపోతుందని దీనిపై ఎంపీ ఎమ్మెల్యే దృష్టి పెట్టి రాబోయే సార్వత్రిక ఎన్నికల లోపే కాజ్ వే నిర్మాణం కూడా చేపట్టాలని కోరినట్లు ఆయన చెప్పారు.

## తాజా కాయగూరలు పోషకాహారం

అత్తిలి – మార్చి 10( ప్రభాత వార్త ): తక్కువ ఖర్చుతో కూడిన తాజా కూరగాయలు తీసుకోవటం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించ వచ్చని ఆరవల్లి అంగన్వాడీ కార్యకర్త ఉండ్రాజవరపు రాణి అన్నారు. పోషకాహార పక్షోత్సవాలు సందర్భంగా ఆరవల్లి అంగన్వాడీ కేంద్రం వద్ద న్యూట్రిషన్ గార్డెన్ లపై అవగాహన కల్పించారు .పిల్లలు , గర్భిణీలు , బాలింతలకు పోషకాహారం అందించటానికి న్యూట్రిషన్ గార్డెన్ లు సహాయ పడతాయన్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే లబ్ది దారులకు సేంద్రియ విధానంలో పండించిన కూరగాయలు ఎంతో రుచిగా ఉంటాయని అన్నారు. ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. అంగన్వాడీ సహాయకులు విజయవాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అభ్యర్థి విజయంతోనే నూజివీడు అభివృద్ధి

### - జనసేన నేత బర్మా ఫణి బాబు -సమన్వయంతో పని చేద్దామన్న పార్థసారథి



నూజివీడు/ చాట్రాయి, మార్చి10, ప్రభాతవార్త : నూజివీడు నియోజకవర్గం అభివృద్ధి జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి గెలుపు పైనే ఆధారపడి ఉందని జనసేన నూజివీడు నియోజకవర్గ కన్వీనర్ బర్మా ఫణి బాబు అన్నారు. ఆదివారం నూజివీడులో జనసేన ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడి ఉందని అందువల్లే ఉమ్మడి అభ్యర్థి విజయం అవసరమని అన్నారు. రాబోయేది ఉమ్మడి ప్రభుత్వమేనని దీనిలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. మూడు పార్టీలు నాయకులు సమన్వయంతో పనిచేసే అందరూ విజయం సాధించే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. భారతీయ జనతా పార్టీతో పొత్తు కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమించారని అందువల్ల అందరం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారధిని భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొలుసు పార్థసారథి పాల్గొని మాట్లాడుతూ నూజివీడు నియోజకను వర్గంనందనవనంగా అందరు సహాయ సహకారాలు అవసరమని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించటమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులందరూ జనసేన భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీతో పొత్తు కుదిరినందున ఆ పార్టీతో కూడా ఆత్మీయ సమావేశం త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి నూజివీడు నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి జనసేన కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి మండలానికి చెందిన నాయకులు మండల ఉపాధ్యక్షులు తుమ్మల జగన్, ప్రధాన కార్యదర్శి తగరం సురేష్, మొలుగుమాటి భాస్కరరావు, సవిరి దుర్గాప్రసాద్, సవరం రామారావు, శ్రీరాముల సత్యనారాయణ, వెల్లంకి శ్రీమన్నారాయణ, తిరుపతిరావు తదితరులు పెద్ద ఎత్తున ర్యాలీతో వచ్చారు.

## ఇండ్ల స్థలాల పంపిణి లో వైసీపీ నేతల అవినీతి : మాజీ ఎమ్మెల్యే




ఆరిమిల్లి విమర్శ . అత్తిలి – మార్చి 10( ప్రభాత వార్త ): :తణుకు నియోజకవర్గంలో ఇళ్ల స్థలాల పంపిణీ పేరుతో వైసీపీ నేతలు దందా చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆరోపించారు. . వివిధ గ్రామాల్లో జగనన్న కాలనీలు పేరు చెప్పి వైసిపి నేతలు ప్రజల నుంచి భారీగా వసూళ్లకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. సకల జనుల్లో చైతన్యం తెచ్చేందుకు తణుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఆరిమిల్లి రాధాకృష్ణ నిర్వహించిన రేపటి కోసం పాదయాత్ర శనివారంతో ముగిసింది. తణుకు పట్టణం, దీని చుట్టుపక్కల 48 గ్రామాల్లో 16 రోజులపాటు కాలినడకన ఆయన పర్యటించారు. ఊరూరా పాదయాత్ర చేసి ప్రజల స్థితిగతుల్ని పరిశీలించడంతోపాటు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తణుకు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. తణుకు చరిత్రలో రెండుసార్లు పాదయాత్ర చేయగలిగే అవకాశం తనకు దక్కిందని ఆరిమిల్లి వెల్లడించారు. పది సంవత్సరాల క్రితం సింగపూర్లో ఉన్నత ఉద్యోగాన్ని వదిలిపెట్టి ప్రజా జీవితంలోకి వచ్చినట్లు ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడించారు. గ్రామాల్లో పాదయాత్ర చేసి సమస్యలను గమనించి వచ్చాక 2014 ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందినట్లు వివరించారు. ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక గ్రామదర్శిని కార్యక్రమం ద్వారా ఊరూరా తిరుగుతూ సమస్యల్ని పరిష్కారం చేసినట్లు వివరించారు. తణుకు పట్టణంలో మాస్టర్ ప్లాన్ పెట్టుకుని రోడ్లను విస్తరించడం, పట్టణాన్ని సుందరీకరించడం చేసినట్లు గుర్తు చేశారు. అంతిమంగా ఐదేళ్ల తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మూడుసార్లు తణుకు నియోజకవర్గం ను నెంబర్ వన్ స్థానంలో నిలిపినట్లు ఆరిమిల్లి రాధాకృష్ణ వివరించారు. నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల వైసీపీ పాలనలో అభివృద్ధి అంతా అడుగంటిపోయిందని ఆరిమిల్లి ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో తాము నిర్మించిన రోడ్లే అన్నిచోట్ల కనిపిస్తున్నాయని, వైసిపి హయాంలో అరకొరగా రోడ్లు వేసినప్పటికీ అవి నాసిరకంగా నిలుస్తున్నాయని వివరించారు. డ్రైనేజీ వ్యవస్థ అయితే పూర్తిస్థాయిలో విఫలమైందని ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయి మహిళలు కుటుంబ పెద్దలు అల్లాడిపోతున్నారని ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి ఇంటికి పంపించాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుకుంటున్నట్లు వివరించారు . తణుకు నియోజకవర్గంలో ప్రజలంతా ఈ ప్రభుత్వంతో వైసిపి నాయకత్వంతో విసిగిపోయారని అందుచేత ఇక్కడ తెలుగుదేశం జనసేన జెండాను ఎగరవేసి ఉమ్మడి అభ్యర్థిగా గెలిపించడం ఖాయమని ఆయన అన్నారు. తాజాగా బీజేపీ కూడా జత కలవడంతో మూడు పార్టీల కూటమి మరోసారి గెలుపు జెండాను ఎగరవేసి 2014 ఫలితాన్ని పునరావృతం చేస్తుందని ఆయన అన్నారు. పాదయాత్రను విజయవంతం చేసినందుకు తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎండల్లో సైతం పనిచేసిన ఆరిమిల్లి అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. పాదయాత్రకు గ్రామాల్లో ఏర్పాట్లు చేసిన క్యాడర్ కు అభినందనలు తెలిపారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. . మహిళల వికాసానికి చదువు సంస్కారాలు కలిగించడానికి ఆ రోజుల్లోనే సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేశారు. మరోవైపు పైడిపర్రు గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రారంభించారు. వేసవికాలంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దొమ్మేటి వెంకట సుధాకర్, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, తణుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పితాని మోహన్, అత్తిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆదినారాయణ ,తణుకు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, తణుకు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండేటి శివ, తోట సూర్యనారాయణ, ఒమ్మి రాంబాబు, తాతపూడి మారుతిరావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి తామరపు రమణమ్మ ,మళ్ళిన రాధాకృష్ణ మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీకి రాజీనామా చేసి 300 మంది జనసేన టిడిపి.. ఉమ్మడి పార్టీలోకి చేరిక



చింతలపూడి ప్రభాతవార్త మార్చి 10: నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి సొంగ రోషన్ కుమార్ తో జన సైనికులతో పరిచయ కార్యక్రమం ఆదివారం చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ మేక ఈశ్వరయ్య చింతలపూడి మండల జనసేన పార్టీ అధ్యక్షులు చిదరాల మధు బాబు ఆధ్వర్యంలో ఉమ్మడి జనసేన టిడిపిఉమ్మడి పార్టీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రోషన్ కుమార్ పాల్గొన్నారు ఈ సమావేశంలో చింతలపూడి నియోజకవర్గ జనసేన కన్వీనర్ మేక ఈశ్వరయ్య మాట్లాడుతూ జనసేన నాయకులకు కూడా ఒక గుర్తింపు వచ్చేలా చూడాలని నామినేటెడ్ పోస్టులలో కొంతవరకు జన సైనికులు కూడా ఇచ్చేలా చూడాలని రోషన్ కుమార్ ని కోరారు సుమారు 300 మంది వైసీపీ పార్టీ రాజీనామా చేసి జనసేన పార్టీలో ఓషన్ కుమార్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో కండువా కప్పి ఆహ్వానించారు సుమారు 2000 మంది టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రోషన్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఒక భాగము అని జనసేన పార్టీ అని ఏ జనసేన పార్టీ నాయకులను వదిలేది లేదని ప్రతి ఒక్కరికి సమూచిత న్యాయం చేస్తానని ఎమ్మెల్యే అవటానికి డబ్బులు సంపాదించుకోవడానికి రావడంనికి రాలేదు అని తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు జనసేన పార్టీ నాయకులకు న్యాయం చేస్తానని జనసేన పార్టీ నాయకులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి ఎంపీ ఆశావాహులు గోరుముచ్చు గోపాల్ యాదవ్ టిడిపి పార్టీటౌన్ అధ్యక్షులు పక్కాలా వెంకటేశ్వరరావు మాజీ జడ్పిటిసిగుత్తా సాయి సత్య వరప్రసాద్ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గరిమళ్ల చలపతిరావు లింగపాలెం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పఠాన్ వలి గౌరవాధ్యక్షులు మాదాసు కృష్ణ టిడిపి నాయకులు కొత్తపూడి శేషగిరిరావు అప్పారావు టౌన్ కార్యదర్శి గోడ నాగభూషణం బోడ అనీష్ మాజీ మండల టిడిపి అధ్యక్షులు ఆది జగన్ మోహన్ రావు శివ నాగేశ్వరరావు బొల్లిన పుల్లారావు గజ్జ వెంకటేశ్వరరావు జనసేన పార్టీ నాయకులు రామ్ కుమార్ టిడిపి నాయకులు టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## ఎన్నికలంటే ఓట్లు పండగ .. పలువురు వృద్దులు




భీమవరం టౌన్ మార్చి 10 ప్రభాతవార్త : ఎన్నికలంటే ఓట్లు పండగగా భావిస్తామని పలువురు వృద్దులు (70–80 ఏళ్లు) అన్నారు. తాడేరు రోడ్డులోని భీమవరం వృద్దుల ఆశ్రమంలో శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ అధ్వర్యంలో ఓటు హక్కుపై సదస్సు ప్రతిజ్ఞ నిర్వహించారు. 80 ఏళ్ల వృద్దులు దాసరి మాణిక్యం, వెంకటమ్మ, పుసలమ్మ, జగన్నాధం మాట్లాడుతూ ఓటు వేయడంలో నిర్లక్ష్యం తగదని, ఓటు వేయకపోవడం నేరమని అభిప్రాయపడ్డారు. 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు వేయకపోతే ఓటు హక్కు నైతిక విలువలను కోల్పోవడమేనని అన్నారు. ఓటును సద్వినియోగం చేసుకోవడం నైతిక బాధ్యత అని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఓటు హక్కు కోసం కొంత సమయం కేటాయించాకపోవడం దురదృష్టకరమని అన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ఎన్ లక్ష్మి నారాయణ, ఎస్ కే చాన్ భాషా పాల్గొన్నారు.

## ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలీస్ కవాతు



మండవల్లి మార్చ్ 10 (ప్రభాతవార్త) : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆదివారం మండలంలోని మణుగులూరు, రుద్రవరం,కానుకొల్లు,ఉనికిలి భైరవపట్నం, మండవల్లి గ్రామాలలో కైకలూరు రూరల్ సీఐ కృష్ణకుమార్, మండవల్లి ఎస్సై రామచంద్రరావులు పోలీస్ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంతంగా జరిపేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా పరంగా పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ కవాత్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల నియమావళిలో భాగంగా ఓటర్లు ఎటువంటి భయం లేకుండా సజావుగా ఓటు వేసుకోవచ్చని మీకు మేం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## భీమవరం లో అందరినీ ఆకర్శించిన ఫ్లాగ్ మార్చ్



భీమవరం మార్చి 10 ప్రభాతవార్త : జిల్లా పోలీస్, రెవిన్యూ యంత్రంగం ఆధ్వర్యంలో జరగనున్న సర్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం జిల్లాకేంద్రం భీమవరం పట్టణం లో జరిగిన ఫ్లాగ్ మార్చ్ అందరిని ఆకర్శించింది. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, జిల్లా ఎస్ పి అజిత ఫ్లాగ్ మార్చ్కి అగ్రభాగాన నడిచారు. ఈసందర్భగా పోలీస్ సిబంది తో పట్టణం లోని ఆనంద ఇన్ లో సమా వేశం నిర్వహించి ఎన్నికల పై దిశానిర్దేశం చేసారు.



# వేసవిలో బార్లీ నీళ్లు..

బార్లీ నీరు వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ తగ్గించడంలో సాయపడు తుంది. గట్ బాక్టీరియాను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. మన

★. పిల్లలకు బార్లీ నీళ్లు తాగిస్తే మంచి ఫలితం ఉంటుంది. మలబద్ధకం వంటి సమస్యలు దరి చేరవు.

★. గర్భిణులు రోజూ బార్లీనీళ్లు తాగితే మరీ మంచిది. కాళ్ల వాపు



ఆరోగ్యంలో బ్యాక్టీరియా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. బార్లీ ఆధారిత ఆహారాన్ని తీసుకోవడం వల్ల బాక్టీరాయిడ్స్ అనే గట్ బ్యాక్టీరియా తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

★ రక్తపోటును అదుపులో ఉంచుతాయి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచి, టైప్ డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాపడుతుంది. మధుమేహం ఉన్నవారు తమ రక్తంలో స్థాయిలను నియంత్రించేందుకు బార్లీ వాటర్ తాగవచ్చు.

★. ఎండల ప్రభావం పడకుండా ఉండాలన్న, వడదెబ్బ తగలకుండా ఉండాలన్న ఈ నీళ్లు తాగాల్సిందే.

★ బార్లీ నీళ్లు తాగితే జీర్ణాశయం కూడా చాలా శుభ్రపడుతుంది. అజీర్తి దూరమవుతుంది.

సమస్య వారి దరిచేరదు. రోజులో ఉదయం, సాయంత్రం బార్లీ నీళ్లు తాగితే బిడ్డ ఆరోగ్యం కూడా బాగుంటుంది. అలసట కూడా త్వరగా రాదు.

★ బరువు తగ్గాలనుకునే వారికి కూడా బార్లీ నీళ్లు బాగా ఉపయోగపడతాయి. రక్తంలో కొలెస్ట్రాల్ శాతాన్ని తగ్గిస్తాయి. దీని ద్వారా గుండె సంబంధిత వ్యాధులు దూరంగా ఉంటాయి.

★. మహిళలను తరచూ బాధించే ప్రధాన సమస్య మూత్రనాళ ఇన్ఫెక్షన్. ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే ఉదయాన రోజూ గ్లాసుడు బార్లీ నీళ్లు తాగితే మంచి ఫలితం ఉంటుంది. మూత్రంలో ఇన్ఫెక్షన్లు కలిగే కారకాలు, వ్యర్థాలు బయటికి పోతాయి. సూక్ష్మమైన రాళ్లు కూడా కరిగిపోతాయి.

---

# నిరాడంబరత నింపుకొన్న సేవామూర్తి



**ప్రపంచంలోనే దిగ్గజ ఐటి సంస్థ వ్యవస్థాపకుడికి భార్య ఆమె. దేశంలోనే సంపన్న మహిళల్లో ఒకరిగా ఆమె స్థానం ఎప్పటికీ పదిలమే! అయినా ఓ సామాన్య మహిళలాగే సాదాసీదాగా ఉండడానికే ఇష్టపడతారు. డబ్బు, హోదా, పలుకుబడి ఉన్నాయన్న అహంకారం, గర్వం ఇసుమంతైనా ఆమెలో కనిపించవు. అది ఎంత గొప్ప సందర్భమైనా, మహామహులు పాల్గొనే కార్యక్రమమైనా.. సంప్రదాయ చీరకట్టులో సింపుల్‌గా కనిపించడానికే ఇష్టపడతారామె.**

ఇలా ఎన్నో సద్గుణాల్ని, నిలువెల్లా నిరాడంబరతను నింపుకొన్న స్నేవామూర్తి సుధామూర్తికి తాజాగా మరో ఘనత దక్కింది. భారత పార్లమెంట్‌లో ఎగువ సభ అయిన రాజ్యసభకు ఆమెకు నామినేట్ అయ్యారు. ప్రజా సేవే పరమావధిగా భావించే సుధ. సేవ, ప్రజా సేవ చేసేందుకు దీన్నో వారధిగా అభివర్ణించారు. ఈ నేపథ్యంలో మిసెస్ మూర్తి వివిధ సందర్భాల్లో తన గురించి తెలుసుకుందాం.

**ఇది నాకు డబుల్ సర్‌ప్రైజ్ !....** ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణిగానే కాకుండా.. ప్రముఖ విద్యావేత్తగా, సమాజ సేవకురాలిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు సుధామూర్తి. ప్రస్తుతం మూర్తి ట్రస్ట్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తోన్న ఆమె. ఈ వేదికగా గ్రామీణాభివృద్ధికి, విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు. అంతేకాదు. ఈ ఎన్జీవో వేదికగా పలు అనాథాశ్రమాల్ని నెలకొల్పిన ఆమె. కర్ణాటకలోని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్, గ్రంథాలయ వసతులు కల్పించారు. ఇలా సమాజ సేవలో తనదైన ముద్ర వేసిన మిసెస్ మూర్తిని భారత ప్రభుత్వం 2006లో పద్మశ్రీ, 2023లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది. ఇక తాజాగా రాజ్యసభకూ నామినేట్ చేసింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమెను ఎగువ సభకు నామినేట్ చేశారు. ప్రధాని ఆమె సేవల్ని కొనయాడుతూ, ఆమె పార్లమెంటరీ పదవీకాలం ఫలప్రదమవ్వాలని ఆకాంక్షించారు. మహిళా దినోత్సవం రోజున ఈ ప్రకటన రావడం నాకు డబుల్ సర్‌ప్రైజ్. చాలా ఆనందంగా ఉంది. ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిజానికి నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. నేను ఏనాడు పదవులు కోరుకోలేదు. ప్రభుత్వం నన్ను ఎందుకు ఎంపిక చేసిందో తెలియదు. అయితే, దేశానికి సేవ చేసేందుకు ఇదో కొత్త బాధ్యత అని నేను నమ్ముతున్నా.. అంటూ తన నిరాడంబరతను మరోసారి చాటుకున్నారీ సేవామూర్తి!

**సేవ వైపు అడుగులు ..** చిన్నతనం నుంచీ భగవంతుడి సేవలోనే తరించిన తనకు తన కూతురి ద్వారానే మానవ సేవే మాధవ సేవ అనే సిద్ధాంతం అవగతమైందని ఓ సందర్భంలో పంచుకున్నారు సుధ. ప్రజలకు సేవ చేయడంలో నాకు ప్రశాంతత దొరుకుతుంది. ఆ సంతృప్తి ముందు అన్నీ దిగదుడుపే అనిపిస్తుంది. నిజానికి ఈ విషయం నా కూతురే నాకు తెలయజేసింది. నీకు జీవితంవలో ఎన్నో విషయాలు తెలుసు. నువ్వెంతో అనుభవజ్ఞురాలివి అయితే అంతిమంగా నువ్వు ఏం సాధించాలనుకుంటున్నావ్? నీ జీవితానికంటూ సార్థకత ఉండాలంటే ఏం చేయానుకుంటున్నావ్? అని ఒసారి నా కూతురు నన్ను ప్రశ్నించింది. ఆ ప్రశ్నే నన్ను ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ప్రారంభించేలా చేసింది. ప్రస్తుతం ఎన్నో సేవా కార్యక్రమాల్లో తరించేలా చేస్తోంది. అంటూ సేవ వైపు తన అడుగులు పడిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటారు సుధ. 1996లో తాను స్థాపించిన ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ద్వారా తన సేవా కార్యక్రమాలను రోజురోజుకీ విస్తరింపజేస్తున్నారామె. ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, పరిశుభ్రత, కళలు, సంప్రదాయం.. వంటి అంశాలను ప్రోత్సహిస్తూ.. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముందుకు సాగుతోంది సంస్థ. ఈ సేవా కార్యనరకమాలతో పాటు విపత్తు సమయంలోనూ ప్రజలకు వివిధ రకాలుగా సేవలందిస్తోంది ఎన్జీవో.

**అలిగా.. ఇల్లాలిగా..** పురుషుడి విజయం వెనుక మహిళ పాత్ర ఉంటుందంటారు. ఇందుకు సుధామూర్తే ప్రత్యక్ష నిదర్శనం. తన భర్త నారాయణ మూర్తి ఇన్ఫోసిస్ సంస్థ పెట్టాలన్న ఆలోచన చేసినప్పుడు ఆయనపై ఉన్న నమ్మకంతో మారు మాట్లాడకుండా ముంబయికి మకాం మార్చారామె. అంతేకాదు.. ఆ సమయంలో తన భర్త చేతిలో చిల్లిగవ్వ లేకపోయినా తాను దాచుకున్న పదివేల రూపాయలు పెట్టుబడిగా అందించి గృహలక్ష్మి అనిపించుకున్నారు. మూడేళ్ల పాటు ఇంటి ఖర్చులు, అవసరాలన్నీ తానే చూసుకుంటానని, మీరు మాత్రం సంస్థ అభివృద్ధి పైనే పూర్తి ధ్యాస పెట్టాలంటూ ఆయనకు వెన్నుదనునగా నిలిచారు మిసెస్ మూర్తి. 1960లో పురషాధిపత్యం ఎక్కువగా ఉన్న సమయంలోనే ఇంజినీరింగ్ విద్యనభ్యసించి చదువుపై తనకున్న మక్కువను చాటుకున్నారామె. ఇలా తన చదువును వృథా కానీయకుండా. ఇంట ఆర్థిక అవసరాల కోసం వాల్‌చంద్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్‌లో సీనియర్ సిస్టమ్ అనలిస్ట్‌గా ఉద్యోగంలో చేరారు. మరోవైపు ఇంటి పనుల్నీ బ్యాలన్స్ చేసుకుంటూ ముందుకు సాగారామె. అంతటితో ఆగకుండా ఇన్ఫోసిస్ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రోగ్రామర్‌గా కూడా మారారు సుధ. ఇలా భర్తకు చేదోడువాదోడుగా నిలిచే భారనయగా, ఇంటిని నడిపించే ఇల్లాలిగా.. రెండు విధాలుగా సక్సెసయ్యారు మిసెస్ మూర్తి.

**సంప్రదాయ చీరకట్టుతో..** పుట్టుకతోనే సింప్లిసిటీని పుణికిపుచ్చుకున్నారేమో అనిపిస్తుంది సుధామూరినతని చూస్తే! కాలేజీలో చదివే రోజుల నుంచే సంప్రదాయ చీరకట్టుకే విలువనిస్తూ వస్తోన్న సుధ.. నేటికీ అదే ఆహార్యాన్ని కొనసాగిస్తున్నారు. ఎంత ఎదిగినా మనం పాటించే విలువలే మనమేంటో చెబుతాయన్నట్లుగా.. తాను ప్రస్తుతం కోట్లకు పడగెత్తినా, దేశంలోనే అత్యంత సంపన్న మహిళల్లో ఒకరిగా నిలిచినా.. సాదాసీదాగా ఉండడానికే ప్రాధాన్యమిస్తారామె. ఏ సందర్భమైనా, మహామహులు పాల్గొనే వేడుకైనా చక్కటి చీరకట్టు, నుదుటన బొట్టు, మెడలో నల్లపూసలు, సిగ.. ఇలా భారతీయత తొణికి సలాడే ఆహార్యం ఆమెకు మాత్రమే సాధ్యమేమో అనిపించక మానదు!



**కాశీలో షాపింగ్‌ని వదిలేశా..** కాశీలో పుణ్యస్నానం ఆచరించి.. మనకు నచ్చిన వస్తువులు వదిలేయడం సంప్రదాయం. అలా నా విషయంలో నేను షాపింగ్‌ని వదిలేశా.. అందులోనూ ముఖ్యంగా చీరల్ని! అలా అప్పట్నుంచి ఇప్పటిదాకా చీరలు కొనలేదు. ఉన్న వాటినే రిపీట్ చేస్తుంటా.. మరీ ముఖ్యమైన వస్తువుల్ని మాత్రమే కొంటుంటా.. చీరకట్టులోనే నాకు ఎంతో సౌకర్యవంతంగా అనిపిస్తుంటుంది. అందుకే ఇతరుల మాటలు, మన గురించి వారు ఏం ఆలోచిస్తున్నారన్న విషయాల గురించి నేను పట్టించుకోను.. నాకు కంఫర్టబుల్‌గా ఉండే వాటినే ఎంచుకుంటా.. అంటూ తన సింప్లిసిటీని చాటుకుంటారు సుధ.

**365 రోజులు.. 265 సినిమాలు !** ఓ సోషల్ వర్కర్‌గా, రచయిత్రిగానే నేను మీకు తెలుసు. కానీ నా గురించి మీలో చాలామందికి తెలియని విషయం ఏంటంటే..నేనో పెద్ద సినిమా లవర్‌ని! నా హోమ్ థియేటర్ 500లకు పైగా సినిమా డివిడిలుంటాయి. సినిమా అంటే చాలామంది కథ, హీరో, హీరోయిన్.. వీటినే గమనిస్తారు. కానీ నేను అలా కాదు. వాటితో పాటు డైరెక్షన్, ఎడిటింగ్.. వంటి అన్ని కోణాల్ని పరిశీలిస్తూ సినిమాను ఎంజాయ్ చేస్తా. నిజానికి నేను సినిమా జర్నలిస్ట్ కావాల్సింది! సినిమాలంటే నాకు అంత పిచ్చి మరి ! సంవత్సరం మొత్తమ్మీద 265 సినిమాలు చూస్తా. అంటూ సినిమాలపై తనకున్న మక్కువను ఓ సందర్భంలో పంచుకున్నారామె.

**అబ్బాయిలతో మాట్లాడకూడదన్నారు...** హుబ్లీ ఇంజినీరింగ్ కాలేజీలో చదివిన మొట్టమొదటి మహిళగా గుర్తింపు పొందిన సుధ తన కళాశాల జీవితంలోని పలు ఆసక్తికర విషయాలను ఓ సందర్భంలో పంచుకున్నారు. నేను ఇంజినీరింగ్ చదవాలని నిర్ణయించుకున్నప్పుడు మా అమ్మమ్మతో పాటు ఇతర కుటుంబ సభ్యులు నా నిర్ణయాన్ని వ్యతిరేకించారు. అలా చేస్తే మా కమ్యూనిటీలో నన్నెవరూ పెళ్లిచేసు కోరని భయపెట్టారు. కానీ నేను నా నిర్ణయానికే కట్టుబడి హుబ్లీ ఇంజినీరింగ్ కాలేజీలో చేరాను. ఈ నేపథ్యంలో కేవలం నా మెరిట్ మాత్రమే చూసి నాకు సీటిచ్చిన ఆ కళాశాల ప్రిన్సిపల్ నాకు మూడు షరతులు విధించారు. అప్పుడు ఆ కళాశాలలో 599 మంది అబ్బాయిలు ఉండేవారు. నేను మాత్రమే అమ్మాయిని. నేను శారీలోనే కాలేజీకి రావాలని, క్యాంటీన్ వైపు అసలు వెల్లకూడదని, ఇక కళాశాలలోని అబ్బాయిలతో మాట్లాడకూడదని నిబంధనలు విధించారు. చీర కట్టుకోవడంలో నాకు ఎటువంటి ఇబ్బంది లేదు.కాబట్టి మొదటి షరతు ప్రకారం రోజూ నేను చీరలోనే కాలేజీకి వెళ్దాన్ని. ఇక కళాశాలలోని క్యాంటీన్ ఫుడ్ ఏ మాత్రం బాగుండదు. కాబట్టి రెండో నిబంధన ప్రకారం అటువైపు వెళ్లాల్సి అవసరమే రాలేదు. ఇక మూడోది అబ్బాయిలతో మాట్లాడడం.. కాలేజీలో చేరిన ఏడాది వరకు నేను అబ్బాయలతో మాట్లాడలేదు. కానీ నాకు ఫస్టియర్‌లో టాప్ ర్యాంక్ రావడంతో రెండో సంవత్సరం నుంచి వాళ్లే నా దగ్గరకు వచ్చి మాట్లాడేవారు అని తెలిపారు.

---

ముఖం అందంగా ఉండాలంటే పార్లర్‌ల వద్దకే వెళ్లాల్సిన పనిలేదు. మన ఇంట్లో దొరికే వాటితోనే చక్కటి నిగారింపును సొంతం చేసుకోవచ్చు. పైగా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అందుకోసం ముఖంపై కాస్త శ్రద్ధ పెట్టి ఇంట్లో ఉంటే సహజసిద్ధమైన వాటిని అప్లై చేసి మచ్చలేని చందమామలా ఉండే ముఖాన్ని సొంతం చేసుకుండి. అందకు ఈ సింపుల్ రెమిడీస్‌ని ఫాలోకండి.

◆ రోజూ పెదవులకు కాస్తంత మీగడ రాసిన సున్నితంగా మర్దన

# పెదవులు గులాబీ రేకుల్లా ..



చేస్తే పదవులు పగడలకుండా గులాబీ రేకుల్లా మెరుస్తాయి.

◆ ముఖాన్ని రోజుకు రెండు మూడుసార్లు గోరువెచ్చటి నీటితో కడుక్కుని పొడి టబల్‌తో చక్కగా తుడిచేస్తే మొటిమల వంటివిరావు.

◆ లేత కొబ్బరిని మెత్తగా మెదిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుని, ఆరిన తర్వాత కడిగేసుకుంటూ ఉండాలి. ఇలా చేస్తుంటే ముఖం చక్కగా అందంగా కనబడుతుంది.

◆. రకరకాల షాంపూల బదులు కుంకుడు కాయ రసం లేదా సీకాయ పొడితో తలస్నానం చేయడం వల్ల చుండ్రు, కేశ సంబంధమైన సమస్యలు రాకుండా జుట్టు ఆరోగ్యంగా నిగనిలాడుతుంది.

◆. తల స్నానం పూర్తయిన తర్వాత, చివరి మగ్గు నీటిలో కొంచెం నిమ్మరసం కలిపి తలమీద పోసుకుంటే జుట్టు, చర్మ సమస్యలు రావు.

---

**జీవితంలో ప్రతి దశా ప్రత్యేకమైనదే! ముఖ్యంగా 20-29 ఏళ్ల వయసులో కొన్ని కీలక సంఘటనలు జరుగుతుంటాయి. చదువు, ఉద్యోగం, వివాహం.. మరికొందరైతే పిల్లల్ని కూడా కంటుంటారు. అయితే ఇరవైల్లో ఉన్న వారు కొన్ని అంశాల్లో మాత్రం ఆచితూచి అడుగేయాలంటున్నారు నిపుణులు.**

# ఆచితూచి అడుగేయాలి..

**..పొదుపు తప్పనిసరి...** ప్రస్తుతం ఇరవైల్లో ఎన్నప్పుడే చాలామందికి ఉద్యోగాలు వస్తున్నాయి. దీంతో చిన్న వయసులోనే జీవితంలో స్థిరపడు తున్నారు. అయితే కొంతమంది ఇప్పట్నుంచే డబ్బు పొదుపేంటి? కొన్నాళ్లు ఎంజాయ్ చేద్దాం. అన్న ఆలోచనతో పొదుపును పక్కన పెట్టేస్తుంటారు. ఈ నిర్లక్ష్యం వల్ల భవిస్యత్తులో పలు ఇబ్బందుల ఎదుర్కోవాల్సి రావచ్చంటున్నారు నిపుణులు. అందుకే ఇరవైల్లో ఉన్నప్పుడే డబ్బు పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. అప్పుడే జీవితంపై పూర్తి అవగాహన వస్తుంది. భవిష్యత్తులో ఆర్థికపరంగా ఎలాంటి సమస్యల్లేకుండా జాగ్రత్తపడచ్చు.



**ఇలాంటి స్నేహితులు !** ఉద్యోగాల పేరుతో ఇరవైల్లోనే జీవితంలో స్థిరపడే సరికి కొత్త అనుభూతి పొందుతుంటారు చాలామంది. ఈ క్రమంలో ఆఫీస్‌లో, కెరీర్ పరంగా కొత్త వ్యక్తులు పరిచయమవుతుంటారు. వారితో స్నేహం ఏర్పడుతుంది. అయితే ఈ స్నేహాలు మనల్ని సానుకూలంగా ముందుకు నడిపించేవైతే పర్లేదు. కానీ మనల్ని తప్పుదోవ పటి ంచేవైతే ఆదిలోనే జాగ్రత్తపడాలంటున్నారు నిపుణులు. అదేవిధంగా మీ బలాబలాలు, బలహీనతలు, మంచి చెడ్డలు.. తదితర విషయాల గురించి ఆలోచించే వారితో స్నేహబంధాన్ని ఏర్పరచుకుంటే వ్యక్తిగతంగా, కెరీర్ పరంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

**ప్రేమా? ఆకర్షణా ? ...** ఇరవైల్లోనే చాలామంది ప్రేమలో పడుతుంటారు. అది ప్రేమో, ఆకర్షణో తెలియక తప్పటడుగు వేసేవారూ లేకపోలేదు. కాబట్టి ఈ విషయంలో అవగాహన పెంచుకోవడం ముఖ్యం. అలాగే కొంతమంది ప్రేమ విషయంలో పలు సమస్యలు ఎదురైనా.. వారితోనే జీవితం కొనసాగించడానికి ఆసక్తి చూపుతుంటారు. పెళ్లయ్యాక వాళ్లే మారుతారులే అన్న ఆలోచనతో వివాహ బంధంలోకి అడుగుపెడుతుంటారు. ఇలాంటి తప్పటడుగులే వేయద్దంటున్నారు నిపుణులు. ఇలాంటి చెడు నిర్ణయాల వల్ల జీవితాంతం ఇబ్బంది పడాల్సి వస్తుందంటున్నారు. అందుకే ఇలాంటి చేటు చేసే బంధాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఇలాంటి వాళ్లనే కాదు. వాళ్ల జ్ఞాపకాల్నీ మదిలో నుంచి తొలగిస్తే జీవితంలో పాజిటివిటీతో ముందుకెళ్లచ్చు.


**ఆసక్తికి ప్రాధాన్యం ...** కొంతమందికి ఇరవైల్లో ఉన్నప్పుడు తమకు ఆసక్తి ఉన్న రంగంలోకి అడుగు పెట్టాలా? లేక డబ్బు ఎక్కువగా సంపాదించగలిగే రంగంలోకి వెళ్లాలా? అన్న సందేహం కలుగుతుంటుంది. ఈ క్రమలో డబ్బుకు ఓటేసేవారే ఎక్కువ మంది ఉందచ్చు. కానీ డబ్బు వస్తుంది కదా.. అని ప్రస్తుతం ఆ కెరీర్‌ని ఎంచుకున్నా.. భవిష్యత్తులో పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చు. చేసే ఉద్యోగంపై ఆసక్తీ తగ్గచ్చు. కాబట్టి అత్యాశకు పోకుండా, ఆర్జనతో సంబంధం లేకుండా.. ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుంటే కెరీర్‌లో దూసుకుపోవచ్చు.

---





# ఉంగరం బ్రేస్‌లెట్ జోడీ..



ఎన్ని నగలున్నా 'కొత్తగా ఏమున్నాయి' అని ఆలోచించే యువతరం.. ఇప్పుడు ఈ బ్రేస్‌లెట్ ఉంగరాల జోడీపై మనసు పడుతోంది. ఫ్యాన్సీవైనా, బంగారం వంటి విలువైన లోహమైనా సరే.. రెండూ ఒకేలా ఉండాలని కోరుకుంఒంది. వారిని మెప్పించేందుకు పచ్చలూ, కెంపుల, వజ్రాలను పోలి ఉండే విలువైన రాళ్లతో చేసిన ఈ ఫ్యాన్సీ నగల డిజైన్లు కూడా అలాంటివే వీటిని చూస్తే మీరూ మనసు పారేసుకుంటారు. ఓ లుక్కేయండి.



---

# శివకేశవులను ద్వేషిస్తే..

**శివ, కేశవులు రూపంలో వేరైనా, నిజానికి అభిన్న స్వరూపులు. వారి మధ్య భేదాన్ని ఎంచకూడదన్నది.**

దురంధరుడైన నారాయణుడు ప్రదోష సమయంలో కైలాసానికి వెళ్లి శివ తాండవం చూసి ఆనందిస్తాడట. ఇక మహాశివుడి గురించి చెప్పాలంటే.. అతడు పరమోత్కృష్ట వైష్ణవోత్తముడు. ఆ ఇద్దరూ ఒకరినొకరు ధ్యానిస్తుంటారని పురాణకథనాలున్నాయి. ప్రముఖ శైవ క్షేత్రాలైన అరుణాచలం, కాంచీ పురం, చిదంబరం, తిరచ్చెందూరు తదితర దేవాలయాల్లో విష్ణుమూర్తి విగ్రహాలను కూడా దర్శించవచ్చు. ఇక కాంచీపురం కుంభకోణం, తిరుచ్చిరాపల్లి, రామేశ్వరం లాంటి పుణ్యస్థలాలు శివకేశవ క్షేత్రాలుగా అలరారుతున్నాయి.



నా భక్తుడు శివుణ్ణి ద్వేషించినా.. శివభక్తుడు నన్ను ద్వేషించినా.. వారికి నరక ప్రవేశం తప్పదు. సూర్య చంద్రాదులు ఉన్నంతవరకు వారక్కడే ఉంటారన్నది విష్ణుమూర్తి వచనం. పార్వతీదేవి విష్ణువుకు సోదరి నారాయణుడే శివపార్వతుల వివాహం జరిపించాడు. మధురై నగరంలో మీనాక్షి, సందరేశ్వరుల కల్యాణాన్ని ఆ దేవదేవుడే నిర్వహించినట్లు ఆలయ శిల్పాలు తెలియజేస్తాయి. శివపూజా

ఆధ్యాత్మికం

---

**తినేటప్పుడు ఫోన్ చూస్తున్నారా.. ఈ రోజుల్లో చాలామంది తల్లులు పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తుంటారు.క్రమంగా ఈ అలవాటే**

# ఈ సమయంలో ఫోన్ చూస్తున్నారా..



వ్యసనంగా మారి, వారిలో కొన్ని రకాల మానసిక సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

★ అదే పనిగా ఫోన్‌చూస్తుండడం వల్ల కళ్లు బలహీనంగా మారతాయి. రెటీనాపై ప్రభావం పడి, చిన్నవయసులోనే దృష్టిలోపాలు వచ్చే అవకాశం ఉంది. ఫోన్‌చూస్తూ తింటుంటేసరిగ్గా నమలకుండా తొందరగా మింగేస్తుంటారు పిల్లలు. దానివల్లఆహారం తేలిగ్గా జీర్ణమవదు. తద్వారాగ్యాస్, మలబద్ధకం, కడుపుబ్బరం వంట సమస్యలు తలెత్తుతాయి.

★. పిల్లలు ఫోన్ చూస్తూ తినడం వల్ల ప్లేట్‌లో ఏముందో కూడా అంతగా పట్టించరుకోరు. అవసరానికి మించి తింటుంటారు. దీని వల్ల ఊబకాయంవచ్చే ముప్పుంది. ఎప్పుడైనా పిల్లలు ఏం తింటున్నాం. ఎంత తింటున్నా అన్న స్పృహతో తిన్నప్పుడే వారు ఆరోగ్యంగా ఎదుగుతారు. లేదంటే ఫోన్ మాయలో పడి చుట్టూ ఏం జరుగుతున్నా పట్టనట్లు ఉంటారు.ఎవరితోనూ కలవడానికి ఒప్పుకోరు. ఈ అలవాటు మంచిది కాదు. ఇదే కొనసాగితే భవిష్యత్తులోనూ ఒంటరితనాన్నే కోరుకుంటారు. అందుకే భోజనం చేసేటప్పుడు కుటుంబం మొత్తంకలిసి తినేలా చూసుకోండి.



# ఐసిసి ర్యాంకుల్లో టీమిండియా దూకుడు

## నంబర్‌వన్ స్థానంలో భారత్

**న్యూఢిల్లీ:** యువకులతోకూడిన టీమిండియా ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లండ్ ను 4-1తేడాతో చిత్తుచేసింది. హైదరాబాద్ టెస్టు మినహా వైజాగ్, రాజ్‌కోట్, రాంచీ, ధర్మశాల వేదికగాజరిగిన మ్యాచ్‌ల్లో భారత్ విజయాలు నమోదుచేసింది. తాజాగా ఐసిసి ర్యాంకుల్లోకూడా భారత్ దూసుకు పోయింది. టెస్టు ర్యాంకింగ్స్‌లో టీమిండియా అగ్రస్థానానికి చేరుకుంది. ప్రస్తుతం భారత్ 122 పాయింట్లతో టాప్ ర్యాంకులో ఉంది. ఆస్ట్రేలియా 117 పాయింట్లతో రెండోస్థానంలో ఉంది.

భారత్‌చేతిలో సిరీస్‌ను కోల్పోయి నప్పటికీ ఇంగ్లండ్ 111 పాయింట్లతో మూడోస్థానంలో ఉంది. న్యూజిలాండ్ 101 పాయింట్లతోను, దక్షిణాఫ్రికా 99 పాయింట్లతో తర్వాతస్థానాల్లో కొన సాగుతున్నాయి. ఇప్పటికే వన్డేలు, టి20ల్లో భారత్‌దే టాప్ ర్యాంక్. చప్రపం చ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలోనూ టీమిండియా 68.56 శాతం పాయింట్లతో మొదటిస్థానంలో ఉంది.

న్యూజిలాండ్60 పాయింట్లు, ఆసీస్ 59.09 పాయింట్లు ఆతర్వాత స్థానాల్లో నిలిచాయి. ఇపుడు టెస్టు రానయంక్‌తో కలిపి నాలుగింట్లోను టీమిండియా అగ్రస్థానం దక్కించుకోవడం విశేషం. వన్డేల్లో భారత్ 121 ఆస్ట్రేలియా 118, దక్షిణాఫ్రికా 110, పాకిస్థాన్ 109, న్యూజిలాండ్ 102, టాప్5లో ఉన్నాయి. టి20 ఫార్మాట్ పరంగాచూస్తే భారత్ 266, ఇంగ్లండ్ 256, ఆస్ట్రేలియా 255, న్యూజిలాండ్ 254, పాకిస్థాన్ 249 పాయింట్లతో మొదటి ఐదు ర్యాంకులను దక్కించుకున్నాయి.

# పాక్ హెడ్‌కోచ్‌గా షేన్‌వాట్సన్!

**కరాచి:** పొట్టిప్రపంచకప్ నేపథ్యంలో పాకిస్థాన్‌క్రికెట్ బోర్డు కొత్త హెడ్‌కోచ్ వేటను వేగవంతంచేసింది. తాత్కాలికంగా కాకుండా ఈసారి దీర్ఘకాలిక కోచ్‌ను నియమించేందుకు సిద్ధం అవుతోంది. కొత్త హెడ్‌కోచ్‌రేసులో ఆస్ట్రేలియా మాజీ ఆల్‌రౌండర్ షేన్‌వాట్సన్‌ను తీసుకునేందుకు పీసీబీ సంప్రదింపులు జరుపుతోంది. ఇప్పటికే పీసీబీ బృందం ఈ మాజీ క్రికెటర్‌తో చర్చలు జరిపింది. ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో క్వెట్టా గ్లాడియేట్స్‌కు వాట్సన్ కోచ్‌గా ఉన్నాడు. వాట్సన్‌తోపాటు వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ డారెన్ సమీని కూడా కోచ్‌పదవికి పోటీలో ఉన్నాడు. కెప్టెన్‌గా సక్సెస్ అయిన సమీ విండీస్‌కు రెండు టి20 ప్రపంచకప్ ట్రోఫీలు తెచ్చాడు పెషావర్ జల్మీ జట్టుకు సారథిగా కూడా కొనసాగాడు. దాంతో ఈ ఇద్దరిలో ఒకరిని హెడ్‌కోచ్‌గా నియమించేందుకు పీసీబీ ఆసక్తిచూపిస్తోంది. న్యూజిలాండ్ జట్టు వన్డే సిరీస్‌కోసం పాక్‌కు ఏప్రిల్‌లో వస్తుంది. ఆలోపే కొత్త హెడ్‌కోచ్‌ను ఖరారుచేయాలనిచూస్తోంది. వన్డే వరల్డ్‌కప్‌లో దారుణ వైఫల్యం తర్వాత పాక్ జట్టులో భారీ మార్పులుజరిగాయి కెప్టెన్‌గా బాబర్ ఆజంను తప్పించడంతోపాటు కోచ్‌లు మికీ ఆర్థర్, బ్రాడ్‌బర్న్‌లపై




వేటుపడింది. తర్వాత పాక్ తాత్కాలిక కోచ్‌గా మాజీ ఆటగాడు హఫీజ్ ఎంపికయ్యాడు. కానీ కోచ్‌గా ఏమాత్రం అనుభవంలేని ఆతడి ఆధ్వర్యంలో పాకిస్థాన్ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌చేతిలో ఓటమి పాలయింది. దాంతో పీసీబీ విదేశీ కోచ్‌లవైపు ఫోకస్‌పెంచింది.

# సౌదీ గ్రాండ్‌ప్రిక్స్‌లో దుమ్మురేపిన వెర్‌స్టాపెన్



**దుబాయి:** ఫార్ములా వన్ దిగ్గజం వరల్డ్‌ఛాంపియన్ వెర్‌స్టాపెన్ సౌదీ అరేబియన్ గ్రాండ్‌ప్రిక్స్‌లో దుమ్మురేపాడు. జెడ్డాలో జరిగిన పోరులో ఈ రెడ్‌బుల్‌డ్రైవర్ తన వేగానికి తిరుగులేదని చాటాడు. రేసింగ్‌కారును ఓరేంజ్‌లో పరుగులు పెట్టించి వరుసగా రెండో విజయం నమోదుచేసాడు. తన జట్టుకే చెందిన మరో డ్రైవర్ షెర్గియో పెరేజ్‌కంటే 13 సెకన్లముందే ఫినిషింగ్ లైన్‌చేరాడు. మరోవైపు ఫెరారి డ్రైవర్ ఓలీవర్ బీర్‌మన్ అరంగేట్రం రేసులోనే ఆకట్టుకున్నాడు. కార్లోస్‌సైన్జ్ స్థానంలో బరిలోకి దిగిన ఓలీవర్ తన సూపర్‌డ్రైవింగ్ స్కిల్స్‌తో ఆరుపాయింట్లు సాధించాడు. లాండో నోరిస్ (మెక్‌లారెన్)తో కలిసిబ్రిటన్‌జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆతడు 8వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. మాజీ ఛాంపియన్ లెవిస్ హామిల్టన్ 9వ స్థానంతో నిరాశపరిచాడు.



# కెకెఆర్‌లోకి విధ్వంసకర బ్యాటర్!

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2024 సీజన్‌ప్రారంభానికి ముందు కోల్‌కత్తానైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ విధ్వంసకర ఆటగాడిని తీసుకువచ్చింది. వ్యక్తిగత కారణాలతో ఇంగ్లండ్ క్రికెటర్ జేసన్‌రాయ్ స్థానాన్ని అదే దేశానికిచెందిన ఫిల్ సాల్ట్‌తో భర్తీచేసింది. గడచిన సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు ఆడిన సాల్ట్‌ను కెకెఆర్‌మేనేజ్‌మెంట్ 1.5 కోట్ల రిజర్వుధరకు కొనుగోలుచేసింది. 2024 సీజన్ వేలంలో సాల్ట్ అన్‌సోల్డ్‌గా మిగిలాడు. రాబోయే సీజన్‌కు సంబంధించి కెకయోర్‌లో ఇది రెండో మార్పు. ఇంగ్లండ్ బౌలర్ గస్ ఆట్కిన్సన్ జాతీయ జట్టుకు ఆడాల్సి ఉండటంతో ఆతడు ఐపిఎల్ 2024 నుంచి తప్పుకున్నాడు. ఆతని స్థానం శ్రీలంక పేసర్ దుష్మంత చమీరాతో భర్తీచేసింది. 27 ఏళ్ల ఫిల్ సాల్ట్‌కు విధ్వంసకర ఆటగాడిగాపేరుంది. ఇంగ్లండ్ తరపున లీగ్‌క్రికెట్‌లో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. సాల్ట్‌కు ఐపిఎల్‌లోనూ ఒకమోస్తరు రికార్డు ఉంది. క్యాష్ రిచ్‌లీగ్‌లో ఆతడు 09 మ్యాచ్‌లు ఆడి రెండు అర్ధశతకాలుచేసాడు. ఐపిఎల్‌లో సాల్ట్‌స్ట్రైక్‌రేట్ 163.9గా ఉంది. ఇంగ్లండ్ తరపున 19 వన్డేలు, 21 టి20లూడిన సాల్ట్ మూడు సెంచరీలు ఐదు అర్ధసెంచరీలతో 1258 పరుగులుచేసాడు. ఈ ఫార్మాట్‌లోకూడా సాల్ట్ ప్రమాదకరంగా మారే ఛాన్స్ ఉంది.

# లక్నో క్రికెటర్లకు డబ్ల్యూపిఎల్ షాక్!





**లక్నో:** ఉమన్స్ ప్రీమియర్‌లీగ్‌లో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో మూడు గెలిచి నాలుగింట్లో ఓడి ప్లేఆఫ్స్ రేసులో ఉన్న యూపి వారియర్స్‌కు భారీ షాక్ తగిలింది. ఆ జట్టులో ఉన్న స్టార్ ప్లేయర్లు సోఫీ ఎకిల్‌స్టోన్, కిరణ్ నవిగిరేలు డబ్ల్యూపిఎల్ నిబంధనలు అతిక్రమించారని వాళ్ల మ్యాచ్‌ఫీజులో కోత పడింది. డబ్ల్యూపిఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ప్రకారం నిబంధనలు ఉల్లంఘించారని ఇద్దరికి వాళ్ల మ్యాచ్‌ఫీజులో పదిశాతం కోత విధించారు. రెండురోజులక్రితంయూపివారియర్స్ ఢిల్లీ కేపిటల్స్‌తోజ రిగిన మ్యాచ్‌లో ఈ ఇద్దరూ ఆర్టికల్ 2.2లోని లెవల్‌వన్ నేరానికి పాల్పడ్డారని డబ్ల్యూపిఎల్ వెల్లడించింది. మ్యాచ్‌షమయంలో సహచర క్రికెటర్లను దూషించడం కానీ, క్రికెట్‌సామగ్రిని ధ్వంసంచేయడంకానీ ఏదైనా నేరమే. ఢిల్లీతో రెండురోజులక్రితం జరిగిన మ్యాచ్‌లో నిర్ణీత 20 ఓ వర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోఇయ 138 పరుగులుచేసింది. ఆ తర్వాత ఢిల్లీ 19.5 ఓవర్లలో 137 పరుగులవద్దనే ఆగిపోయింది. 19వ ఓవర్‌ప్రారంభానికి ముందువరకూ 128/7గా ఉన్న ఢిల్లీ రెండు రూమ్‌లు వచ్చేసరికి 137 రన్స్‌కు ఆలౌట్ అయింది. దీనితోయూపి ఒక్కపరుగుతేడాతో విజయం సాధించింది.

# ఫైనల్స్‌కు దూసుకువెళ్లిన సాత్విక్‌చిరాగ్‌జోడీ




**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ సూర్ 750 టోర్నీ పురుషుల డబుల్స్ సెమీఫైనల్‌లో భారత జోడీ సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి చిరాగ్‌శెట్టిలు ఫైనల్స్‌కు దూసుకువెళ్లి అదరగొట్టారు. ఈ క్రమంలో పారిస్‌లో జరిగిన మ్యాచ్‌లో కొరియాకు చెందిన కాంగ్‌మిన్ హ్యూక్, సెయింగ్‌ఖ జే జంటపై 21-13, 21-16 తేడాతో విజయం సాధించారు. అయితేఈ ఏడాదిలో వీరిద్దరికీ ఇది వరుసగా మూడో ఫైనల్‌కాగా ఈ టోర్నీలో ఇదిమూడోసారి కావడం విశేషం. దీనితో ఈజోడీ తమ పతకాలను ఖాయంచేసుకున్నారు. మరోవైపు ఈ టోర్నీ పురుషుల సింగిల్స్ సెమీఫైనల్‌లో భారత ఆటగాడులక్ష్యసేన్ థాయిలాండ్‌కు చెందిన కున్లావుట్ వితిద్సర్న్‌చేతిలో ఓటమి చవిచూసాడు. గంటా 18 నిమిషాలపాటు సాగిన మ్యాచ్‌లో 20-22, 21-13, 21-11 తేడాతో లక్ష్యసేన్ ఓటమి పాలయ్యాడు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.